RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

14 డిసెంబర్ 2024 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:167

# ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ , రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ , నిర్మలా సీతారామన్ ని కలిసిన వారిలో సీఎం తో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి , సురేష్ షేట్కర్, పోరిక బలరాం నాయక్ , చామల కిరణ్ కుమార్ రెడ్డి , గడ్డం వంశీ , రాయసాయం రఘురామిరెడ్డి , కడియం కావ్య,ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి ఉన్నారు.







తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసం చేపట్టిన రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగానికి (159 కి.మీ.) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి గారు సమావేశమై రాష్ట్రంలో పలు జాతీయ రహదారులు, ఇతర రహదారుల విస్తరణకు సంబంధించిన వివరాలను అందించి సత్వరం అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

వరంగల్ నగరానికి బైపాస్ రోడ్డు మార్గం, శ్రీశైలం హైదరాబాద్ మార్గంలో అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్, హైదరాబాద్ %-% విజయవాడ మార్గాన్ని ఆరు వరుసలుగా విస్తరణకు సంబంధించి డీపీఆర్ ను ఆమోదించడం వంటి అనేక కీలక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి గారు నివేదించారు.,

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసిన వారిలో సీఎం తో పాటు పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , మల్లు రవి , సురేష్ షేట్కర్ , పోరిక బలరాం నాయక్ , చామల కిరణ్ కుమార్ రెడ్డి , గడ్డం వంశీ , రాయసాయం రఘురామిరెడ్డి , కడియం కావ్య , ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి ఉన్నారు.

కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కేవలం కాజీపేట వాసుల కల మాత్రమే కాదని, యావత్ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమని, దాన్ని సాకారం చేయడంలో కేంద్రం ముందుకు రావాలని కోరారు.

రాష్ట్ర ఎంపీలతో కలిసి సీఎం అశ్వనీ వైష్ణవ్ ని కలిశారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించిందని గుర్తుచేస్తూ ఆ తర్వాత సైతం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోరుతూ తాను లేఖ రాశానని చెప్పారు.

అలాగే, వికారాబాద్ - కృష్ణా స్టేషన్ మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలు మార్గం నిర్మించాలని, తద్వారా ఇరు ప్రాంతాల మధ్య రావాణాకు 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని చెప్పారు. ఆ మార్గం నిర్మిస్తే దక్షిణ తెలంగాణలో మారుమూల వెనుకబడిన పరిగి, కొడంగల్ తదితర ప్రాంతాలన్నీ సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్రమలు అభివృద్ధికి అవకాశం ఉంటుందని వివరించారు.

కల్వకుర్తి-మాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని సీఎం కోరారు. కల్వకుర్తి నుంచి వంగూరు-కందుకూరు-దేవరకొండ-చలకుర్తి-తిరుమలగిరి మీదుగా మాచర్ల వరకు తాము ప్రతిపాదించే నూతన మార్గం ప్రతిపాదిత గద్వాల-డోర్నకల్,ఇప్పటికేఉన్నమాచర్ల మార్గాలను అనుసంధానిస్తుందనిసీఎం వివరించారు.

డోర్నకల్-మిర్యాలగూడ (పాపటపల్లి-జాన్ పహాడ్), డోర్నకల్-గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని సీఎంగారు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు మార్గాల అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలని కేంద్ర మంత్రిని కోరారు.

రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి విజ్ఞప్తి చేశారు. 9 జిల్లాలకు సంబంధించి 2019 నుంచి 2024 వరకు ఏటా రూ.450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదలకు అంగీకరించిన అంశాన్ని వారి దృష్టికి తెచ్చిన ముఖ్యమంత్రి ఆ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి ఎంపీలతో కలిసి పార్లమెంట్ లో నిర్మలా సీతారామన్ ని వారి చాంబర్ లో కలిసి రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న పలు అంశాలపై వినతిపత్రాలను అందజేశారు. రాష్ట్ర పునర్విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్ భవన్, లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జ్యుడీషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే భరించిన విషయాన్ని తెలియజేశారు.

ఆయా సంస్థల విభజన పూర్తయ్యే వరకు నిర్వహణకు రూ.703.43 కోట్లను తెలంగాణ భరించిందని, అందులో ఆంధ్రప్రదేశ్ వాటా కింద రూ.408.49 కోట్లను తెలంగాణకు చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఆ మొత్తం చెల్లించడానికి ఆంధ్రప్రదేశ్ సమ్మతి తెలిపినప్పటికీ ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. ఆ విషయంలో కేంద్ర హోం శాఖ సైతం ఏపీకి లేఖలు రాసినట్టు గుర్తుచేశారు. వడ్డీతో సహా ఆ మొత్తం తెలంగాణకు చెల్లించేలా కేంద్రప్రభుత్వంఉత్తర్వులుఇవ్వాలని సీఎం కోరారు.

ఉమ్మడి రాష్ట్రంలో విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఏపీ, తెలంగాణల మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుంచి రూ.2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్షంగా ఆదేశాలు ఇచ్చిందని, ఆ విషయంపై మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని సీఎంగారు కోరారు.

2014-15 లో కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులను కేంద్రం కేవలం ఏపీకి మాత్రమే కేటాయించిందని గుర్తుచేశారు. జనాభా ప్రాతిపదికన ఆ మొత్తంలో ఏపీ నుంచి తెలంగాణకు రూ.495.20 కోట్లు సర్దుబాటు చేయాల్సి ఉందని, నిధులు ఇప్పించేలా ఆ విషయంలో జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.ముఖ్యమంత్రి వెంట కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కడియం కావ్య, కుందూరు రఘువీర్ , మాజీ ఎంపీ వి.హనుమంతరావు పాల్గొన్నారు.

## నా ఫేవరెట్ హీరో కృష్ణ.. ఆయన ఇప్పుడు లేరు

### ఇప్పుడు నేనే స్టార్ను నాకే ఫాన్స్ ఉంటారు ఉండాలి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



భారతదేశంలో సల్మాన్ ఖాన్ సంజయ్ దత్ లు ఎందుకు రెస్ట్ అయ్యారు
దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉంది
దానికి అనుగుణంగానే చట్టం పనిచేస్తుంది
అల్లు అర్జున్ అరెస్టు చేసామంటున్నారు.. అక్కడ మహిళ చనిపోయింది, ఆమె కొడుకు ఇంకా జీవన్మరణ సమస్యతో బాధపడుతున్నాడు
ఘటనపై క్రిమినల్ కేసు బుక్ అయింది
పది రోజుల తర్వాత పోలీసులు అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారు
జనం ప్రాణం పోయింది అయినా కేసు పెట్టొద్దా
ఫిలిం స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏముండదు
కారులో వచ్చి సినిమా చూసి వెళ్తే ఎటువంటి సమస్య ఉండకపోయేది..
కానీ కారులోంచి బయటికి వచ్చి చేతులుపి హడావిడి చేశారు
దాంతో జనం పెద్ద ఎత్తున ఎగబడ్డారు కంట్రోల్ కాలేదు
అందుకే అల్లు అర్జున్ ను ఈ కేసులో ఎ11 గా పోలీసులు పెట్టారు
అక్కడ మహిళ ప్రాణం పోయింది ఎవరు బాధ్యులు
నాకు చిన్నప్పటినుంచి అల్లు అర్జున్ తెలుసు, అతనికి నేను తెలుసు
అల్లు అర్జున్ మామ చిరంజీవి కాంగ్రెస్ నేత
అల్లు అర్జున్ కు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నేత .. నాకు బంధువు
అల్లు అర్జున్ భార్య మాకు బంధువు
హోం శాఖ నా వద్ద ఉంది, ఈ కేసుకు సంబంధించినటువంటి రిపోర్ట్ నాకు తెలుసు
చనిపోయిన మహిళ కొడుకు ఇంకా కోమాలో ఉన్నాడు
సినిమా కోసం పైసలు పెట్టారు పైసలు



సంపాదించారు
వాళ్లు ప్రత్యేకంగా దేశం కోసం చేసింది ఏం లేదు
నా ఫేవరెట్ హీరో కృష్ణ.. ఆయన ఇప్పుడు లేరు

ప్రజాబలం

14 డిసెంబర్ 2024 శనివారం

# సంస్కరణలు చేయూత ఎవరికి?

తమ 80వ వార్షికోత్సవం సందర్భంగా ప్రపంచ బ్యాంకు, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) వలస వారసత్వాలు సంస్కరణలు, రాడికల్ పునర్నిర్మాణం కోసం మరోసారి ఇటీవల పిలుపునిచ్చాయి. గ్లోబల్ సౌత్ / ప్రపంచంలోని అత్యధిక దేశాలలోని పౌరసమాజ సంస్థల నుండి వాటికి వ్యతిరేకంగా నిరసనల నేపథ్యంలో ఈ పిలుపునిచ్చాయి. వీటి కారణంగానే గ్లోబల్ సౌత్‌లో ఎక్కువ భాగం నేడు అప్పులలో కూరుకుపోయామనే భావన బలపడుతుంది. ఈ సంస్థలలో 'స్పష్టంగా' సమస్యాత్మక నాయకత్వం ఉంది. అవి ఎల్లప్పుడూ అమెరికా, ఐరోపా దేశాల ప్రయోజనాల పట్లనే దృష్టి సారిస్తున్నాయి. 1949లో, అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రూమాన్ తన 'పాయింట్ ఫోర్' ప్రసంగంలో, అమెరికా కేంద్రీకృత ప్రపంచం వైపు చరిత్ర గమనాన్ని రూపొందించిన 'అభివృద్ధి' గురించిన ప్రభావవంతమైన దృష్టిని ప్రవేశపెట్టారు. ట్రూమాన్ ప్రసంగం గ్లోబల్ సౌత్‌ను 'అభివృద్ధి చెందని'దిగా రూపొందించింది. ఈ దేశాలకు పారిశ్రామికీకరణ, ఆర్థిక విస్తరణ ద్వారా పాశ్చాత్య శైలి ఆధునికీకరణ అవసరమని సూచిస్తుంది. పెట్టుబడులు, సాంకేతిక మద్దతు ద్వారా ఈ దేశాలకు 'అభివృద్ధి చెందడానికి' అమెరికా సహాయం చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. ఈ వాక్చాతుర్యం అభివృద్ధి నమూనా కోసం సైద్ధాంతిక పునాదిని స్థాపించింది. ఇది పారిశ్రామికంగా లేని, వనరులు సమృద్ధిగా ఉన్న, చారిత్రాత్మకంగా వలస రాజ్యాల దేశాలను 'వెనుకబడినవి'గా పరిగణించింది. పాశ్చాత్య జోక్యం వారి పురోగతికి అవసరమైనదిగా చిత్రీకరించింది. 2020 లో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌అండ్ టెక్నాలజీకి చెందిన ప్రొఫెసర్ జాసన్ హికెల్ ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ గ్లోబల్ గవర్నెన్స్‌లో 'ఆర్థిక వర్ణవివక్ష' ని కొనసాగించే వలసవాద శకం సూత్రాలలో పాతుకుపోయిన సంస్థలుగా అభివర్ణించారు. ఈ రెండు సంస్థలు అసమానత, పేదరికం, ఆర్థికంగా ఆధారపడటానికి ఆజ్యంపోసే నయా -ఉదారవాద నిర్మాణ సర్దుబాటు కార్యక్రమాలతో బాధపడుతున్న గ్లోబల్ సౌత్‌ను అట్టడుగుకు నెట్టివేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రధానంగా అమెరికా, ఐరోపా దేశాలను అసమానంగా బలపరుస్తాయని ఆయన వాదించారు.ప్రొఫెసర్ హికెల్ ఈ సంస్థలలో ఓటింగ్ శక్తిలో అసమతుల్యత గురించి అంతర్ దృష్టిని ఇచ్చారు (ఉదా. బంగ్లాదేశ్ ఓటు కంటే 41 రెట్లు అధికంగా ఉన్న బ్రిటిష్ ఓటు). బ్రెట్టన్ వుడ్ కాన్ఫరెన్స్‌లో 1944లో జన్మించిన ఈ సంస్థలను ప్రధానంగా రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో పునర్నిర్మాణానికి సహాయం చేయడానికి రూపొందించారు. ఆర్థిక వ్యవస్థలను స్థిరీకరించేందుకు, అభివృద్ధిని వేగవంతం చేస్తామని సంస్థలు ప్రతిజ్ఞ చేశాయి. పశ్చిమ ఐరోపాకు విదేశీ నిధులను అందించడానికి అమెరికా స్థాపించిన మార్షల్ ప్లాన్ నుండి పోటీ కారణంగా నెమ్మదిగా అభివృద్ధి చెందుతున్న దేశాల వైపు దృష్టి మళ్ళింది. ఆ తర్వాత భారత దేశం, గ్లోబల్ సౌత్‌లో చాలా వరకు, ఈ ఆర్థిక సంస్థలు నయా ఉదారవాద విధానాలను అమలు చేసే సాధనాలుగా పరిగణనపొందాయి. అయితే ఈ రెండు ప్రపంచ ఆర్థిక సంస్థల నుండి మద్దతు పొందిన దేశాలు, సమాజాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడం, ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించలేకపోవడం సర్వత్రా కనిపిస్తున్నది. భారతదేశ గ్రామీణ ప్రాంతాల నుండి ఆఫ్రికాలోని సంఘర్షణ ప్రాంతాల వరకు ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ ప్రభావం గల ఖండాలు, ఆర్థిక వ్యవస్థలు, సిద్ధాంతాలు విస్తరించి ఉన్నాయి. 1990వ దశకం ప్రారంభంలో భారత ప్రభుత్వం ఐఎంఎఫ్ రుణ పరిస్థితుల ద్వారా ఒత్తిడికి గురైంది. నిర్మాణాత్మక సర్దుబాటు కార్యక్రమాలను స్వీకరించింది. మనం నేడు ఉదార ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన ఘనులుగా భావిస్తున్న పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ వంటి వారు స్వతహాగా ఉదారవాద విధానాలపట్ల నమ్మకం, అవగాహన ఉన్నవారు కాదని, ఈ రెండు సంస్థల షరతులకు తలవంచి, తమ ద్రవ్య సర్దుబాటుకోసం విచ్చలవిడిగా రుణాలు తీసుకోవడం ప్రారంభించిన వారేనని ఈ సందర్భంగా గమనించాలి. సబ్సిడీలను తగ్గించడం, మార్కెట్లను నియంత్రించడం, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరించడంలను ఆధునీకరణకు మార్గాలుగా వీరు చిత్రీకరించారు. కానీ మహారాష్ట్రలోని రైతులకు, 'ఆధునీకరణ' అంటే వారు అకస్మాత్తుగా కార్పొరేట్ అగ్రి బిజినెస్‌లతో పోటీపడవలసి వచ్చింది. తరచుగా అదానీ, అంబానీ వంటి శక్తివంతమైన భారతీయ కార్పొరేట్‌ల ముందు తలవంచాల్సి వచ్చింది. భారతదేశంలో, అనేక ప్రపంచ బ్యాంకు ఆర్థిక ప్రాజెక్టులు నీరు, ఇంధనం కార్యక్రమాలను సులభతరం చేయడానికి ప్రజలను స్థానభ్రంశం చేశాయి. తరచుగా ప్రభావిత జనాభా జీవనోపాధిని విస్మరిస్తారు. పర్యావరణ సమస్యలపట్ల ప్రపంచ బ్యాంకు విధానంలో కూడా ఈ వలస వారసత్వం కనిపిస్తుంది. అటవీ నిర్మూలన, భూమి క్షీణత, జీవవైవిధ్య నష్టానికి దోహదపడే శిలాజ ఇంధన ప్రాజెక్టులు, అగ్రిబిజినెస్ వెంచర్‌లకు నిధులు సమకూర్చినందుకు విమర్శలను ఎదుర్కొంది. కొన్ని ఒత్తిడుల కారణంగా ఇటీవల కాలంలో క్లైమేట్ ఫైనాన్సింగ్ పునరుత్పాదక ఇంధనం, విపత్తు తట్టుకునే ఇంధనంపై దృష్టి కేంద్రీకరించినప్పటికీ, అంతర్లీన ఆర్థిక నమూనా కార్బన్ వాణిజ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి మార్కెట్ ఆధారిత పరిష్కారాలకు ప్రాధాన్యతనిస్తూనే ఉంది. ప్రపంచ బ్యాంకు షరతులపై రుణాలు ఇవ్వడం ద్వారా ప్రపంచ పర్యావరణ సంక్షోభాలను పరిష్కరిస్తున్నట్లు పేర్కొంది. ఇది తరచుగా మార్కెట్‌కు ప్రయోజనం చేకూర్చే నమూనాలను విధించడం ద్వారా పర్యావరణ హానిని పునరావృతం చేయడం, సామాజిక అసమానతలను తీవ్రతరం చేయడం ద్వారా కూడా దోహదపడుతుంది. నేడు సంపన్న దేశాలైన అమెరికా, ఐరోపా ఆర్థికంగా అనేక సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. వారు అనుసరిస్తున్న ఆర్థిక, అభివృద్ధి నమూనాలు ప్రశ్నార్థకం అవుతున్నాయి. కానీ, అటువంటి నమూనాలను రుణాలకు షరతుల పేరుతో తమ ప్రయోజనాలకు అనువుగా ఉండే విధంగా గ్లోబల్ సౌత్ దేశాలపై రుద్దే ప్రయత్నం ఈరెండు సంస్థలు చేస్తున్నాయి. ఈ రెండు సంస్థల నుండి రుణాలు తీసుకోవడం ప్రారంభమైన తర్వాతనే భారత దేశంలో ఆర్థిక అసమానతలు గణనీయంగా పెరుగుతూ ఉండటం, ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం, గ్రామీణ- పట్టణ అంతరాలు పెరగడం, వ్యవసాయ- గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు సంక్షోభాలలో చిక్కుకోవడాన్ని మనం చూస్తున్నాము. 80వ వార్షికోత్సవంలో ప్రవేశిస్తున్న ఈ రెండు సంస్థలు ప్రతిపాదించే నమూనాలు పర్యావరణానికి హానికరమైనవి. పైగా, దోపిడీ, హింసాత్మక ప్రవృత్తికి దోహదకారి అయినవని గమనించాలి. ఈ సంస్థలు స్థానికంగా కలిగించే వృద్ధి కంటే పాశ్చాత్య ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తాయి. గ్లోబల్ నార్త్‌కు ప్రత్యేక హక్కులు కల్పించే ప్రపంచ సోపానక్రమాన్ని బలోపేతం చేస్తాయి. బహుళజాతి సంస్థలకు, సంపన్న దేశాలకు సేవలందించే ఒక ఎజెండాను ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ బ్యాంకు అనేక దేశాలను శాశ్వతమైన పరాధీనత, రుణ ఉచ్చులలో ఉంచే ఆర్థిక వ్యవస్థను శాశ్వతం చేసింది. ప్రజలు, సమాజాలు, ఆర్థిక వ్యవస్థలు, ప్రకృతిపై వారు విధ్వంసం చేసినప్పటికీ, ప్రపంచ బ్యాంక్, ఐఎఫ్ఎఫ్ ఎటువంటి జవాబుదారీతనం వహించడం లేదు. వారి సంబంధిత వ్యవస్థాపక చార్టర్‌లు వారికి చట్టపరమైన, వస్తుపరమైన జవాబుదారీతనం నుండి పూర్తి నిరోధక శక్తిని అందిస్తాయి. ఆచరణలో అవి అక్షరాలా చట్టానికి అతీతమైనవి. సామాజిక రక్షణ విధానాలు వాటి విధానాలు, కార్యకలాపాలను ఏ అర్థవంతమైన పద్ధతిలో మార్చలేవు. ప్రజాస్వామిక, వికేంద్రీకృత ఆర్థిక పాలన సూత్రాలపై స్థాపించిన కొత్త సంస్థల ద్వారా, సమానత్వం, సుస్థిరత, అన్ని దేశాల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, ఎంపిక చేసిన కొన్నింటికి మాత్రమే కాకుండా, మనకు ప్రాథమిక నమూనా మార్పు అవసరం. ఈ కొత్త సంస్థలు నిజంగా సమ్మిళిత అభివృద్ధికి కట్టుబడి ఉండాలి. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక అభద్రత భారాన్ని భరించే వారి అన్ని స్వరాలు వినిపించేలా ఉండాలి. ప్రపంచంలోని అత్యంత పేద, అత్యంత బలహీనమైన జనాభా అవసరాలను తీర్చడానికి విధానాలు రూపొందించాలి. వారు మానవ హక్కులలో పొందుపరిచిన అభివృద్ధి విధానాలను ప్రోత్సహించాలి, పర్యావరణాన్ని పరిరక్షించాలి. భవిష్యత్ తరాలవారు గౌరవంగా, సామరస్యంగా, శాంతితో జీవించే సామర్థ్యాలను నిర్ధారించాలి. కొత్త సంస్థలు నిజమైన రుణ ఉపశమన కార్యక్రమాలకు అత్యవసరంగా మద్దతు ఇవ్వాలి. రుణాలపై ఆధారపడే విషచక్రాల నుండి దేశాలు

## పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి డాక్టర్ ఎస్.వెంకటయ్య



ప్రజాబలం కొల్చారం మండలం డిసెంబర్ 13 మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో పాడి రైతులు తమ పశువుల పెంపకం పోషణ లో తగు జాగ్రతలు తీసుకోవాలని మెదక్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.వెంకటయ్య శుక్రవారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారం తో వరిగుంతం గ్రామం లో నిర్వహించిన పశువైద్య శిభిరం లో అయన మాట్లాడుతూ నూతన సాంకేతికతను తక్కువ ఖర్చుతో రైతు ముంగిట్లో చేర్చి 90 శాతం కచ్చితంగా అధిక పాల దిగుబడి సామర్థ్యం గల మేలు జాతి ఆడదూడలు పుట్టించి వాటి ద్వారా రైతులు ఆదాయం పెంపొందించడం,తక్కువ సమయంలో మేలు జాతి అభివృద్ధి చేయడం లింగ నిర్ధారిత వీర్య నాలిక వినియోగం వలన 90 శాతం కంటే ఎక్కువ మేలు జాతి ఆడ దూడలు పుట్టి మందలో ఆవులు గేదెల సంఖ్య గణనీయంగా పెరిగి రైతులకు పోషణ మరియు లాభసాటి మారుతుంది గేదెల్లో ముర్ర ఆవుల్లోసాయి వాల్ గిర్ హెచ్ఎఫ్ జెర్సీ సంకరజాతి వీర్య నాలికలు అందుబాటులో ఉన్నాయని ఒక లింగ నిర్ధారణ వీర నాలిక ధర 675 రూ . సబ్సిడీ వాటా రైతు వాటా 250రూ. ఒక పశువు వరుసగా రెండుసార్లు లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేసినప్పటికీ చూలు కట్టకపోతే రైతుకు రెండు సార్లు చెల్లించిన వాటా ధనం 500 తిరిగి రైతు అకౌంట్లో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ జమ చేస్తుంది మొదటి కృత్రిమ గర్భధారణ విఫలమై రెండో కృత్రిమ గర్భధారణ ద్వారా మగ దూడ జన్మిస్తే 250 రూపాయలు తిరిగి రైతుకు జమ చేయబడును. ఈ శిభిరంలో 32 పశువులకు గర్భస్థ పరీక్షలు 18 పశువులకు సాధారణ చికిత్సలు 4 పశువులకు కృత్రిమ గర్భధారణ 41దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఎల్ వీరేశం, కౌడిపల్లి మండల పశు వైద్య అధికారి డాక్టర్ జి.రాజు సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి వెటర్నరీ అసిస్టెంట్ గట్టయ్య వెటర్నరీ లైవ్ స్టాక్ అసిస్టెంట్ వేణు గోపాల్ , సిబ్బంది మైపాల్ , నరేష్ గోపాల మిత్రులు ప్రవీణ్, శ్రీకాంత్ పశు మిత్ర జె.లక్ష్మి మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్ మరియు మరియు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు

## సర్వే ను పరిశీలించిన తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్



ప్రజాబలం.కొల్చారం మండలం డిసెంబర్ 13మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని చందాయిపేట గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే శరవేగంగా కొనసాగుతుందని గ్రామ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తెలిపారు. శుక్రవారం చందాయిపేటలో ఇందిరమ్మ గ్రామ కార్యదర్శి రాధా తో కలిసి ఇండ్ల సర్వే సర్వేయర్లు యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని యాప్ లో ఏమైనా సమస్యలు ఏర్పడినట్లైతే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని ఇందిరమ్మ కమిటీలకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలన్నారు. గ్రామం లో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయన్నారు. సర్వే నిర్వహణకు వచ్చిన సర్వేయర్లకు ప్రజలు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలన్నారు. క్షేత్రస్థాయిలో అసలైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, కార్యదర్శి రాధా,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొజామిల్, గ్రామ సినియర్ నాయకులు బైండ్ల శివరాజయ్యా, బాసరాజు, దండు మహేష్, సాయిబాబా, ఎరుకల రాజు, ఎరుకల బిక్షపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# జె . పి హాస్పిటల్ సీజ్

## జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథ స్వామి



ప్రజా బలం ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 13:క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం కింద జె.పి హాస్పిటల్, ఇ.నె. 8-50 %ఈ% 51, మంగల్యామ్ షాపింగ్ మాల్ సమీపం, సాయి నగర్, కేనరా నగర్, పీర్జాదిగూడ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, వివిధ చట్టాల ఉల్లంఘనలలో లభించింది.ఈ ఉల్లంఘనల యొక్క పరిక్షణలు మరియు పలు ఫిర్యాదుల ఆధారంగా, ఈ హాస్పిటల్‌లో చోటుచేసుకున్న ప్రధాన సమస్యలు:సి ఇ ఏ చట్టం సెక్షన్ 12(1)(%ఊఊ%) ప్రకారం అర్హత కలిగిన వైద్య పర్సనెల్ మరియు వైద్య డైరెక్టర్ లేకపోవడం.

1971 మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టానికి విరుద్ధంగా అనధికారంగా ప్రెగ్నెన్సీ టర్మినేషన్లు నిర్వహించడం.

అర్హత లేకుండా ప్రత్యేక సేవలను ప్రదర్శించడం మరియు ఆపరేట్ చేయడం.

అగ్ని భద్రత, సెవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, ఫార్మసీ అనుమతులు వంటి అవసరమైన ధ్రువపత్రాలను పొందకపోవడం.

పి సి పి ఎన్ డి టి చట్టం సెక్షన్ 23 ఉల్లంఘనగా అనధికారంగా అల్ట్రాసౌండ్ మరియు ఇతర వైద్య పరికరాలను ఉపయోగించడం.

వైద్య పర్యవేక్షణలో ఉన్న పరిపాలకుల మరియు సమీప ఉద్యోగుల వైద్య అర్హతలను తప్పుగా చూపించడం మరియు మాల్ ప్రాక్టీస్ చేయడం,ఈ ఉల్లంఘనల ఆధారంగా జె.పి హాస్పిటల్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేయబడింది, తద్వారా 7 రోజుల్లో వివరణ అందించాలని కోరబడింది. అయితే, సమీక్షించబడిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడం వల్ల, ఈ అవ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరిగింది.

ఫలితంగా, ఈ కార్యాలయం జారీ చేసిన అన్ని ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్,జె.పి హాస్పిటల్‌కు ఇచ్చిన అప్లికేషన్ సంఖ్య 857/2021, తేదీ 03/06/2021, 02/06/2026 వరకు, ఇప్పుడు రద్దు చేయబడింది.అంతేకాకుండా, జె.పి హాస్పిటల్ మరియు దాని మేనేజింగ్ డైరెక్టర్ మరియు మెడికల్ డైరెక్టర్‌ను ఈ ఆదేశం జారీ చేసిన తేదీ నుండి హాస్పిటల్‌ను నిర్వహించకూడదు అని ఆదేశించబడింది. ఈ ఆదేశం అమలు చేయకపోతే, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం మరియు తెలంగాణ రాష్ట్ర అలోపతి ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం కింద కఠినమైన న్యాయ చర్యలు తీసుకుంటారు.మరియు, ఈ భవనంలో ఉన్న భవన యజమానిని, ఇ.నె.8-50 %ఊ% 51, పీర్జాదిగూడ, అనుమతులు లేకుండా జె.పి హాస్పిటల్ ద్వారా హాస్పిటల్ కార్యకలాపాలను లేదా క్లినికల్ కార్యకలాపాలను కొనసాగించకుండా ఆదేశించబడింది. భవన యజమానికి 2 రోజుల గడువు ఇవ్వబడింది, తద్వారా హాస్పిటల్ మేనేజ్మెంట్‌ను భవనాన్ని వదలించడానికి సమయం ఇవ్వబడుతుంది, పేషెంట్ కేర్ మరియు న్యాయ విధానం నిమిత్తం. ఈ ఆదేశాన్ని పాటించకపోతే, సంబంధిత చట్టాల ప్రకారం న్యాయపరమైన చర్యలు తీసుకుంటారు.



# ఉత్తమ విద్యే లక్ష్యంగా ఐఐఐటిని తీర్చిదిద్దుతాం

## మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.. ఉత్తమ విద్యే లక్ష్యంగా బాసర ఐఐఐటిని తీర్చిదిద్దుతామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

శుక్రవారం నిర్మల్ జిల్లా పర్యటనలో భాగంగా ఆర్జీయూకేటీ బాసరను మంత్రి సందర్శించారు. క్యాంపస్ కు చేరుకున్న మంత్రి కి జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైస్ ఛాన్సలర్, విద్యార్థులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం సమావేశ మందిరంలో అధికారులతో కలిసి మంత్రి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,వీసి విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న కోర్సులు, భోజన శాల,వసతి గృహాల నిర్వహణ విద్యార్థులకు అందిస్తున్న వసతులు, సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను మంత్రికి వివరించారు. విద్యార్థుల అభిప్రా యాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. నాణ్య మైన భోజనం అందించాలని,ఫ్యాకల్టీ సరిపడా లేక సిలబస్ పూర్తి కావడం లేదన్నారు.స్టూడెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, అమ్మాయిల కోసం గైనకాలజిస్ట్ ను ప్రత్యేకంగా ఇక్కడే ఉంచాలని కోరారు. స్కాలర్ షిప్స్ లేక సర్టిఫికెట్స్ తీసుకోలేక పోతున్నామని తెలిపారు.బెడ్స్, జనరల్ స్టోర్,కౌన్సిలర్ లు, స్టేడియం,మెస్ కాంట్రాక్టర్ ను మార్చాలని,మెస్ ల సంఖ్యను పెంచాలని కోరారు.ఇంజనీర్ విద్యార్థులకు లాప్టాప్ లు, ఇంటర్నెట్ సదుపాయం వైఫై, లైబ్రరీ లో వివిధ కంపిటేషన్ పుస్తకాలు, క్రీడలకు సంబంధించి పీడి లను ఏర్పాటు చేయాలని విద్యార్థులు మంత్రిని కోరారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఉత్తమ విద్యే లక్ష్యంగా ఐఐఐటీ తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.వివిధ అభివృద్ధి పనులకు తక్షణం 1 కోటి రూపాయలను మంజూరు చేస్తున్నట్టు మంత్రి ప్రకటించారు. విద్యార్థులందరిని కలవడం ఆనందంగా ఉందని,బాసర సరస్వతి దేవీ ప్రాముఖ్యతను గుర్తించి అప్పటి ప్రభుత్వం 2008లో ఐఐఐటి ప్రారంభించిందని తెలిపారు. ఆర్జీయూకేటీ బాసరను ఉత్తమ విద్యా సంస్థగా ఎదిగేందుకు అవసరమైన చర్యలను చేపట్టేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలను మెరుగుపరచాలన్న లక్ష్యంతో పనిచేస్తుందని,ప్రీ ప్రైమరీ నుండి ఉన్నత విద్య వరకు ప్రతిష్టాత్మకమైన పాలసీ తీసుకురాబోతున్నట్లు చెప్పారు.క్యాంపస్ లో దాదాపు 9 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, నాణ్యమైన విద్యానందించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు ఐఐఐటి లో ప్రవేశాలు పొందుతారని, విద్యతోపాటు మెరుగైన వసతి, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. బాసర ఐఐఐటి పూర్వ విద్యార్థులు దేశంలో వివిధ రంగాలలో రానిస్తున్నారని, విద్యార్థులందరూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు.అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు, ప్రజాప్రతి నిధులు భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు రామారావు పటేల్, ఎంఎల్ సి లు బాలూరి వెంకట్,దండే విట్టల్, ఆర్డీఓ లు రత్న కళ్యాణి ,కోమల్ రెడ్డి, తహసీల్దార్ పవన్ చంద్ర,ఎంపీడివో అశోక్,అధికారులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# బయోఫ్యూయెల్‌కు ప్రోత్సాహం ఏదీ?

మండించినపుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగ పడుతున్నది.మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయి. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు.అవసరాలకు మించి వినియోగం చేస్తూ పోతే, భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్న మైంది.పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయో గ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతాం. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం భూమి అంతర్భాగంలో చేరి, భూమి లోపల విపరీతమైన ఉష్ణం, పీడనం కారణంగా మృత జీవజాలం నుండి శిలాజ నూనెలు/బొగ్గు ఏర్పడినవి. శిలాజ నూనెలు లేదా శిలాజ ఘన పదార్థాలను (నేల బొగ్గు వంటివి) తిరిగి సులభంగా పునరుత్పత్తి కావించుటకు సాధ్యం కాదు. అలా తిరిగి శిలాజ ద్రవ్యాలు ఏర్పడాలంటే మళ్లీ కొన్ని లక్షల సంవత్సరాలు పడుతుంది. అంటే శిలాజ ఇంధనాలను వాడే కొలది వాడి నిల్వలు తగ్గుతాయి కాని పెరగవు. 19వ శతాబ్ది నుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచ వ్యాప్తంగా పెరిగి పోయింది. పరిశ్రమల్లో బాయిలర్లలో, థర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్లను ఇంధనంగా వాడు వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువలన శిలాజ ఇంధనాల నిల్వలు త్వరగా కరిగి, తరిగి పోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధనాల వాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజనిల్వలు తరిగి పోతూ, బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్ళీ మానవుడు ఎద్దుల బండ్లను, గుర్రపు బళ్ళను, సైకిళ్ళను వాడ వలసి వుంటుంది.కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈ జీవ ఇంధనాల వైపు ప్రపంచ దృష్టి మళ్ళింది. చెట్లగింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహార యోగ్యం కాదు. ఉదాహరణకు వేప, కానుగ. జట్రోఫా (అడవి ఆముదం, నేపాళం) వంటి అనేక నూనెలు ఆహార యోగ్యం కాదు. ఈ నూనెలను అల్కహాలసిస్ అనబడు ఎస్టరిఫికేసన్ రసాయన చర్య ద్వారా బయోడీజిల్ గా పరివర్తించి,10% వరకు డీజిల్‌లో కలిపి డిజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహన యంత్రం యొక్క కార్బోరేటరులో తగు మార్పులు చేసిన నేరుగా బయోడిజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజల్‌తో నడిచే రైలు ఇంజనులలో బయోడిజిల్‌ను వాడవటం వలన కూడా డీజల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించ వచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి కొన్ని దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలిసిందే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా/లేదా ఆక్సిజన్ రహిత వాతావరణంలో 450ీజ వద్ద మండించడం వలన జీవ వాయు ఇంధనం ఏర్పడుతుంది. ఘనజీవ ద్రవ్య పదార్థాలను తాపవిచ్ఛేదన / ఉష్ణవిచ్ఛేదన కావించిన హైడ్రోజన్, కార్బన్ మొనాక్సైడ్, మిథేన్, ఈథేను, ఇథైలిన్ వాయువులు ఏర్పడుతాయి. ఈ వాయువులను కండెన్సరు/ద్రవీకరణకారి లోద్రవీకరించిన ద్రవ ఇంధనం/బయోడీజిల్ ఏర్పడుతుంది.భారత గత యూపీఏ కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయం తగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు, విలువైన విదేశీ మారక ద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి నిలిపింది. ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటి పోతున్న కారణంగా కాక, భూ ఉష్ణోగ్రత వ్యాకోచానికి దారి తీస్తున్న, బొగ్గు పులుసు వాయువుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు (బయో ఫ్యూయెల్) అన్ని విధాలా లాభసాటిగా గుర్తించారు. శిలాజ ఇంధనం పెట్రోలు స్థానంలో, కర్బనం తక్కువగా ఉండే బయో డీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధి చేసే దిశలో, ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, బయో ఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయో డీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి, చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని భారత దేశంలో బయో డీజిల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. బయో డీజిల్ అనగా కానుగ (శాస్త్రీయ నామం:పెన్నేటి) గింజలు లేదా పెద్ద నేపాళం (జట్రోపా) గింజలనుండి తీసే నూనె. బయోడీజిల్ రెండు దశాబ్దాల క్రితమే గుర్తించినా, అది కార్యరూపం దాల్చడానికి చాలా సమయం పడుతున్నది. సస్టేనెబుల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఏరియాస్ (సూత్ర) అనే సంస్థ బెంగళూరులో బయో డీజిల్ తయారీ, వినియోగంపై విస్తృత పరిశోధన జరిపింది. బంజరు భూములు అధికంగాగల భారతావనిలో జీవ ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి పలు పెద్ద సంస్థలు ప్రయత్నించాయి. కానుగ సాగుకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అక్కరలేదు. కానుగ చెట్లు నెలకు ఒకటి, రెండు తడులతో మామిడి చెట్లంత పెరుగుతాయి. గృహావరణాల్లో, రోడ్ల కిరువైపులా కానుగ నాటితే ఆహ్లాదకరమైన నీడతోపాటు, వేణ్ణీళ్ళకు చన్నీ ళ్ళ తోడు లాగా ఆదాయం పెరుగుతుంది. ఈ చెట్లు 5 సంవత్సరాలు కాపు ప్రారంభించి, 30 ఏళ్ళ వరకు పంట నిస్తాయి. కానుగ స్వయంగా చీడ పీడల నివారణి అయినందున దానిపై ఎటువంటి చీడ పీడలుండవు.నరేంద్ర మోడీ గత ప్రభుత్వం ఇటీవలి కాలంలో పునరుత్పాదక ఇంధన పథకాలకు విశేష కృషి చేసింది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందు బాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇచ్చింది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతం చేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గ నిర్దేశం చేసింది. స్వచ్ఛందంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతం చేసింది.

# రాజీఎరుగని పోరాట యోధుడు

భారత దేశంలో ప్రముఖ కమ్యూ నిస్టు నేతల్లో మాకినేని బసవ పున్నయ్య ఒకరు. విద్యార్థి సంఘం నేతగా ప్రారంభమైన ఆయన రాజ కీయ ప్రస్థానంలో తొలుత కాంగ్రెస్ లోనే ఓనమాలు దిద్దుకున్నారు. అనంతరం కమ్యూనిస్టు భావాలు ఆకర్షించడంతో సీపీఐలో చేరారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అనంతరం సీపీఎం ఆవిర్భా వంలో కీలక పాత్ర పోషించారు. ఆ క్రమంలో ఆయన అంతర్జాతీయ స్థాయి కమ్యూనిస్టు నేతలైన స్టాలిన్, మాలటోవ్, సుస్లోవ్, మాలెంకోవ్‌లతో చర్చలు జరిపారు. అలాగే చైనా కమ్యూనిస్టు దిగ్గజాలు మావోసేటుంగ్, చౌఎన్‌లై తోనూ పున్నయ్య సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు. 1952 నుంచి 1966 వరకు రాజ్యసభ సభ్యునిగా పని చేశారు. కార్ల్‌మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలకు కట్టుబడి, జీవితాంతం రాజీ ఎరగని పోరాట యోధునిగా నిలిచిపోయారు. కామ్రేడ్ బసవ పున్నయ్య రేపల్లె మండం తూర్పుపాలెం లోని భూస్వామ్య కుటుంబంలో 1914 డిసెంబరు 14న జన్మించారు. తల్లి దండ్రులు చారుమతి, అప్పయ్య. భార్య జగదాంబ. ప్రారంభంలో సాంప్రదాయ విద్య, అనంతరం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదివి, బందరు నోబుల్ కళాశాలో ఇంటర్మీ డియట్, గుంటూరు ఎ.సి. కాలే జీలో బి.ఎ.పూర్తి చేశారు. 1930లో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన నాటి తరం నేతలతో కలిసి పనిచేసి అనుభవాలను పంచుకున్నారు. ఆనాడు కాంగ్రెస్ నాయకత్వం ఉద్యమాన్ని తాత్కాలికంగా రద్దు చేయటంతో అసంతృప్తి చెంది బసవ పున్నయ్య ప్రజల సమస్యలు సోషలిస్టు వ్యవస్థలో మాత్రమే పరిష్కారం కాగవన్న విశ్వాసంతో 1934 –35లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. గుంటూరులో జరిగిన విద్యార్థుల సమ్మెకు నాయకత్వం వహించి, సహ విద్యార్థులైన వై.వి.కృష్ణారావు, మాద నారాయణ స్వామి, మోటూరు హనుమంత రావు, లావు బాగంగాధర రావుతో కసి రాష్ట్రంలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి, 1938లో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా, అదే సమ యంలో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శిగా పని చేశారు. 1940లో గుంటూరు జిల్లా పార్టీ కార్యదర్శిగా బాధ్యతను స్వీకరించారు. 1943లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుగా ఎన్నికై నారు.1948లో కలకత్తాలో జరిగిన సి.పి.ఐ. ద్వితీయ మహాసభలో కేంద్ర కమిటికి ఎన్నికయ్యారు. 1964లో పార్టీ చీలిన తరువాత సి.పి.ఐ.(ఎం) పొలిట్‌బ్యూరోకు ఎన్నికయ్యారు. ఆ స్థానంలో నాలుగు దశాబ్దాల పాటు తుదిశ్వాస విడిచే వరకూ కొనసాగారు. మార్క్సిజం లెనినిజంకు చివరి వరకు కట్టుబడి ఉండి పీడిత ప్రజ విముక్తి కోసం విశిష్టమైన సేవందించారు. నిర్ధిష్ట పరిస్థితుల్లో నిర్దిష్ట విశ్లేషణను చేయగలిగిన మార్క్సిజం లెనినిజం అనే సజీవ సిద్ధాంత వ్యాప్తికి, భారతదేశ ప్రజ విముక్తికి గణనీయమైన సేవలందించారు. తెలంగాణ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన నాయకులో కామ్రేడ్ మాకినేని ఒకరు. తెంగాణా సాయుధ పోరాటంలో కామ్రేడ్స్ సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు మొదలైన ప్రముఖులతో పాటు కీలక పాత్రను పున్నయ్య పోషించారు. తెలంగాణ పోరాట నిర్వహణకు అవసరమైన నిధుల సమీకరణ, ఆయుధాల కొనుగోలు, చేరవేతలో ప్రధాన భాధ్యత బసవ పున్నయ్యదే. సాయుధ పోరాటాన్ని విరమించి విప్లవ మార్గాన్ని చేపట్టటంలో సుందరయ్యతో పాటు బసవ పున్నయ్య సృజనాత్మక పాత్ర నిర్వహించారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో అగ్రగణ్యులైన నాయకులో ఒకరుగా ఎదిగారు. రహస్య జీవనం సాగించిన సందర్భం, ప్రభుత్వం దమన కాండకు ఎదురొడ్డి నిలిచి పోరాడిన అనుభవాల సాయంతో భారత దేశంలో విప్లవ సాధనకు అనుసరించాల్సిన వ్యూహం, ఎత్తుగడపై ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చర్చను ప్రారంభించిన వారిలో ఒకరిగా, సిపిఎం విప్లవకర వ్యూహ్యాన్ని చేపట్టడంలో కామ్రేడ్ బసవ పున్నయ్య కీలక పాత్రధారి. భారత కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంతపరంగా తీవ్రస్థాయిలో చర్చ సాగిన కాలంలో ఈ అంశంపై అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నాయకులతో చర్చ జరిపే బాధ్యతను పార్టీ కేంద్రకమిటీ కామ్రేడ్ మాకినేనికి అప్పగించింది. మాస్కోలో 1957లో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ మహా సభలకు వెళ్ళిన సి.పి.ఐ. ప్రతినిధి వర్గంలో ఆయన సభ్యులు.నాడు దేశంలోనూ, అంతర్జాతీయం గానూ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొం టున్న సమస్యపై మావోసేటుంగ్ తోనూ, లీషావ్‌చి నాయకత్వంలో వచ్చిన చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి బృందంతోనూ చర్చజరిపే అవకాశం కామ్రేడ్ ఆయనకు లభిం చింది. శాస్త్రీయమైన, విప్లవకర మార్క్సిజం లెనినిజం సిద్ధాతం పట్ల నిబద్ధతతో కూడిన దేశభక్తి ప్రపూ ర్ణుడు బసవ పున్నయ్య.భారత విప్లవ మార్గానికి స్వతంత్ర వ్యూహా లను, ఎత్తు గడలను అన్వేషించి ప్రజలకు విప్లవ మార్గాన్ని సూచిం చారు. విప్లవ సాధనకు వ్యూహాన్ని రూపొందించే వారు. పీడిత ప్రజల విముక్తి కోసం సైద్ధాంతికంగా, ఆచర ణాత్మకంగా గణనీయమైన కృషి చేస్తూనే పార్లమెంటేరియన్ గానూ రాణించారు.రాజ్యసభ సభ్యుడిగా 1952 నుంచి 1966 వరకు 14 ఏళ్లు కొనసాగారు. బసవ పున్నయ్య ఆరేళ్ల పాటు అజ్ఞాత వాసం సాగించారు. చైనా భారత్ యుద్ధం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను రెండుసార్లు జైల్లో పెట్టింది . చైనా భారత దేశాల మధ్య వివాదాన్ని సంప్రదింపులు, చర్చల ద్వారా మాత్రమే పరిష్క రించు కోవాలని, ఘర్షణ ద్వారా కాదని నొక్కి చెప్పారు. సి.పి.ఐ.(ఎం) ఆవిర్భావం నాటి నుంచి చని పోయే వరకూ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుగా పనిచేసిన కామ్రేడ్ మాకినేని పూర్వపు సోషలిస్టు దేశాల్లో సంభవించిన మార్పుకు సంబంధించి చేసిన సిద్ధాంత పరమైన సూత్రీకరణల్లో క్రియాశీక పాత్ర నిర్వహించారు. 1990లో సోవియట్ యూనియన్ కుప్ప కూలి, సోషలిష్టు సిద్ధాంతం పైనే దాడి కేంద్రీకరించ బడినా సడలని కమ్యునిస్టు విశ్వాసాన్ని నిలిపిన ధీరుడు బసవ పున్నయ్య. సి.పి.ఐ.(ఎం) అధికార పత్రిక పీపుల్స్ డెమోక్రసీ ఎడిటర్‌గా ఆయన 14 ఏళ్లు పనిచేశారు. సి.పి.ఐ.(ఎం) అభివృద్ధికి, దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధికి వయసుతో నిమిత్తం లేకుండా అవిశ్రాంతంగా కృషిచేశారు. మాకినేని నిరంతరం చదివేవారు, విస్తృతంగా రాసే వారు. కార్యకర్తలు, ఢిల్లీ కార్యా లయం సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం పని చేసేవారు.

అందుకే ఆయన్ను అందరూ ఎంతో అభిమానించే వారు. జాతీయ, అంతర్జాతీయ సమస్యలు సైద్ధాంతిక, వ్యక్తిగత సమస్యపై చర్చించేందుకు అయన అందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉండేవారు. బసవ పున్నయ్య గొప్ప ఉపన్యాసకులు. సునిశితమైన రచయితగా అనేక సిద్ధాంత పత్రాలను రచించారు. ఆయనలో మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాత పరిజ్ఞానంతో పాటు అంతర్జా తీయత, దేశభక్తి, తెలుగు జాతీయత కలగలిపి ఉండేవి. విప్ల వోద్యమం కోసం కామ్రేడ్స్ సుంద రయ్య, రాజేశ్వరరావు మున్నగు వారితో సహా, తమ వ్యక్తిగత ఆస్తు లను అమ్మి పార్టీకి

# మళ్లీ జనసేన గూటికి అవంతి



విశాఖపట్టణం, డిసెంబర్ 13, వైసీపీ నేత, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీకి రాజీనామా చేశారు. అయితే ఆయన రాజీనామా చేయడానికి బలమైన కారణాలు ఉన్నాయంటున్నారు. అందుకే పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. అధికారం కోల్పోయిన తర్వాత అవంతి శ్రీనివాస్ ఆరు నెలల నుంచి కారణాల కోసం వెతుక్కుంటున్నారు. అయితే జగన్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా వైసీపీ అధినేత జగన్ ఆందోళనలకు పిలుపునివ్వడం తనకు నచ్చలేదని ఆయనచెప్పారు. అందులో నిజం లేదు. నిజానికి గతంలోనూ చంద్రబాబు అప్పటి వైసీపీ ప్రభుత్వంపై నెల రోజులు గడవక ముందే జనంలోకి వచ్చిన విషయాన్ని అవంతిశ్రీనివాస్ మర్చిపోయినట్లుంది. చెప్పిన కారణం కూడా ఎవరూ నమ్మేట్లు లేదు.అయితే తాను ఐదేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉంటానని అవంతి శ్రీనివాస్ చెప్పడం కూడా సత్యదూరమేనని అంటున్నారు. ఎందుకంటే ఆరు నెలల నుంచి ఆయన జనసేనలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు ప్రారంభించారంటున్నారు. 2014 ఎన్నికల్లో అవంతి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ నుంచి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. అంతకు ముందు ప్రజారాజ్యం పార్టీలోనూ ఆయన 2009 లో ఎమ్మెల్యేగా ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. ముత్తం శెట్టి శ్రీనివాస్ ఇప్పుడు వైసీపీకి రాజీనామా చేయడానికి గల ప్రధాన కారణం త్వరలోనే జనసేనలో చేరేందుకు ఆయన సిద్ధమయ్యారని, జనసేన నాయకత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. అవంతి శ్రీనివాస్ బలమైన రాజకీయనాయకుడు, ఆర్థికంగా, సామాజికపరంగా కూడా బలవంతుడు కావడంతో ఆయన చేరికకు ఎవరూ పెద్దగా అభ్యంతరం తెలిపే అవకాశం లేదు. టీడీపీలో చేరాలంటే అక్కడ గంటా బ్యాచ్ అడ్డంపడే అవకాశముంది. అదే జనసేనలో తనకు తిరుగుండదని అవంతి శ్రీనివాస్ లెక్కలు వేసుకున్నారు. తాను జనసేనలో చేరితే మరోసారి భీమిలి నియోజకవర్గం నుంచిగెలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావిస్తున్నారు. కూటమి పార్టీల అభ్యర్థిగా తాను భీమిలీ టిక్కెట్ ను తెచ్చుకోగలిగితే గ్యారంటీ గెలుపు అని నమ్మకంతో ఉన్నారు. అందుకే ఆయన జనసేన నేతలకు దగ్గరగయ్యారంటున్నారు. త్వరలోనే ఆయన పవన్ కల్యాణ్ ను కూడా కలిసే అవకాశముందని తెలిసింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి విడత మంత్రివర్గంలో అవంతి శ్రీనివాస్ చోటు దక్కింది. అప్పుడు పార్టీ, అధినేత ఇద్దరూ మంచిగానే కనిపించారు. కానీ విస్తరణలో ఆయన మంత్రి పదవిని కోల్పోయారు. ఆయనకు విశాఖ లోనే గుడివాడ అమరనాథ్ పోటీ ఉన్నారు. వైసీపీలోనే కొనసాగితే తనకు పదవులు భవిష్యత్ లో రావన్న నమ్మకం ఆయనలో ఎక్కువయిందంటున్నారు. అదే సమయంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను కాదని, శ్రీకాకుళం జిల్లా నుంచి బొత్స సత్యనారాయణను అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల కూడా అవంతి శ్రీనివాస్ అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. అప్పటి నుంచే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. వైసీపీలో తనకు భవిష్యత్ లేదని భావించిన అవంతిశ్రీనివాస్ తన దారి

# అమరావతికి భారీగా నిధులు

విజయవాడ, డిసెంబర్ 13, అమరావతిని అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం పట్టుదలగా ఉంది. ముఖ్యంగా సీఎం చంద్రబాబుకు అమరావతి డ్రీమ్ ప్రాజెక్టు. కానీ.. నిధులు భారీగా అవసరం అవుతున్నాయి. దీంతో ప్రభుత్వం వివిధ సంస్థలు, బ్యాంకులను రుణాలు అడిగింది. తాజాగా ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ భారీగా రుణం మంజూరు చేసింది.అమరావతి అభివృద్ధికి సంబంధించి కీలక అప్‌డేట్ ఇది. అవును.. రాజధాని అభివృద్ధి కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు భారీగా నిధులు మంజూరు చేసింది. అమరావతిని గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి రుణం మంజూరు చేసినట్టు ఏడీబీ స్పష్టం చేసింది. మొత్తం 121.97 బిలియన్ల జపనీస్ యెన్‌లను మంజూరు చేసినట్టు ఏడీబీ వెల్లడించింది.రాజధాని నిర్మాణానికి నిధులను సమకూర్చుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నిధులు సమకూర్చుకునేందుకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో.. వివిధ బ్యాంకుల నుంచి రూ. 15 వేల కోట్లు రుణం తీసుకునేలా వెసులుబాటు కల్పిస్తూ.. కేంద్రం బడ్జెట్‌లో ఆమోదం తెలిపింది. రూ. 15,000 కోట్లలో ప్రపంచబ్యాంకు, ఏడీబీ కలిసి రూ. 13,500 కోట్లను రుణంగా ఇస్తున్నాయి. మిగతా మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చనుంది. రూ. 13,500 కోట్ల రుణాన్ని ఐదేళ్లపాటు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఐదేళ్ల తర్వాత చెల్లింపు మొదలవుతుంది. ఆరు నెలలకు ఒక వాయిదా చొప్పున 23 సంవత్సరాలపాటు రుణం చెల్లించాలి.ఈ నిధులతో ప్రభుత్వం కీలక పనులు చేపట్టనుంది. అమరావతి ప్రాంతాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడానికి, ఆ ప్రాంత వాసుల జీవన ప్రమాణాలు పెంచడానికి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన రైతులకు మేలు చేయడానికి, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఈ నిధులను ప్రభుత్వం వినియోగించనుంది.ఈ రుణం మంజూరుపై ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఇండియా కంట్రీ డైరెక్టర్ మియో ఓకా కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ ఫీల్డ్ నగరాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నట్టు వివరించారు. భవిష్యత్తులోను మరిన్ని నగరాల అభివృద్ధి జరగబోతోందని.. వాటికి అమరావతి రోల్ మాడల్‌లో మారబోతోందని వ్యాఖ్యానించారుగ్రీన్ అండ్ స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా.. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. పచ్చని ప్రదేశాలు ఉండేలా చూస్తారు. నీరు, పారిశుద్ధ్య సేవలు, తక్కువ కార్బన్ రవాణా సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తారు. వరద ప్రమాదాలను తగ్గించడానికి డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరుస్తారు. పెట్టుబడిదారులను తీసుకురావడంలో ప్రభుత్వానికి మద్దతు ఇస్తారు. ప్రైవేట్ పెట్టుబడిని సృష్టించి మహిళలు, యువతకు ప్రయోజనం చేకూర్చే కొత్త ఉద్యోగాలను సృష్టిస్తారు.

## ట్రెండింగ్ లో పవన్....

విజయవాడ, డిసెంబర్ 13, పవన్ కళ్యాణ్.. ఈ పేరు వింటే తెలుగు సినీ ఇండస్ట్రీ, ఏపీ రాజకీయాలు షేక్ అవుతాయి. తాజాగా పవన్ పేరుతో గూగుల్ సెర్చ్ ట్రెండ్ మారుమోగుతోంది. ఏపీ, తెలంగాణ, ఇండియానే కాదు.. ఇతర దేశాల్లోనూ పవన్ గురించి సెర్చ్ చేస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం వైరల్ అవుతోంది.గూగుల్ సెర్చ్ ట్రెండ్స్ ప్రకారం.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంటర్నేషనల్ ఫిగర్ అయ్యారు. 2024లో ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా కొందరు వ్యక్తుల గురించి ఎక్కువగా గూగుల్‌లో సెర్చ్ చేశారు. నటులకు సంబంధించి అమెరికన్ హాస్యనటుడు మైకా కాట్ విలియమ్స్ తర్వాత పవన్ నిలిచారు.ఏపీ ఎన్నికల సమయంలో పవన్ చేసిన ప్రచారం, మేలో డిప్యూటీ సీఎంగా ఆయన నియామకం సందర్భంలో.. భారతదేశం, నేపాల్, కువైట్, యూఏఈ, ఖతార్‌లలో ఎక్కువమంది పవన్ గురించి సెర్చ్ చేశారు.

# రాజధాని అమరావతే
## చిక్కుముడులకు పరిష్కారం...

విజయవాడ, డిసెంబర్ 13,ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణంలో సాంకేతికంగా ఉన్న చిక్కుముడులను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తోంది. అమరావతి చుట్టూ అల్లుకున్న వివాదాలను పరిష్కరించేలా చర్యలు ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా అమరావతి మాత్రమే ఉంటుందని సుప్రీం కోర్టులో అఫిడవిట్ సమర్పించింది.అమరావతి నిర్మాణం చుట్టూ వైసీపీ ప్రభుత్వం సృష్టించిన న్యాయపరమైన వివాదాలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అమరావతి మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా పరిగణించడంతో పాటు రాష్ట్ర రాజధాని అమరావతిని కొనసాగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సుప్రీం కోర్టుకు వివరించింది. మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా ఏపీ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ జగన్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే గత ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలైంది. దీంతో వివాదాన్ని ముగించాలని ఎన్డీఏ భావిస్తోంది.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవిష్యత్తులో అమరావతికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కాగా రాజధానిని ఖరారు చేసేలా అడుగులు వేస్తున్నారు. సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న వివాదాన్ని పరిష్కరించిన తర్వాత రాజధానిని సాధికారికంగా ప్రకటించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది.రాజధాని మాస్టర్ ప్లాన్ అమలు చేయడంతో పాటు భూసమీకరణలో నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు చట్టపరంగా నెరవేర్చాల్సిన హామీ ప్రకారం అమరావతిని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో గత ప్రభుత్వ దాఖలు చేసిన పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.రాజధాని నిర్మాణంతో పాటు రాజధాని ప్రాంత అభివృద్ధి. భూములిచ్చిన రైతులకు భాగంగా అభివృద్ధి చేసిన ప్లాట్లను అన్ని రకాల మౌలిక వసతులతో మూడేళ్లలో పూర్తి చేస్తామని సుప్రీం కోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏపీ రాజధాని విషయంలో వైసీపీ ప్రభుత్వ నిర్ణయంపై ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుతోపాటు, సుప్రీంకోర్టు జారీ చేసే ఆదేశాలకు కట్టుబడి ఉంటామని పేర్కొంది. రాజధాని విషయంలో నెలకొన్న సందిగ్ధతకు ముగింపు పలికేలా, ఇప్పటికే జరిగిన జాప్యం, నష్టాన్ని, రైతులు, రాష్ట్ర ప్రజల న్యాయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కోర్టు ముందున్న స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణ ముగించాలని కోరింది.అమరావతి రాజధాని అంశానికి సంబంధించిన కేసుల విచారణ గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం 16 పేజీల అఫిడవిట్ దాఖలు చేసింది.సచివాలయం కోసం శాశ్వత భవనాలు సిద్ధమైన తరువాత ప్రస్తుతం ఉన్న భవనాలను ఇతర అవసరాల కోసం వినియోగిస్తామని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. హైకోర్టు న్యాయ మూర్తులు, మంత్రులు, అఖిలభారత సర్వీస్ అధికారులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీల నివాసాల కోసం 2018-19లోనే భవన నిర్మాణాలు ప్రారంభమయ్యాయని సీఎస్ వివరించారు.

ఏపీ ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో ఏముందంటే..

ఏపీ ప్రభుత్వం 2014లో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి అధారిటీ చట్టాన్ని చేసి ఏపీసీఆర్డీఏని ఏర్పాటు చేసింది. గవర్నర్ ఆమోదముద్రతో ఆ చట్టాన్ని 2014 డిసెంబర్ 30న గెజిట్లో ప్రచురించారు.

విజయవాడ, గుంటూరు నగరాల మధ్య కృష్ణా నదివెంబడి ఉన్న 24 రెవెన్యూ గ్రామాల్లో 53,748 ఎకరాల విస్తీర్ణాన్ని రాజధాని నగర ప్రాంతంగా గుర్తించి 2014 డిసెంబర్ 30న జీఓ ఎంఎస్ నం.254ను విడుదల చేశారు. సీఆర్డీఏ చట్టంలోని సెక్షన్ 3(3)ప్రకారం మొత్తం 122 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని రాజధాని ప్రాంతంగా గర్తించారు. ఆ తర్వాత 2015 జూన్ 9న విడుదల చేసిన జీఓ ఎంఎస్ నెం. 141లో రాజధాని ప్రాంతాన్ని 122 చ.కి.మీ.కి బదులుగా 217 చ.కి.మీలుగా సవరించారు. అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ చట్టంలోని సెక్షన్ 39 ప్రకారం 2016 ఫిబ్రవరి 23న ప్రచురించింది. మాస్టర్ ప్లాన్?లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కొన్ని హామీలు ఇచ్చింది.

అమరావతిని కేవలం ప్రభుత్వ పరిపాలనా నగరంగానే కాకుండా ఆర్థిక కూడలిగా తీర్చి దిద్దుతామని రైతులకు హామీ ఇచ్చింది.

అమరావతిలో కనీసం లక్ష నుంచి 1.5 లక్షల మంది నివసించేలా ఒక్కోటి వెయ్యి ఎకరాల్లో 27 టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామని ప్రణాళికలో పేర్కొన్నారు. ప్రతి టౌన్ షిప్ 250 ఎకరాల చొప్పున నాలుగు భాగాలుగా విభజించి అక్కడ నివాస ప్రాంతాలకు నడిచి వెళ్లేంత దూరంలో ప్రాథమిక పాఠశాల, షాపింగ్ ఉండేలా చూస్తామని వివరించారు.

కృష్ణానదికి అభిముఖంగా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసి, అక్కడ అన్ని ముఖ్యమైన కార్పొరేట్, ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్ ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించాలని నిర్ణయించింది.

2016 ఫిబ్రవరి 23న ప్రకటించిన మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని అభివృద్ధి చేస్తుందని నవ నగరాల ఇతివృత్తంతో దశల వారీగా 2050 వరకు ఈ ప్రక్రియ సాగుతుందని సీఎస్ అఫిడవిట్‌లో వివరించారు. భవిష్యత్తులో ఎదురయ్యే అవసరాలు, అవకాశాలపై ఆధారపడి ఈ ప్రక్రియ కొనసాగుతుందని సుప్రీంకోర్టు ఇచ్చే తదుపరి ఆదేశాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంటుందని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో న్యాయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కోర్టు ముందున్న ఎస్ఎల్పిపై విచారణ ముగించాలని కోరింది. ఈ పిటిషన్‌పై నేడు చీఫ్ జస్టిస్ విచారణ జరపనున్నారు.

# అందుబాటులోకి లిక్కర్ ధరలు

ఏలూరు, డిసెంబర్ 13, ఏపీలో కొన్ని బ్రాండ్ల మద్యం ధరల్ని తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి పది రోజులు గడుస్తున్నా దుకాణాల్లో మాత్రం అమల్లోకి రాకపోవడంపై హెచ్‌టి తెలుగు కథనానికి ఎక్సైజ్ శాఖ స్పందించింది. తక్షణం కొత్త ధరల్ని అమలు చేయాలని ఆదేశించడంలో ధరలు తగ్గించుకున్న సంస్థలు మార్పులు చేశాయి. ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్‌కు సరఫరా చేసే బాటిళ్లపై కొత్త ధరల్ని అంటించారు. మరో నెలరోజుల వరకు పాత ధరలతోనే కొనసాగాలని భావించినా ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనే ఉద్దేశంతో ధరల్ని సవరించారు. ఎక్సైజ్ శాఖ ఉత్తర్వుల్లో పాత స్టాక్ పూర్తయ్యే వరకు అని మెలిక పెట్టడంతో మరికొన్ని వారాల పాటు పాత ధరలతోనే అమ్ముకోవాలని అయా బ్రాండ్లు భావించాయి.ఆంధ్రప్రదేశ్ మద్యం ధరల తగ్గింపు ప్రకటనలో మతలబును ఎక్సైజ్ సరిచేసింది. మూడు ప్రధాన బ్రాండ్ల మద్యం ధరల్ని తగ్గిస్తూ కొద్ది రోజుల క్రితం ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో మద్యం ధరల్ని సవరించిన ప్రతి సందర్భంలో ధరల తగ్గింపు తక్షణం అమల్లోకి వస్తుందని ప్రకటించేది. అయితే ఇటీవల ఎక్సైజ్ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పాత స్టాక్ అమ్మకాలు పూర్తైన తర్వాత తగ్గింపు అమల్లోకి వస్తుందని అయా కంపెనీలకు అనుకూలంగా మెలిక పెట్టింది. దీంతో మద్యం బాదుడు కొనసాగుతోంది. వైసీపీ హయంలో ఉన్న ధరలే ఇంకా కొనసాగుతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా డిమాండ్ ఉన్న మద్యం బ్రాండ్లలో కొన్ని బ్రాండ్లు తమ ధరల్ని తగ్గించుకున్నాయి. ఇందులో ప్రముఖ సినీనటుడి పేరుతో చలామణీలో ఉన్న బ్రాండ్ కూడా ఉంది. గత ఐదేళ్లలో ఏపీలో అన్ని రకాల మద్యం బ్రాండ్ల ధరల్లో 100 నుంచి 150శాతం పెరుగుదల నమోదైంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మద్యం అమ్మకాలు, ధరల దోపిడీపై టీడీపీ, జనసేన, బీజేపీలు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించాయి.తాము అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామని టీడీపీ, జనసేనలు ఎన్నికల్లో విస్తృతం ప్రచారం చేశాయి. ఈ క్రమంలో సినీ నటుడి బ్రాండ్‌గా ప్రచారంలో ఉన్న ఓ మద్యం కంపెనీ ధరల్ని తగ్గించుకుంటున్నట్టు ఎక్సైజ్ శాఖకు ప్రతిపాదనలు చేయడంలో వెంటనే అమోదించడం జరిగిపోయింది. అయితే ఆ ధరలు తగ్గింపు మాత్రం జనానికి చేరలేదు. రాష్ట్ర వ్యాప్తంగా మరికొన్ని వారాలకు సరిపోయే నిల్వలు ఏపీబీసీఎల్ గోదాముల్లో ఉంది.దుకాణాల్లో ఉన్న స్టాక్ కూడా ధరలు తగ్గించి పది రోజులైనా తరిగిపోవడం లేదు. ప్రస్తుతం విక్రయిస్తున్న బాటిళ్లపై 2024 సెప్టెంబర్‌లో తయారైనట్టు లేబుల్స్ ఉన్నాయి. ఈ లెక్కలో నవంబర్ చివరి వారంలో ఎక్సైజ్ ఉత్తర్వులు జారీ అయ్యే వరకు డిస్టిలరీల్లో మద్యం ఉత్పత్తి జరిగి ఉంటుంది. అవన్నీ పూర్తిగా అమ్మే వరకు జనం పాత ధరలకే మద్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉండొచ్చని అంచనాదక్షిణాది రాష్ట్రాల్లో మద్యం విక్రయాలతో ఖజానా నింపుకోవచ్చని వైసీపీ హయంలో రుజువైంది. ఏపీలో మద్యం ధరలు గణనీయంగా పెంచడం ద్వారా రెవిన్యూ పెంచుకోవడంతో ఆ తర్వాత తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకల్లో కూడా మద్యం ధరలు పెరిగాయి. అయితే తమిళనాడులో మాత్రమే ఏపీతో పోలిస్తే కొద్దిగా ధరలు అధికంగా ఉన్నా కర్ణాటక, తెలంగాణల్లో ధరలు తక్కువే ఉన్నాయి.ఈ క్రమంలో కొత్తగా రూ.99 బ్రాండ్‌ను తీసుకొచ్చిన మిగిలిన బ్రాండ్ల ధరలను మాత్రమే పాత ధరలనే కొనసాగించింది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. జనం జగన్ బాటలోనే చంద్రబాబు ప్రభుత్వం నడుస్తోందని గొణుక్కుంటూ మద్యం కొనుగోలు చేస్తున్నారు. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మద్యం ధరలపై ఇప్పటికే రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ నివేదిక రావడానికి ముందే ధరలు తగ్గుముఖం పట్టడం చర్చనీయాంశంగా మారింది. .రాష్ట్రంలో మద్యం ధరలను తగ్గించడానికి మూడు పాపులర్ కంపెనీలు ముందుకు వచ్చాయి. ప్రముఖ సంస్థల ప్రతిపాదనలకు ఎక్సైజ్ శాఖ వాటి ఆమోదం తెలిపింది. తగ్గించిన ధరలను అమల్లోకి తెస్తూ పది రోజుల క్రితం ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ప్రస్తుతం దుకాణాల్లో పాత ఎమ్మార్పీలతో ఉన్న బాటిళ్లను ఆ ధరలకే విక్రయిస్తారు. కొత్తగా వచ్చే స్టాకును తగ్గించిన ధరలతో అమ్ముతారు. ఏపీలో గత ఐదేళ్లలో ప్రముఖ బ్రాండ్ల విక్రయాలకు అవకాశం ఉండేది కాదు. తాజాగా అన్ని బ్రాండ్లను విక్రయించుకోడానికి అనుమతిస్తున్నారు.ధరలు తగ్గిన బ్రాండ్లలో మాన్షన్ హౌస్ ఒకటి. ఏపీలో ప్రముఖ సినీనటుడి అభిమాన బ్రాండుగా గుర్తింపు ఉంది. 2019లో టీడీపీ ప్రభుత్వం గద్దె దిగే సమయానికి మాన్షన్ హౌస్ క్వార్టర్ రూ.110 ఉన్న మద్యాన్ని వైసీపీ హయంలో ఓ దశలో రూ.300కు విక్రయించారు. పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ధరలు తగ్గించి చివరకు రూ.220కు ఫిక్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అవే ధరలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ ధర రూ.220 నుంచి రూ.190కి తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ.440 నుంచి రూ.380కి, ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760కి తగ్గించారు. 2019 జూన్ నాటికి మాన్షన్ హౌస్ 760 ఎంఎల్ బాటిల్ రూ.430 ఉండేది. వన్ లీటర్ బాటిల్ రూ.490కు విక్రయించేవారు.రాయల్ చాలెంజ్ సెలెక్ట్ గోల్డ్ విస్కీ క్వార్టర్ ధర రూ.230 నుంచి రూ.210కి తగ్గింది. ఇదే బ్రాండ్ ఫుల్ బాటిల్ ధర రూ.920 నుంచి రూ.840కి తగ్గించారు. యాంటిక్విటీ బ్లూ విస్కీ ఫుల్ బాటిల్ ధర రూ.1600 నుంచి రూ.1400కు తగ్గింది. ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు కాగితాలకే పరిమితం కావడంపైరాష్ట్ర వ్యాప్తంగా కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి.

కొత్త ధరలపై కొనసాగుతున్న ఉత్కంఠ?

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆర్నెల్లు దాటింది. మద్యం ధరల తగ్గింపు మాటటుంచితే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటుతో ప్రభుత్వ ఆదాయం కూడా కోల్పోయిందనే విమర్శలు ఉన్నాయి. మద్యం ధరలపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. త్వరలో ఈ కమిటీ అన్ని బ్రాండ్ల కంపెనీలతో చర్చించి ధరల సవరణపై సిఫారసు చేయనుంది. అందుకు అనుగుణంగా కొత్త ధరలు అమల్లోకి వస్తాయి. కమిటీ నిర్ణయించక ముందే కొన్ని బ్రాండ్లు రేట్లు తగ్గించుకుంటున్నాయి. మరో రెండు ప్రముఖ బ్రాండ్ల మద్యం ధరలు రెండు మూడు రోజుల్లో ధరలు తగ్గించనున్నాయి.హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో మద్యం ధరల సవరణ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ అన్ని కంపెనీలతో ధరల సవరణపై చర్చలు జరపనుంది. బాటిల్ తయారీకి ఎంత ఖర్చు అవుతుంది? ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న ధరలను పరిశీలించనుంది. ఏపీ, తెలంగాణలో విక్రయించే బ్రాండ్ల ధరల్లో భారీ వ్యత్యాసాలుంటే వాటిని ప్రశ్నించే అవకాశం ఉంది. ముందు జాగ్రత్తగా ధరలు తగ్గిస్తున్నాయని చెబుతున్నారు.

# మౌనికకు మద్దతుగా దిగనున్న అఖిల

కర్నూలు, డిసెంబర్ 13, మంచు కుటుంబంలో ఏర్పడిన వివాదాలు అది వారి కుటుంబ సమస్య నుంచి ఇంకా పెద్దగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే మోహన్ బాబు మనోజ్ భార్య భూమా మౌనికతో పాటు పిల్లలను ఈ విషయంలోకి తీసుకు వచ్చారు. అంతే కాదు మనోజ్, మౌనిక దంపతులకు అన్యాయం జరుగుతోందన్న అభిప్రాయం భూమా వర్గీయుల్లో ఏర్పడటం సహజమే. అందుకే భూమా వర్గం ఈ విషయంలో ఇన్వాల్వ్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. మంచు మనోజ్ భార్య భూమా మౌనిక ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ ఫ్యాక్షన్ నేపథ్యం ఉన్నది. భూమా నాగిరెడ్డి, భూమా శోభా నాగిరెడ్డి అంటే రాష్ట్రంలో పేరున్న నేతలు నాగిరెడ్డి అనారోగ్యంతో శోభానాగిరెడ్డి ప్రమాదంలో చనిపోవడంతో చిన్న వయసులోనే భూమా అఖిలప్రియ రాజకీయాల్లోకి రావాల్సివచ్చింది. తండ్రి ఉన్నప్పుడు తండ్రి చాటున రాజకీయం చేసినా తర్వాత తండ్రి వర్గాన్ని నడిపించడంలో సక్సెస్ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ భూవివాదంలో ఆమె కొంత మంది ప్రముఖుల్ని కిడ్నాప్ చేయించారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ కేసులో జైలుకు కూడా వెళ్లారు.అయితే భూమా అఖిలప్రియ ఎప్పుడూ తగ్గలేదు. తన తండ్రిని మరిపించే రాజకీయాలు చేస్తున్నారు. భూమా అఖిలప్రియ సోదరి మౌనిక. అఖిలప్రియ కోసం మౌనిక రాజకీయ ప్రచారం కూడా చేస్తారు. ఇప్పుడు తన సోదరికి మెట్టినింట్లో అన్యాయం జరుగుతోందంటే ఆమె ఖచ్చితంగా రంగంలోకి దిగుతారని అనుకోవచ్చు. ఇప్పటి వరకూ వారి ఫ్యామిలీ ఇష్యూను వారు పరిష్కరించకుంటారని.. తాము జోక్యం చేసుకుంటే ఇంకా ఎక్కువ సమస్యలు వస్తాయని సైలెంట్ ఉన్నారు. కొంత మంది భూమా వర్గీయుల్ని మాత్రం.. మనోజ్ ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉండేందుకు పంపారని అంటున్నారు. ఇప్పుడు వివాదం ముదరడంతో ఇక నేరుగా ఫ్యాక్షన్ స్టైల్లో మోహన్ బాబు ఫ్యామిలీతో భూమా వర్గం డీల్ చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మంచు మనోజ్ ఇప్పటికి తాము ఆత్మగౌరవ పోరాటం చేస్తున్నామని అంటున్నారు. తన భార్య, బిడ్డల రక్షణ కోసమే మాట్లాడుతున్నానని .. పోరాటం చేస్తున్నానని చెబుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఆయన నుంచి గెంటేశారు. ఈ సమయంలో ఆయన వెనక్కి తగ్గలేరు. తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యే అవకాశం ఉంది.తన భార్య తరపున పొలిటికల్.. ఫ్యాక్షన్ వర్గం పవర్ ను వాడుకుంటే మోహన్ బాబు ఫ్యామిలికీ చాలా సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇలాంటి సమస్యలు ఉన్నాయన్న భయం పోలీసులకు ఆయన రాసిన లేఖలో స్పష్టమయిందని అనుకోవచ్చు. మొత్తంగా కుటుంబ గొడవలు ఫ్యాక్షన్ వైపు వెళ్తే మరింత సంచలనం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఆరుదశల్లో ఫించన్ల వడపోత

నెల్లూరు, డిసెంబర్ 13 ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్‌లు అందుకుంటున్న అనర్హులకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. పైలట్ ప్రాజెక్టు కింద మూడు జిల్లాల్లో సర్వే చేస్తోంది. పింఛన్ కోసం అడ్డదారుల్లో తప్పుడు సర్టిఫికేట్లు ఇచ్చినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీటికి చెక్ పెట్టి నిజమైన అర్హులకే పింఛన్లు అందేలా చర్యలు తీసుకోనున్నారు అధికారులు. ఏపీలో వైకల్యం ఉన్న వారికి 15 వేల రూపాయలు పింఛన్ అందిస్తోంది ప్రభుత్వం. అందుకే ఇందులో ఇప్పటి వరకు ఉన్న అనర్హులను తగ్గించే ప్రయత్నాల్లో ఉంది. గత ప్రభుత్వ హయాంలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో పింఛన్ పొందుతున్న వాళ్లు చాలా మంది ఉన్నారని అనుమానిస్తోంది. కార్లు, భూములు ఉన్నవాళ్లు, విదేశాల్లో ఫ్యామిలు స్థిరపడినా ఇక్కడ పింఛన్ అందుకుంటున్న వాళ్లు వేలల్లో ఉన్నారు. అలాంటి వారిని ఏరివేయనున్నారు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఆరు దశల్లో వివరాలు సేకరిస్తున్నారు. అర్హులు పింఛన్ కోల్పోయి విమర్శలు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందుకే ఆరు దశల్లో వడపోత చేపడుతోంది. ముందుగా అధికంగా భూమి ఉన్నా, ఫోర్ వీలర్ కలిగి ఉన్నా, ఐటీ కడుతున్నా, ప్రభుత్వ పింఛన్ పొందుతున్నా, అధిక విద్యుత్ వినియోగిస్తున్నా అనర్హులుగా చేస్తారు. తర్వాత దశలో వైకల్య ధ్రువీకరణ పత్రాలు పరిశీలిస్తారు. ఈ క్రమంలో ఫిల్టర్ చేసిన జాబితాపై గ్రామంలోనే సభలు నిర్వహించి అర్హులను ప్రకటిస్తారు.ఇలా వివిధ దశల్లో ఫిల్టర్ చేసిన జాబితాను కలెక్టర్‌కు అందజేస్తారు. రాష్ట్రంలోని పలు గ్రామపంచాయితీలను ఎంపిక చేసింది ప్రభుత్వం. అక్కడ పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహించే సర్వేలో వచ్చిన ఫలితాలు ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా సర్వే చేస్తారు. లోటు పాట్లు సరి చేసుకొని చర్యలు తీసుకుంటారు. సచివాలయ సిబ్బందిని బృందాలుగా చేసి ఒక్కో టీంకు 40 మంది వివరాలు సేకరించేలా ఆదేశాలు ఇచ్చారు. పింఛన్ల సర్వే కోసం ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను రూపొందించారు. అందులోనే వివరాలు నమోదు చేస్తున్నారు. ఎంపీడీవోలు ఈ సర్వే బృందాలకు పర్యవేక్షణ అధికారులుగా ఉంటారు. ఇందులో అనర్హులను గుర్తించి జనవరి నుంచి వారి పింఛన్ నిలిపేస్తారు. ఎందుకు పింఛన్ ఆపేస్తున్నారో వాళ్లకు లేఖ రూపంలో తెలియజేస్తారు. వాటిని పరిశీలించి వాటికి తగ్గట్టుగా ధ్రువపత్రాలు సమర్పిస్తే మళ్లీ పరిశీలించి పింఛన్ పునరుద్ధరిస్తారు. తిరుపతిలోని జీవకోనను ఎంపిక చేశారు. తిరుపతి జిల్లాలో 31 వేల 153 మంది దివ్యాంగ పింఛన్ అందుకుంటున్నారు. చిత్తూరు జిల్లా ముత్తుకూరు గ్రామపంచాయతీలో కూడా సర్వే చేస్తున్నారు. వైఎస్ఆర్ జిల్లా చాపాడు మండలం లక్ష్మీపేట, అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం ఈటూమార్పురం సచివాలయం పరిధిలో పింఛన్‌లపై సర్వే చేస్తున్నారు

# కాపులకు ఫ్యాన్ లో ఉక్కపోత...
## క్యూ కడుతున్న నేతలు

ఏలూరు, డిసెంబర్ 13, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు అధికారం దూరమయిన ఆరు నెలల్లోనే షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. ప్రధానంగా ఒక సామాజికవర్గం ఆయనకు దూరంగా వెళ్లిపోతుంది. తాజాగా ఈరోజు మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. మరో కీలక నేత గ్రంథి శ్రీనివాస్ కూడా రాజీనామాకు రెడీ అయిపోయారు. అసలు వైసీపీలో ఏం జరుగు?తుంది. ఎక్కడ లోపం ఉంది? ప్రధానంగా కాపు సామాజికవర్గం నేతలు ఫ్యాన్ పార్టీకి దూరమవుతున్నట్లే కనిపిస్తుంది. ఇక రాష్ట్రంలో భవిష్యత్ లేదని భావించిన కాపు సామాజికవర్గం నేతలు తమకు అధికారంలో ఉన్న పుడు మంత్రి పదవులు కట్టబెట్టినా పార్టీకి రాజీనామా చేసి వెళ్లిపోతున్నారు. వారు రాజీనామా చేయడానికి గల కారణాలు కొత్తవి కాకపోయినప్పటికీ ఒకే సామాజికవర్గం దూరం కావడం జగన్ ఆలోచించాల్సిన విషయమే. ఇప్పటి వరకూ అనేక మంది నేతలు పార్టీకి రాజీనామా చేసి వెళ్లిపోయారు. వారిలో కాపు సామాజిక వర్గం నేతలే ఎక్కువగా ఉండటం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. తొలుత పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య పార్టీకిరాజీనామా చేశారు. తర్వాత అత్యంత నమ్మకమైన నేతగా ఉన్న జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కూడా పార్టీని వదిలి పెట్టి వెళ్లిపోయారు. ఈ ఇద్దరు నేరుగా జనసేనలో చేరారు. తర్వాత ఏలూరు నియోజకవర్గానికిచెందిన మాజీ మంత్రి ఆళ్ల నాని కూడా పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తాజాగా అవంతి శ్రీనివాస్ కూడా రాజీనామా చేశారు. భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్ కూడా రాజీనామా లేఖతో సిద్ధంగా ఉన్నారు. వీరంతా కాపు సామాజికవర్గం నేతలే. గత ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన వారే. వీరిలో ఇద్దరికి మంత్రి పదవులు అప్పగించారు జగన్. ఆళ్ల నాని, అవంతి శ్రీనివాస్ లకు మంత్రి పదవులు తొలి విడతనే ఇచ్చారు. నిజానికి మరే పార్టీలో వీరికి మంత్రి పదవి దక్కుతుందన్న ఆశ కూడా లేని పరిస్థితుల్లో జగన్ కేబినెట్ లో చోటు కల్పించారు. కొన్నేళ్ల నుంచిరాజకీయాల్లో ఉన్నా లభించని మంత్రి పదవిని దక్కినా కనీసం ఆ ఆలోచన లేకుండా నేతలు పార్టీని వీడి వెళ్లి పోవడం ఒకరకంగా చర్చనీయాంశమైంది. ఎందుకంటే మంత్రి పదవి ఇప్పుడు వేరే పార్టీలో చేరినా రాదని తెలిసినా రాజీనామాలు చేశారంటే బలమైన కారణాలు ఉంటాయని వేరే చెప్పాల్సిన పనిలేదు. ఆంధ్రప్రదేశ్ లో కాపు సామాజికవర్గం ఓటర్లు ఎక్కువ. జనసేన, టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేస్తే వైసీపీ నుంచి గెలవడం తమకు కష్టమని వారు భావిస్తున్నారు. తాము ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాల్లోనూ కాపు సామాజికవర్గం ఓటర్లు ఎక్కువగా ఉండటంతో వైసీపీలో ఉంటే రాజకీయ భవిష్యత్ లేదని భావించారు. మరోసారి ఇక్కడి నుంచి గెలవలేమని కూడా వారు బలంగా నమ్ముతున్నారు. అందుకే తమకు మంత్రి పదవి ఇచ్చినా తమ రాజకీయాలు సుదీర్ఘకాలం కొనసాగాలంటే వైసీపీకి దూరంగా ఉంటేనే మంచిదన్న అభిప్రాయానికి వారు వచ్చినట్లు కనపడుతుంది. జనసేన + టీడీపీ ఓటు బ్యాంకుతో తమకు టిక్కెట్ దొరికితే మంచిభవిష్యత్ ఉంటుందని భావిస్తున్నారు.మరో వైపు వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల సంఖ్య కూడా పెరుగుతుండటంతో కాపు సామాజికవర్గం నేతలు ఎక్కువగా కూటమి పార్టీ వైపు చూస్తున్నారు. అటు టీడీపీ కానీ, ఇటు జనసేనలో కానీ కొత్త నియోజకవర్గాల్లోనైనా తమ అదృష్టాన్ని పరీక్షించుకోదలచుకుంటున్నారు. అందుకేజగన్ కు ఝలక్ఇచ్చిమధ్యలోనే వదిలేసి వెళ్లిపోతున్నారు. జగన్ వైఖరితో విసుగెత్తిన నేతలు పార్టీని వదిలివెళ్లిపోతున్నారన్న వాదనలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఓటమి పాలయినా నేతలతో కలవకుండా ఉండటం, ఏకపక్షనిర్ణయాలను తీసుకోవడం నచ్చక జెండాను పక్కన పడేసి వెళుతున్నారని చెబుతున్నారు. ఏ పార్టీ అధినేత అయినా స్థానికనాయకత్వం అభిప్రాయాలను తెలుసుకోవాలి. అంతే తప్పతన అభిప్రా?యాలను బలవంతంగా రుద్దితే ఇదే పరిస్థితి ఎదురవుతుంది. దీంతో పాటు ఐదేళ్ల కాలంలో జగన్ పర్యటనలు,జగన్ పిలుపు నిచ్చే కార్యక్రమాలకు చేతి చమురు వదిలించుకోవడం మినహా ప్రయోజనం ఉండదని భావించిన నేతలు ఫ్యాన్ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగున్నా,కనీసం లేనప్పుడైనానేల మీదకు చూస్తే, నేతలకు అందుబాటులోకి వస్తే ఒకింత నేతలకు ఇబ్బంది ఉండదు. కానీ తీరుమారకుంటే వీరే కాదు రానున్నకాలంలో మరింత మంది కూడా వైసీపీకి బై బైచెప్పే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రధానంగా కాపు సామాజికవర్గం నేతలు జగన్ పార్టీకి దూరమవుతారని జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

# నేడు అంతర్జాతీయ కోతుల దినోత్సవం




అంతర్జాతీయ కోతుల దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం డిసెంబరు 14న జరుగుతుంది. మిచిగాన్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించిన కేసీ సారో, ఎరిక్ మిల్లికిన్ కళాకరులు 2000 సంవత్సరంలో ఈ దినోత్సవాన్ని మొదటి సారి ప్రకటించి,దానిని ప్రపంచానికి తెలిసేలా ప్రచార వ్యాప్తికి కృషి చేసారు.ఈ కోతుల దినోత్సవాన్ని అంతర్జాతీయ కోతుల దినోత్సవం" గా కూడా పిలుస్తారు.సాధారణంగా పగటిపూట చెట్లపై నివసించే కోతులను ప్రైమేట్స్ అని పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా, దాదాపు 260 వివిధ కోతుల జాతులు ఉన్నాయి. శాస్త్రవేత్తలు కోతులను రెండు వేర్వేరు వర్గాలుగా వర్గీకరిస్తారు: ఆసియా మరియు ఆఫ్రికాలో కనిపించే పాత ప్రపంచంలోని కోతులు మరియు అమెరికాలో కనిపించే కొత్త ప్రపంచంలోని కోతులు. కోతి పరిమాణంలో మారవచ్చు ఎందుకంటే అవి చాలా తెలివైన జంతువులుగా పరిగణించబడతాయి. అతి చిన్న సింగిల్, పిగ్మీ మార్మోసెట్, దాదాపు 5 అంగుళాల (13 సెం.మీ.) పొడవు ఉంటుంది, అయితే ఎత్తైన కోతి 3 అడుగుల (1 మీ) ఎత్తు వరకు ఉంటాయి. కోతులు అరటిపండ్లను మాత్రమే తింటాయని చాలా మంది నమ్ముతారు, కానీ అది నిజం కాదు, కోతులు సర్వభక్షకులు అంటే అవి విత్తనాల నుండి మాంసం మరియు కూరగాయలను తింటాయి. కొన్ని కోతులు బెర్రీలు, విత్తనాలు మరియు గడ్డలు తింటాయి. కొన్ని కోతులు కూడా మాంసాన్ని పక్షి గుడ్లు, చిన్న బల్లులు, సీతాకోకచిలుకలు మరియు సాలెపురుగులను తింటాయి.

## కాళోజీ కళాక్షేత్రానికి ఆదిలోనే పగుళ్లు

వరంగల్, డిసెంబర్ 13, హైదరాబాద్ లోని రవీంద్ర భారతిని తలదన్నేలా వరంగల్ లో నిర్మించిన కాళోజీ కళాక్షేత్రానికి ఆదిలోనే పగుళ్ల ఏర్పడ్డాయి. గత, ప్రస్తుత ప్రభుత్వాలు మొత్తంగా రూ.90 కోట్ల వరకు వెచ్చించి, ప్రజా కవి కాళోజీ నారాయణరావు పేరున నిర్మించిన ఈ కళాక్షేత్రం ఓపెనింగ్ నిర్వహించి నెల కూడా దాటకముందే ఈ పగుళ్ల వ్యవహారం కలకలం రేపుతోంది. శంకుస్థాపన చేసి పదేళ్లపాటు పట్టించుకోకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం, క్రెడిట్ కొట్టేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం హడావుడిగా పనులు పూర్తి చేయడం వల్లే కళాక్షేత్రానికి ఈ దుస్థితి ఎదురై ఉంటుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులు అసంపూర్తిగా ఉండటంతో పాటు సరిగా క్యూరింగ్ కాకముందే హడావుడిగా ప్రారంభానికి సిద్ధం చేయడం వల్ల గోడలు నెర్రలుబారాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కాగా రూ.90 కోట్లు పెట్టి పూర్తి చేసిన కళాక్షేత్రం ఆదిలోనే పగుళ్ల బారిన పడటంతో దాని నాణ్యత ప్రమాణాలు అధికారులు కూడా పట్టించుకోలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.తెలంగాణ ఏర్పడిన కొత్తలో వరంగల్ కు వచ్చిన అప్పటి సీఎం కేసీఆర్ ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేరున కళాక్షేత్రం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు 2014 సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా వరంగల్ కు వచ్చిన కేసీఆర్.. ఈ మేరకు హయగ్రీవాచారి గ్రౌండ్ పక్కనే ఉన్న నాలుగెకరాల స్థలంలో కాళోజీ కళాక్షేత్రం నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. రవీంద్ర భారతిని తలదన్నేలా కాళోజీ కళాక్షేత్రం నిర్మించాలంటూ రూ.50 కోట్లు కూడా ప్రకటించారు. శంకుస్థాపన చేసిన తరువాత సరైన సమయంలో నిధులు విడుదల కాకపోవడం వల్ల పనులు నెమ్మదించాయి. స్థానిక ఎమ్మెల్యేలు కూడా పట్టించుకోకపోవడం, కాళోజీ జయంతి, వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా పనులు పూర్తి చేస్తామంటూ హడావుడి చేయడం తప్ప పెద్దగా శ్రద్ధ పెట్టకపోవడంతో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు కాళోజీ కళాక్షేత్రం పనులు మాత్రం పూర్తి కాలేదు. దీంతో పదేళ్ల పాటు కాళోజీ కళాక్షేత్రం అసంపూర్తిగానే ఉండిపోయింది. ఏ ఎన్నిక వచ్చిన ప్రతిపక్షాలకు ఇదొక అస్త్రంగా మాత్రమే ఉపయోగపడింది.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పనులను సాగదీయగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇక్కడి లీడర్లు కాళోజీ కళాక్షేత్రాన్ని సీరియస్ గా తీసుకున్నారు. ఈ మేరకు బడ్జెట్ అంచనాలు మార్పించి, రూ.90 కోట్లకు పెంచారు. ఆ తరువాత నిధులు తీసుకొచ్చి పనులు పూర్తి చేయించారు. కాళోజీ కళాక్షేత్రం ఓపెనింగ్ ను ఛాలెంజింగ్ గా తీసుకున్న ఇక్కడి ఎమ్మెల్యేలు పనుల్లో నాణ్యతా ప్రమాణాలపై మాత్రం పెద్దగా దృష్టి పెట్టలేదు. వేగంగా పూర్తి చేయాలని టార్గెట్లు పెట్టడం తప్ప పనుల నాణ్యతను ఎప్పుడూ పట్టించుకోలేదు. దీంతో ఆఫీసర్లు మాత్రం ప్రజాప్రతినిధుల ఒత్తిళ్ల మేరకు పనులు స్పీడప్ చేయించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభానికి సిద్ధం చేశారు. మొదట కాళోజీ జయంతి సెప్టెంబర్ 9న ఓపెనింగ్ చేద్దామనుకున్నప్పటికీ.. ఆరోజు సీఎం టూర్ ఖరారు కాకపోవడంతో కళాక్షేత్రం ఓపెనింగ్ వాయిదా వేశారు. చివరకు నవంబర్ 19న వరంగల్ పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కాళోజీ కళాక్షేత్రాన్ని గ్రాండ్ గా ఓపెనింగ్ నిర్వహించారు.కాళోజీ కళాక్షేత్రం క్రెడిట్ కొట్టేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరాటపడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళాక్షేత్రం భీములు, గోడలు బీటలు వారడంతో దాని భవిష్యత్తుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు అందులో అధికారికంగా ఒకట్రెండు ప్రోగ్రామ్స్ మాత్రమే జరగగా.. ఓపెనింగ్ చేసిన నెల రోజుల్లోగానే లోపాలు బయటపడటం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. క్రెడిట్ కొట్టేసేందుకు ప్రజాధనాన్ని వృథా చేస్తారా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తుండగా.. కాళోజీ అభిమానులు మాత్రం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మించిన కాళోజీ కళాక్షేత్రం ఇప్పుడే పగుళ్ల బారిన పడగా.. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి దిద్దుబాటు చర్యలు చేపడతారో చూడాలి.

## వరంగల్ అభివృద్ధిపై రేవంత్ సర్కారు స్పెషల్ ఫోకస్ ఎందుకు?

వరంగల్ , డిసెంబర్ 13, తెలంగాణలో రాజధాని హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం వరంగల్. అందుకే వరంగల్ అభివృద్ధిపై రేవంత్ ప్రభుత్వం దృష్టిపెట్టింది. తెలంగాణలో హైదరాబాద్ స్థాయిలో వేరే ఏ నగరం లేదు. ఆ స్థాయిలో అభివృద్ధి చెందే అవకాశం వరంగల్‌కే ఉండటంతో.. ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి.. డెవలప్ చేస్తోంది. వరంగల్ నగరం అభివృద్ధి అయితే.. హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గే అవకాశం ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒకరు అభిప్రాయపడ్డారు.

అన్నివిధాలా అవకాశం..తెలంగాణలోని ఇతర జిల్లాలతో పోలిస్తే.. వరంగల్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. హైదరాబాద్‌తో పోటీపడే అవకాశం కేవలం వరంగల్‌కే ఉంది. ఇక్కడ ట్రైన్ కనెక్టివిటి కీలకంగా మారింది. సౌత్, నార్త్ ఇండియాను కలిపే మార్గం వరంగల్ నుంచే వెళ్తుంది. కాజీపేట జంక్షన్ మీదుగా ఢిల్లీ, ముంబయి వంటి నగరాలకు రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి.

రోడ్లు..

వరంగల్ నుంచి ఎక్కడికైనా వెళ్లేలా రోడ్ల కనెక్టివిటీ ఉంది. ముఖ్యంగా వరంగల్ నుంచి హైదరాబాద్‌కు ఇప్పుడు కేవలం 2 గంటల్లో చేరుకోవచ్చు. అటు ఏపీలోని విజయవాడ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు వరంగల్ నుంచి రోడ్డు మార్గాల ద్వారా త్వరగా చేరుకోవచ్చు. గత పదేళ్లలో ఊహించని స్థాయిలో రోడ్ల అభివృద్ధి జరిగింది. ఇది వరంగల్ నగర అభివృద్ధికి బాటలు వేస్తోంది.

నీరు, వనరులు..

చెరువులకు పెట్టింది పేరు వరంగల్ జిల్లా. ఇక్కడ కీలక ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉన్నాయి. కాబట్టి నీటి కొరత అనే మాట లేదు. ఇక భూములు కూడా భారీగా ఉందుబాటులో ఉన్నాయి. ఏదైనా కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చినా.. కీలకమైన భూమి, నీరు, కరెంట్ అందుబాటులో ఉన్నాయి. వరంగల్ నగరంలో ఏ స్థాయి వారైనా నివాసం ఉండటానికి అనుకూలంగా ఉంటుంది.

ఎయిర్‌పోర్ట్..

వరంగల్ నగరానికి రైలు, రోడ్డు మార్గాలు బలం అయితే.. ఎయిర్‌పోర్ట్ లేకపోవడం బలహీనంగా మారింది. అందుకే రేవంత్ సర్కారు మామునూరు విమానాశ్రయంపై ఫోకస్ పెట్టింది. దీన్ని మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇటీవల మంత్రి పొంగులేటి.. ఎయిర్‌పోర్ట్ భూసేకరణపై ఆరా తీశారు. భూసేకరణ పూర్తయితే పనులు ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తే.. రైలు, రోడ్డు, విమాన మార్గాలు అందుబాటులో ఉంటాయి.

ఏపీలో మాదిరిగా..

పొరుగున ఉన్న ఏపీలో రాజధాని విషయంలో గందరగోళ పరిస్థితులు ఉన్నా తెలంగాణలో అటువంటి సమస్య లేదు. కానీ.. ఏపీలో పెద్ద నగరాలు ఉన్నాయి. ముఖ్యంగా విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు వంటి నగరాలు ఉన్నాయి. వాటిల్లో గుంటూరు మినహా.. అన్నిచోట్ల ఎయిర్‌పోర్టులు ఉన్నాయి. కానీ.. తెలంగాణలో పెద్ద నగరం అంటే కేవలం హైదరాబాద్ మాత్రమే ఉంది. వేరేచోట్ల ఎయిర్‌పోర్టులు కూడా లేవు. దీంతో సెకెండ్ క్యాపిటల్‌గా వరంగల్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.

పొంగులేటి సమీక్ష..రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై తాజాగా ఆయన సమీక్ష నిర్వహించారు. ఇన్నర్, ఔటర్ రింగు రోడ్లు, భద్రకాళి చెరువు అభివృద్ధి, విమానాశ్రయ నిర్మాణం తదితర అంశాలపై ఆయన చర్చించారు.

# గవర్నర్ ఆమోదం..

## కేటీఆర్ అరెస్ట్ కు లైన్ క్లియర్...?

హైదరాబాద్, డిసెంబర్ 13 తెలంగాణలో అధికారం పోయి బీఆర్ఎస్ ఏడాది గడిచింది. కాకపోతే తొలి ఏడాది ఆ పార్టీకి ఎలాంటి చిక్కులు రాలేదు. అసలు సమస్యలు రెండు లేదా మూడో ఏడాదిలో ఉంటాయని అంటున్నారు కొందరు నేతలు. ఎందుకుంటే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి ఆరోపణలపై విచారణ జరుగుతోంది.మిగతా కేసు విషయం కాసేపు పక్కనబెడితే, ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ అడ్డంగా ఇరుక్కున్నారన్నది అధికార పార్టీ నేతల మాట. లేటెస్ట్‌గా కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు గవర్నర్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టు పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది.ప్రభుత్వం పంపిన దస్త్రానికి రెండు రోజుల కిందట గవర్నర్ ఆమోద ముద్ర వేశారట. దీంతో కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు మార్గం సుగమమైంది. కేటీఆర్‌తోపాటు అప్పటి పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఇందులో ఇరుక్కునే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయటఅసలేం కేసు వ్యవహారం ఏంటి? బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహించారు. దీనికి సంబంధించి నిధుల అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి గానీ, ఆర్బీఐ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఓ విదేశీ కంపెనీకి అప్పటి ప్రభుత్వం నిధులు చెల్లించింది.దాదాపు 46 కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించింది అప్పటి మున్సిపల్ శాఖ. అయితే చెల్లింపుల్లో ఇటు హెచ్ఎండీఏ బోర్డు నుంచి అనుమతి పొందలేదు. అలాగే అప్పటికే కేసీఆర్ కేబినెట్ లో ప్రస్తావించలేదు. ఒక విదేశీ సంస్థకు నిధులు ఇవ్వాలంటే ఆర్బీఐ నుంచి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.ఆ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చేసింది అప్పటి కేసీఆర్ సర్కార్. కొత్తగా వచ్చిన రేవంత్ సర్కార్ దీనిపై ఫోకస్ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో అక్టోబరులో ఏసీబీ.. ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం జరిగిపోయింది. గవర్నర్‌ను రేవంత్ సర్కార్ సంప్రదించడం జరిగిపోయింది. లేటెస్ట్‌గా గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు అంతర్గత సమాచారం. రేపో మాపో ఆ కేసు స్పీడ్ అందుకోనుంది. మొత్తానికి రాబోయే రోజుల్లో కేటీఆర్‌కు ఇబ్బందులు తప్పవన్నమాట.

## అదుపుతప్పి కారు బోల్తా... ఒకరికి స్వల్ప గాయాలు

జడ్చర్ల: అదుపుతప్పి కారు బోల్తా పడి ఒకరికి గాయాలైన ఘటన జడ్చర్ల నియోజకవర్గం గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం. బాలానగర్ మండలం పెద్దరేవల్లి గ్రామ శివారులో గౌతం పల్లికి చెందిన హతిరాం నాయక్ షాద్ నగర్ నుంచి గౌతంపల్లి వెళ్తుండగా పెద్దరేవల్లి గ్రామ శివారు మోదంపల్లి గేటు వద్ద కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఒకరికి స్వల్ప గాయాలు అయ్యాయి

## తమిళనాడు లో భారీ వర్షాలు

చెన్నైతమిళనాడుపై అల్పపీడనం ఎఫెక్ట్ తీవ్రంగా కనిపిస్తోంది. తమిళనాడులో మరోసారి కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. దాంతో.. జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమిళనాడులోని 17 జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అటు.. వాతావరణం అనుకూలించకపోవడంతో చెన్నై ఎయిర్పోర్ట్ నుంచి విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.

## కేబినెట్ విస్తరణకు అడగడుగునా అడ్డంకులు

హైదరాబాద్, డిసెంబర్ 13,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయ్యింది. అప్పటి నుంచి బుగ్గ కారు కోసం కొందరు నేతలు కంట్లో వత్తులేసుకుని ఎదురు చూస్తున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లడం ఏదో శుభవార్త తెస్తారని ఎదురుచూడడం.. ఢిల్లీ నుంచి వచ్చి విస్తవరణపై పెదవి విప్పకపోవడంతో డీలా పడిపోవడం సర్వ సాధారణమైపోయింది. ఈ నిశబ్ధ వాతావరణంతో కొండంత ఆశ పెట్టుకున్న ఆశావహుల గుండెలు గుభేల్‌మంటున్నాయి. అసలు విస్తరణ ఉంటుందా? ఉంటే ఎప్పుడు ఉంటుంది? అంటూ గుర్రుగా ఉన్నారట ఎమ్మెల్యేలుగతేడాది డిసెంబర్ 7న సీఎంగా అధికార పగ్గాలు చేపట్టిన రేవంత్ రెడ్డి..తనతో పాటు 11మందితో ప్రమాణ స్వీకారం చేశారు. అప్పటి నుంచి క్యాబినెట్ విస్తరణ ఊరిస్తూనే ఉంది. నెలలు గడుస్తున్నా విస్తరణ మాత్రం జరగడం లేదు. ప్రస్తుతం రేవంత్ క్యాబినెట్‌లో అదనంగా మరో ఆరుగురికి చోటు దక్కే అవకాశం ఉంది. ఈ ఆరు స్థానాల కోసం.. పదుల సార్లు.. అధిష్టానంతో చర్చోప చర్చలు.. మంతనాలు జరిగాయి. ఏడాది పూర్తైనా అదే సాగదీత.. అదే ఊరడింపు..సంక్రాంతికి అన్నారు. అంతలోనే ఉగాది తర్వాత చూద్దామన్నారు. ఇంతలోనే ఆషాఢ మాసం తెరపైకి వచ్చింది. అది పోగానే లోక్‌సభ ఎన్నికలు అడ్డొచ్చాయి. కొత్త పీసీసీ ప్రెసిడెంట్ ఎంపిక తర్వాత.. విస్తరణ పక్కా అంటూ ప్రచారం జరిగింది. చెప్పినట్లుగానే పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ నియామకం పూర్తి చేసింది. ఇక అడ్డంకులన్నీ తొలిగిపోయాయి. దసరా పండుగకు కొత్త మంత్రులు వస్తారని అధిష్టానం లీకులు ఇచ్చింది. కానీ ఆ లీకులకు అధిష్టానం పోకడలకు పొంతన లేదు. మొన్నటికి మొన్న దీపావళికి పక్కా అంటూ ఊరడించి ఊసురుమనిపించారు అధిష్టానం పెద్దలు. ఇంతలోనే మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు రాగానే మళ్లీ ఢిల్లీ పెద్దలు సైలెంట్ అయ్యారు. ఆ రెండు రాష్ట్రాల ఫలితాలు వచ్చాయి ప్రభుత్వాలు కొలువుదీరాయి. ఐనా క్యాబినెట్ విస్తరణపై నో క్లారిటీ.

మంత్రివర్గంలో చోటు కోసం చాలా మంది ఆశావహులు కొండంత ఆశ పెట్టుకున్నారు. అందులో మాజీ మంత్రులతో పాటు సీనియర్ ఎమ్మెల్యేలు, జూనియర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఎవరి లెవల్ లో వారు పైరవీలు చేసుకుంటూ వస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి అధిష్టానం వరకు విన్నపాలు చేసుకుంటున్నారు. దీంతో క్యాబినెట్ బెర్త్ కోసం పోటీ పడుతున్న వారి సంఖ్య భారీగానే ఉంది. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శ్రీహరి ముదిరాజ్, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకట స్వామి, ప్రేమ్ సాగర్ రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వచ్చే నెల మరో 7 ఎమ్మెల్సీ స్థానాలు కాంగ్రెస్‌కు లభించే అవకాశం ఉంది. ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యే ఒకరిద్దరు నేతలకు కూడా మంత్రివర్గంలో పదవి ఆశిస్తున్నారు. ఈ జాబితాలో షబ్బీర్ అలీ, పహీం ఖురేషీ పేర్లు వినిపిస్తున్నాయి.కేబినెట్ బెర్తులు ఆరు ఖాళీ ఉంటే పోటీ పడుతున్న నేతల సంఖ్య పదికి పైగా ఉంది. దీంతో మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు ఢిల్లీ పెద్దలకు బిగ్ టాస్క్‌గా మారిందట. మంత్రి పదవులు ఆశిస్తున్న ఆశావహులు పెద్ద సంఖ్యలో ఉండటంతో అధిష్టానం ఎటూ తేల్చుకోలేక పోతోందని తెలుస్తోంది. దీనంతటికీ కారణం ఒక్కటే.. అనుకున్న శాఖలు రాకున్నా.. మంత్రి పదవి దక్కకున్నా అసంతృప్తి జ్వాలలు రగిలే అవకాశముంది. అందుకే ఎప్పటికికప్పుడు వాయిదాలు వేస్తూ వస్తోందని ఆ పార్టీ ఇన్‌సైడ్ టాక్..అంతేకాదు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రుల సిఫారసులు కూడా హైకమాండ్‌కు తలనొప్పిగా మారాయంట.. కొందరు కర్ణాటక సర్కార్ పెద్దలతో కూడా సిఫార్సులు చేయిస్తున్నారని సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరి రికమండేషన్‌ను పరిగణలోకి తీసుకోవాలో తెలియక హైకమాండ్ పెద్దలు అయోమయంలో పడ్డారనేది కాంగ్రెస్ సర్కిల్స్‌లో వినిపిస్తున్న చర్చ.. విభేదాలు, అలకలు లేకుండా సాఫీగా సాగిపోతున్న సమయంలో మంత్రివర్గ విస్తరణ చేసి లేని తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకని ఢిల్లీ పెద్దలు వాయిదాల జపం చేస్తున్నారు. మరి ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడని మంత్రి పదవుల ఆశావహులు గుర్రుగా ఉన్నారంట.. మరి హైకమాండ్ ఏం చేస్తుంది, ఈ సారైనా సీఎం హస్తిన టూర్ తీపి కబురుతో ముగుస్తుందో లేదో చూడాలి.

## 16 నుంచి అసెంబ్లీకి కేసీఆర్..?

హైదరాబాద్, డిసెంబర్ 13, తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు తిరిగి డిసెంబర్ 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఏడాది పాలనపై రేవంత్ సర్కార్ సంతృప్తిని వ్యక్తం చేస్తుండగా? మరోవైపు బీఆర్ఎస్ అస్త్రాలను సిద్ధం చేస్తోంది. హామీల అమల్లో విఫలమైందంటూ విమర్శలు చేస్తోంది. అయితే ఈసారి కేసీఆర్ రాకపై ఆసక్తి నెలకొంది.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమై వాయిదా పడిన సంగతి తెలిసిందే. తిరిగి ఈనెల 16వ తేదీన నుంచి శాసనసభ, మండలి ప్రారంభం కానున్నాయి. అయితే రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ఏడాది పూర్తి చేసుకుంది. డిసెంబర్ 9వ తేదీ నాటికి రేవంత్ సర్కార్ ఏడాదా పాలన పూర్తి అయింది. కీలకమైన హామీలను అమలు చేస్తూ? ప్రజా పాలనకు అద్దం పట్టేలా పాలన సాగిందని ప్రభుత్వంలోని మంత్రులు, నేతలు చెప్పుకొస్తున్నారు.కాంగ్రెస్ ఏడాది పాలన వేళ ప్రజాపాలన విజయోత్సవాలను కూడా నిర్వహించారు. తొమ్మిదిరోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడుకలు జరిగాయి. 9వ తేదీ సెక్రటేరియట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. రాష్ట్రంలో రుణమాఫీతో పాటు ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ వంటి హామీలను అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మరోవైపు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగా? తెలంగాణ తల్లి విగ్రహంపై సీఎం ప్రకటన చేశారు. ఆ తర్వాత సభను 16వ తేదీకి వాయిదా వేశారు.అసెంబ్లీ సమావేశాలు 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. గత సమావేశాల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వాదోపవాదనలు కొనసాగాయి. ఓవైపు సీఎం రేవంత్ సహా మంత్రులంతా? గత బీఆర్ఎస్ పాలను ప్రస్తావిస్తూ విమర్శలు, ప్రశ్నాస్త్రాలను సంధించారు. అయితే అంతే ధీటుగా బీఆర్ఎస్ వైపు నుంచి కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డి వంటి నేతలు? సమాధానాలు, ప్రశ్నలు సంధించారు. అయితే గత బడ్జెట్ సమావేశాల సందర్భంగా? ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పటికీ సభలో మాట్లాడలేదు. మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ?. బడ్జెట్ లోని లోపాలను ఎత్తి చూపారు. కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు.అసెంబ్లీ సమావేశాలు ఉండటంతో ఈసారి కేసీఆర్ వస్తారా..? లేదా?? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్? ఈ ఏడాది కాలంలో అసెంబ్లీ వేదికగా మాట్లాడలేదు. బడ్జెట్ సందర్భంగా కేవలం హాజరయ్యారు. ఆరోగ్య పరిస్థితుల కారణంగా ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం కూడా స్పీకర్ ఛాంబర్ లోనే చేశారు.కాంగ్రెస్ ఏడాది పాలనలోని వైఫల్యాలను సభ వేదికగా ఎత్తి చూపాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇటీవలే కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. లగచర్ల భూముల అంశం, రుణమాఫీ, రైతు భరోసా, మూసీ సుందరీకరణ, హైడ్రా కూల్చివేతలు, తెలంగాణ తల్లి విగ్రహ మార్పు, గురుకులాల్లో పరిస్థితుల వంటి పలు కీలక అంశాలపై సర్కార్ ప్రశ్నించేలా సిద్ధమవ్వతున్నారు

## సీవరేజ్ స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్, డిసెంబర్ 13, మరికొన్ని ఎస్టీపీలను ప్రారంభించేందుకు హైదరాబాద్ జలమండలి సిద్ధమవుతోంది. జనవరి నాటికి 9 ఎస్టీపీలు ప్రారంభించాలని యోచిస్తోంది. ఇప్పటికే 11 ఎస్టీపీలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. కొత్త ఎస్టీపీల ప్రారంభంతో మూసీ నీటి ప్రక్షాళనలో మరో అడుగు ముందుకు పడినట్లు అవుతుంది.రానున్న జనవరి నాటికి హైదరాబాద్ నగరంలో మరికొన్ని సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్లు(ఎస్టీపీ) అందుబాటులోకి రానున్నాయి. ఆ దిశగా జల మండలి అడుగులు వేస్తోంది. పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసేలా కార్యాచరణను సిద్ధం చేసింది. నగరంలో మరో 9 ఎస్టీపీలు నిర్మాణ దశలో ఉన్నాయి.ఈ నిర్మాణలపై ఇటీవలే జల మండలి ఎండీ అశోక్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఎస్టీపీలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని.. జనవరి నాటికి పనులు పూర్తి అవ్వాలని ఆదేశించారు. సరిపడా కార్మికులను ఈ ఎస్టీపీల నిర్మాణానికి కేటాయించాలని నిర్మాణ సంస్థకు కూడా సూచించారు. వివిధ దశల్లో పనులు పూర్తి చేయడానికి నిర్దేశించుకున్న గడువులోగా పనులు పూర్తి కాకపోతే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

# ఉద్యమకారులకు అండగా... కాంగ్రెస్
# అంతు చిక్కని రేవంత్ వ్యూహం

హైదరాబాద్, డిసెంబర్ 13, కాంగ్రెస్ ఏడాది ప్రభుత్వ పాలన వేడుకలు గులాబీ పార్టీకి కొత్త చిక్కులు తెచ్చి పెట్టాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గులాబీ పార్టీలో ఓ ఎమ్మెల్సీని డిఫెన్స్‌లోకి లాగింది. ప్రజా పరిపాలన వేడుకల్లో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహానికి కొత్త రూపం ఇస్తూ.. సచివాలయంలో ఆవిష్కరించింది కాంగ్రెస్ పార్టీ. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేసిన కొంతమందికి కళాకారులకు సర్కార్ కోటి రూపాయాల నజరానాలు ప్రకటించింది. పైగా ఇంటి స్థలాన్ని కూడా ప్రకటించింది. ఇదంతా బాగానే ఉంది కానీ. నజరానా ప్రకటించిన జాబితాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పేరు కూడా ఉండడం పెద్ద చర్చకు దారితీసింది.కవి గోరటి వెంకన్న.. తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. తన రాగాలతో ఉద్యమ స్ఫూర్తి రగిలించారు. తెలంగాణ ప్రజల్ని ఉద్యమం వైపు నడిపించారు. ప్రజాకవి గోరటి వెంకన్న హృదయమంతా పాటల సవ్వడితోనే మార్మోగిపోతోంది. ఆయన హృదయాన్ని పలకరిస్తే.. మన మనసు పులకరించి పోవాల్సిందే. ఆయన నోటి వెంట జానపదాలు జలపాతాల్లా ప్రవహిస్తూనే ఉంటాయి. అలాంటి ఉద్యమ కళాకారుడిని పెద్దల సభకు పంపించింది బీఆర్ఎస్. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్‌కు ముద్రపడింది. ఆ ముద్రను తొలగించేందుకు ఇప్పుడు బీఆర్ఎస్‌లో ఉన్న కీలక కళాకారుల్ని, ఉద్యమకారుల్ని కాంగ్రెస్ తన వైపు తిప్పుకునేందుకు ట్రై చేస్తోందని టాక్ వినిపిస్తోంది.ఇప్పటికే జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్ర గీతంగా గుర్తించి ఆ పాట రాసిన అందెశ్రీని తమ వైపు తిప్పుకోగలిగారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్న గోరటి వెంకన్నకు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించడంతో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్‌లో ఉన్న గోరటి వెంకన్న ఆ నజరానాను తీసుకుంటారా లేదా అని పెద్ద చర్చగా మారింది. ఓ కళాకారుడిగా తీసుకుంటే తప్పేంటని వాదించే వాళ్లు కూడా లేకపోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే నజరానాలను తీసుకుంటే ఆ పార్టీకి విధేయులుగా మారిపోయినట్లేనని చర్చ కూడా జరుగుతుంది. నజరానా పుచ్చుకుంటే బీఆర్ఎస్ పెద్దలు ఈ విషయాన్ని సీరియస్‌గానే అవకాశం కూడా ఉంది.దీంతో ప్రభుత్వ నజరానా తీసుకోవాలా వద్దా అని గోరటి వెంకన్న డైలామాలో ఉన్నట్లు సమాచారం. గోరటి వెంకన్న ఎక్కడ చేజారిపోతారోనని బీఆర్ఎస్ పార్టీ అలర్ట్ అయ్యింది. గోరటి వెంకన్నను కారు దిగకుండా చేసే బాధ్యతలను ఆయన సామాజికవర్గానికి చెందిన ఓ యువ నేతకు అప్పగించారు. దీంతో ఆయన రెండు, మూడ్రోజులగా ఎమ్మెల్సీ గోరటి వెంకన్నను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఎమ్మెల్సీ సొంత పనులపై బయటకు వెళ్లినా ఆ యువ నేత మాత్రం నీడలా వెంటే ఉంటున్నారట.గోరటి వెంకన్న కూడా ప్రభుత్వ నజరానా తీసుకోనని.. తీసుకుంటానని ఇప్పటి వరకు క్లారిటీ ఇవ్వలేదు. దీంతో గోరటి వెంకన్న నిర్ణయం ఎలా ఉండబోతుందని ఉత్కంఠ మొదలైంది. ఇప్పటికే గోరటి వెంకన్న బీఆర్ఎస్ పార్టీతో అంటిముట్టన్నట్లు ఉంటున్నారు. ఇప్పుడు సడెన్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం నజరానా ప్రకటించడంతో గోరటి వెంకన్న ఎలా రియాక్ట్ అవుతారని పెద్ద టాపిక్ గా మారింది.

# మర్రి జనార్ధనరెడ్డికి భూదాన్ కేసు

మహబూబ్ నగర్, డిసెంబర్ 13, తెలంగాణాలో భూదాన్ భూముల కేసు కొత్త మలుపు తిరుగుతోందా? స్కామ్ వెనుక అప్పటి బీఆర్ఎస్ నేతలున్నారా? మరో నలుగురికి ఈడీ ఎందుకు నోటీసులు ఇచ్చింది? బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి సంబంధమేంటి? ఇలా రకరకాల ప్రశ్నలు బీఆర్ఎస్ శ్రేణులను వెంటాడుతున్నాయి.తెలంగాణ భూదాన్ భూముల కేసులో తీగ లాగితే డొంక కదులుతోంది. ఈ స్కామ్‌లో అప్పటి కలెక్టర్ ఐఏఎస్ అమోయ్‌కుమార్ విచారించింది ఈడీ. ఆయన నుంచి విచారణ మొదలుపెట్టిన ఈడీ, దిగువస్థాయి అధికారులు ఆర్డీఓ, తహశీల్దార్ ఇలా అందర్నీ పిలిచి విచారణ చేపట్టింది. వారి నుంచి కీలక సమాచారం తీసుకుంది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్.వివరాలన్నీ క్రోడీకరించిన తర్వాత తాజాగా మరో నలుగురికి నోటీసులు జారీ చేసింది. వారిలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డితోపాటు మరో ఇద్దరు బిల్డర్లు ఉన్నారు. వారిలో వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డికి సైతం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు హాజరుకావాలని అందులో ప్రస్తావించింది.ఆమోద డెవలపర్స్ కు చెందిన సూర్య తేజతో పాటు కేఎస్ఆర్ మైన్స్‌కు చెందిన సిద్ధారెడ్డి ఇందులో లాభ పడినట్లు గుర్తించింది ఈడీ. ఈ వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వీరి నుంచి సమాచారం తీసుకున్న తర్వాత మరికొందర్ని విచారణకు పిలిచే అవకాశమున్నట్లు వార్తలొస్తున్నాయి.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలో 50 ఎకరాల భూదాన్ భూమి అన్యాక్రాంతం కావడంపై విచారణ చేస్తోంది ఈడీ. సర్వే నెంబర్ 181, 182 లోని 100 ఎకరాల భూమిపై కొంతకాలంగా వివాదం నలుగుతోంది. అందులో 50 ఎకరాలు భూమిని భూదాన్ బోర్డుకు చెందినదిగా వాదిస్తోంది సంబంధిత బోర్డు.కాల క్రమేణా ఆ భూములు చేతులు మారుతూ వచ్చింది. చివరకు 2021లో హజీఖాన్ వారసురాలిని తానేనంటూ ఖాదురున్నీసా అనే మహిళ దరఖాస్తు చేసుకోవడం, ఆమెపై భూములు రిజిస్ట్రేషన్ జరిగి పోవడం చకచకా జరిగిపోయింది. దీనివెనుక అప్పటి కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్, ఆర్ఐలు స్థాయి అధికారులంతా ఆమెకు అనుకూలంగా పని చేసినట్టు ఈడీ గుర్తించింది.అనేక మలుపులు తిరిగిన ఈ ల్యాండ్ వ్యవహారం చివరకు న్యాయస్థానం వరకు చేరింది. కోర్టు ఆదేశాలతో కేసు నమోదు అయ్యింది. దీని ద్వారా ఎవరెవరు లబ్ది పొందారు అనేదానిపై కూపీ లాగింది ఈడీ. ఆయా భూములు రియల్ ఎస్టేట్ కంపెనీల చేతికి వెళ్లినట్టు తేలింది.ఇందుకు భారీగా ఆర్థిక లావాదేవీలు జరగడంతో ఈడీ రంగంలోకి దిగేసింది. కలెక్టర్ మొదలు దిగువ స్థాయి అధికారులను పిలిచి విచారించిన విషయం తెల్సిందే. మాజీ ఎమ్మెల్యే జనార్ధన్‌రెడ్డితోపాటు రియల్‌ఎస్టేట్ బిల్డర్లను విచారిస్తే ఇంకెన్ని విషయాలు బయటపడతాయో? దీని వెనుక అసలు సూత్రధారులు బయటపడతారా, లేదా అనేది చూడాలి.

# ఆగని అతుల్ ఆత్మహత్య కేసు లొల్లి..
# దేశవ్యాప్తంగా ట్రెండ్ అవుతున్న మెన్ టూ

లక్నో, డిసెంబర్ 13, దేశవ్యాప్తంగా విడాకులు తీసుకుంటున్న జంటల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. అయితే, వీరిలో కొన్ని జంటలు ఇద్దరి మధ్య పూర్తి అవగాహనతో, ఒకరినొకరు గౌరవించుకుంటూ విడాకుల ప్రక్రియను పూర్తిచేసుకుంటున్నాయి. కానీ, కొన్ని జంటల మధ్య ఈ వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీస్తుంది. ముఖ్యంగా ఘర్షణ వాతావరణంలో పురుషుల నుండి విడిపోయిన మహిళలకు వరకట్న వేధింపుల చట్టం ఆయుధంగా మారుతుందా.. ఈ చట్టం ఎక్కువ శాతం దుర్వినియోగం అవుతోందా? అనే వాదన తెరపైకి వస్తుంది. ఈ క్రమంలో తాజాగా బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అతుల్ సుభాష్ ఉదంతంపై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతుంది. తన ఆత్మహత్యకు ముందు అతుల్ 23 పేజీల సూసైడ్ నోట్ తో పాటు ఓ వీడియోను విడుదల చేశాడు. అందులో అతను ఆత్మహత్యకు గల కారణాలను వెల్లడించాడు. ఈ ఉదంతం ప్రస్తుతం సోషల్ మీడియాలో పెను సంచలనం సృష్టిస్తుంది. మెన్ టూ అనే హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.యూపీకి చెందిన అతుల్ సుభాష్ సాఫ్ట్ వేర్ ఉద్యోగి. ఓ ఐటీ కంపెనీలో డైరెక్టర్ గా పనిచేస్తూ మారతహళ్లిలోని మంజునాథ లేఅవుట్లో ఉంటున్నాడు. అతనికి నిఖితా సింఘానియాతో పెళ్లైంది. నాలుగేళ్ల కుమార్తె ఉంది. అతుల్ తో గొడవపడి కొంతకాలం క్రితం తన భార్య యూపీలోని తన పుట్టింటికి వెళ్లింది. ఆ తరువాత భర్తపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో వారిద్దరి వివాదం తీవ్రమైంది. తన అత్త కట్నం కోసం వేధించినట్లు, నా భర్త మద్యం తాగి వచ్చి నన్ను కొట్టేవాడని, నన్ను పశువులా చూసేవాడని, నన్ను బెదిరించి జీతం మొత్తం తన ఖాతాలోకి బదలాయించుకునేవాడని తన ఫిర్యాదులో పేర్కొంది. మొత్తం తన భర్తపై తొమ్మిది కేసులు నమోదయ్యాయి. అయితే, అతుల్ తన సూసైడ్ లేఖలో ఇలా వ్రాశాడు.. “నాపై వచ్చిన వచ్చిన ఆరోపణలు చాలా హాస్యాస్పదంగా ఉంది. నేను నా భార్య నికితా సింఘానియా, ఆమె కుటుంబం నుంచి రూ. 10లక్షల కట్నం డిమాండ్ చేశానట.. నా భార్య ఇంటి నుంచి వెళ్లినప్పుడు నా సంపాదన ఏడాదికి రూ. 40లక్షలు అని, తరువాత ఏడాదికి రూ.80లక్షలు సంపాదిస్తున్నానని చెప్పింది. రూ. 80లక్షలు సంపాదించే వ్యక్తి రూ. 10లక్షలు డిమాండ్ చేసి భార్యాపిల్లలను వదిలేస్తారా” అంటూ అతుల్ ప్రశ్నించాడు.అతుల్ తన లేఖలో న్యాయస్థానంపైనా ఆరోపణలు చేశాడు. భరణం ఇవ్వలేకపోతే చచ్చిపోవచ్చు అని న్యాయస్థానంలో జడ్జి ఎదుటే భార్య అతడిని అనడం, దానికి న్యాయమూర్తి నవ్వడంతో సుభాష్ ను తీవ్రగా బాధించింది.

తనను వేధించిన వారిని శిక్షించే వరకు తన ఎముకలను దహనం చేయొద్దని అతుల్ లేఖలో డిమాండ్ చేశాడు. అవినీతికి పాల్పడిన న్యాయమూర్తి, నా భార్య, ఇతర వేధింపులు దోషులు కాదని కోర్టు నిర్ణయిస్తే, తన బూడిదను కోర్టు వెలుపల ఒక గాడిలో వేయాలని అతుల్ తెలిపాడు. ఇలా వేధించే వారికి కోర్టు సుదీర్ఘకాలం శిక్షలు వేయాలని, తన భార్య లాంటి వాళ్లను జైలుకు పంపకపోతే ఇలాంటి వాళ్లకు ధైర్యం పెరిగి భవిష్యత్తులో సమాజంలోని ఇతరులపై మరిన్ని తప్పుడు కేసులు పెడతారని అతుల్ తనలేఖలో ప్రస్తావించాడు. తాజాగా అతుల్ బంధువు ఓ మీడియా ఛానెల్ తో మాట్లాడుతూ.. నా సోదరుడికి న్యాయం జరగాలని నేను కోరుకుంటున్నా.. పురుషులకు కూడా ఈ దేశంలోని చట్ట ప్రక్రియ నుంచి న్యాయం అందాలి. న్యాయమూర్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవినీతి కొనసాగితే ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుంది. మెల్లగా న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోంది. తాము ఏటీఎం యంత్రాల వలే మారిపోతామనే భావనతో పెళ్లిళ్లు అంటేనే పురుషులు భయపడే పరిస్థితి దారితీస్తుందని వ్యాఖ్యానించాడు అతుల్ సుభాష్ ఆత్మహత్య కేసుపై చర్చ జరుగుతున్న వేళ “భరణం మంజూరులో పరిగణలోకి తీసుకోవాల్సిన కీలకమైన ఎనిమిది పాయింట్ల ఫార్ములా’ను సుప్రీంకోర్టు ప్రకటించింది. ఓ కేసు విచారణలో జస్టిస్ విక్రమ్, జస్టిస్ ప్రసన్న బి వరాల ధర్మాసనం వీటిని వెల్లడించింది. ఇరు పక్షాల ఆర్థిక, సామాజిక హోదాలను పరిగణలోకి తీసుకోవాలని, భార్యాబిడ్డల అవసరాలు, ఇరుపక్షాల విద్యార్హతలు, ఉద్యోగ హోదాలు, కేసు వేసిన వ్యక్తి సొంత సంపాదన, ఆస్తులు, వివాహ బంధంలో ఉన్న వేళ ఆ మహిళ అనుభవించిన జీవన ప్రమాణాలు, కుటుంబ బాధ్యతలకోసం వదులుకొన్న ఉపాధి అవకాశాలు, భర్త ఆర్థిక సామర్థ్యం, సంపాదన, నిర్వహణ ఖర్చులు, అప్పులను పరిగణలోకి తీసుకోవాలని ఇతర కోర్టులకు అత్యున్నత న్యాయస్థానం సూచించింది. అయితే, తాజాగా న్యాయస్థానం సూచనలతో వరకట్నం వేధింపుల చట్టం కింద పురుషులకు ఎంత మేరకు ఉపశమనం లభిస్తుందనే అంశంపైనా చర్చ జరుగుతుంది.

## రాజేంద్రనగర్ లో అగ్ని ప్రమాదం

హైదరాబాద్‌రాజేంద్రనగర్ లో కిషన్ బాగ్ రోడ్డు సమీపంలో విద్యుత్ ట్రాన్స్ ఫారం పేలి అగ్ని ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగి సమీపంలో ఉన్న పండ్ల బండ్లకు అంటుకున్నాయి. ఒక్కసారిగా పేలిన శబ్దం రావడం తో స్థానికులు ఇండ్లలో నుండి బయటకు పరుగులు తీసారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు.

# పొంచి ఉన్న పొరుగు ముప్పు

బంగ్లాదేశ్ నిజ స్వరూపం ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. తూర్పు పాకిస్తాన్ పేరును సార్థకం చేసుకోవాలని అనుకుంటుంది. యూనస్‌ని రబ్బర్ స్టాంప్ చేసి పాకిస్తాన్, బంగ్లాదేశ్ ఆర్మీ, గేమ్ అడుతున్నట్లు కనిపిస్తుంది. పాకిస్తానీయులు బంగ్లాదేశ్ వెళ్లడానికి సెక్యూరిటీ క్లియరెన్స్ ఎత్తేశారు. బంగ్లా పాకిస్తాన్‌కు దగ్గరౌతుందనడానికి ఇది పెద్ద నిదర్శనంగా కనిపిస్తోంది. ఇండియా సహకారంతో స్వతంత్ర దేశంగా అవతరించిన బంగ్లాదేశ్, భారత్‌కే ముప్పుగా మారుతుందనే సందేహం వస్తోంది. బంగ్లాదేశ్‌లో మధ్యంతర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చూస్తుంటే.. భారత వ్యతిరేక పాకిస్తాన్‌కు మరింత దగ్గరవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయ్. విద్యార్థి ఉద్యమంతో మొదలైన బంగ్లాదేశ్ ఉద్రిక్తత.. తర్వాత, భారత వ్యతిరేక ఉద్యమంగా మార్పు చెందడం చాలా అనుమానాలను రేపింది.బంగ్లాదేశ్ మిలటరీ కనుసన్నల్లో ఏర్పాటైన యూనస్ మధ్యంతర ప్రభుత్వం దీనికి మరింత ఆజ్యం పోసింది. నోబుల్ శాంతి బహుమతి పొందిన ముహమ్మద్ యూనస్.. తన దేశాన్ని తీవ్రమైన అశాంతి దిశగా నడిపే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా, యూనస్‌కి అధికారం వచ్చిన తర్వాత ఉగ్రవాదుల్ని పెంచి పోషించే పాకిస్తాన్‌కు బంగ్లాదేశ్ మరింత దగ్గరయ్యింది. పాకిస్తాన్ నాయకులతో పెరిగిన సంప్రదింపుల నుండీ పాక్‌తో చేసుకుంటున్న మిలటరీ ఒప్పందాల వరకూ చాలా అంశాల్లో పాక్-బంగ్లాదేశ్‌ల మధ్య బంధం బలపడుతూ ఉంది. బంగ్లాదేశ్ పాకిస్తాన్ నుండి భారీ సంఖ్యలో ఆయుధాలను కొనుగోలు చేసింది. దీని తర్వాత, కొన్ని రోజుల క్రితమే, బంగ్లాదేశ్- భారత్ సరిహద్దుల్లో అత్యంత బలమైన వార్ డ్రోన్లను మొహరించింది. నిఘా కోసం మాత్రమే పెట్టామంటూ బొంకింది కూడా. ఇక, తాజాగా, మిలటరీ ఆదేశాలతో నడుస్తున్న యూనస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో పాకిస్తానీయులు బంగ్లాదేశ్ రావాలంటే సెక్యూరిటీ క్లియరెన్స్ తప్పనిసరిగా ఉండేది. అలాంటిది, ఇప్పుడు ఆ క్లియరెన్స్ ఏమీ లేకుండానే వీసాలకు అనుమతి ఇచ్చేశారు పాక్ ఉగ్రవాదులు కూడా స్వేచ్ఛగా బంగ్లాదేశ్‌లోకి అడుగుపెట్టడానికి ఎంట్రీ మరింత సులువుగా మార్చారు. బంగ్లాదేశ్ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని సెక్యూరిటీ సర్వీసెస్ విభాగం.. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ఈ మేరకు సమాచారం ఇచ్చినట్లు ఆ దేశ స్థానిక మీడియా చెప్పింది. అయితే, ప్రభుత్వం నిర్ణయంపై అక్కడ నుండి ఎలాంటి కామెంట్లూ రాలేదు. గతంలో, తమ దేశంలోకి ఉగ్రవాదుల్ని రాకుండా అరికట్టడానికి చేసిన చట్టాన్ని ఇప్పుడు ఎందుకు ఎత్తేశారనే దానిపై ఎలాంటి విశ్లేషణా లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది.2019 నుండి.. పాకిస్తాన్ పౌరులు బంగ్లాదేశ్ వీసా పొందాలంటే బంగ్లా సెక్యూరిటీ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ నుండి “నో అబ్జెక్షన్” సర్టిఫికేట్ పొందాలి. ఆ సమయంలో పాకిస్తాన్-బంగ్లాదేశ్ మధ్య కొనసాగుతున్న రాజకీయ, దౌత్యపరమైన ఉద్రిక్తతల మధ్య భద్రతా ప్రోటోకాల్స్‌లో భాగంగా ఈ విధానం ప్రవేశపెట్టారు. అయితే, మహ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పాకిస్తాన్-బంగ్లాదేశ్ సంబంధాలను మెరుగుపరచడంలో భాగంగా ఈ విధానాన్ని రద్దు చేశారు. ఇకపై, సెక్యూరిటీ క్లియరెన్స్ అవసరం లేదంటూ నిర్ణయం తీసుకున్నారు. నవంబర్‌లో కరాచీ నుండి చిట్టగాంగ్‌కు నేరుగా కార్గో నౌకల తరలింపును బంగ్లాదేశ్ ప్రభుత్వం అనుమతించిన ఒక నెల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది.డిసెంబర్ 3న, బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ మరూఫ్, బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ అధినేత బేగం ఖలీదా జియాను తన ఇంటిలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం ఈ ప్రకటన రావడం చర్చకు దారి తీసింది. దేశ భద్రతకు అవసరమైన ఈ చర్యను మాఫీ చేయడంపై చాలా మంది విమర్శలు కూడా చేస్తున్నారు. ఖలీదా జియా బంగ్లాదేశ్ ప్రభుత్వంలో ఎలాంటి అధికారిక హోదాలో లేకపోయినప్పటికీ.. ఆమే సలహా మేరకే ఇది జరిగినట్లు కొందరు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో.. బంగ్లా ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్-ఉజ్-జమాన్ కనుసన్నల్లో గవర్నమెంట్ చీఫ్ సలహాదారుగా ఉన్న యూనస్ రబ్బర్ స్టాంప్‌లా వ్యవహరిస్తున్నారనే కామెంట్లు వస్తున్నాయి.ప్రస్తుతం, బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో ఉగ్రవాదులు, ఛాందసవాదులను అనుమతించే “ఫాసిస్ట్ పాలన” నడుస్తుందని ఆరోపించారు. డిసెంబర్ 8న లండన్‌లో విదేశీ అవామీ లీగ్ మద్దతుదారుల సమావేశానికి వర్చువల్‌గా చేసిన ప్రసంగంలో హసీనా ఈ వ్యాఖ్యలు చేశారు. తన ప్రభుత్వాన్ని కూలదోసిన జూలై-ఆగస్టు అల్లర్ల వెనక యూనస్ “మాస్టర్ మైండ్” ఉందని కూడా ఆమె ఆరోపించారు.ఆగస్టు 5 నుండి, మైనార్టీలు, హిందువులు, క్రైస్తవులు, బౌద్ధుల ప్రార్థనా స్థలాలపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయనీ.. యూనస్ పాలనలో జమాత్, ఉగ్రవాదులు స్వేచ్ఛగా తిరుగుతున్నారంటూ విమర్శించారు. కాల్పులు, హత్యలకు పాల్పిడిన ఉగ్రవాదులు, నేరస్థులకు యూనస్ ప్రభుత్వం క్షమాభిక్ష కల్పిస్తోందని హసీనా ఆరోపించారు. హసీనా విడుదల చేసిన 37 నిమిషాల ఆడియో రికార్డింగ్‌ను బంగ్లాదేశ్ స్టూడెంట్స్ లీగ్, బంగ్లాదేశ్ అవామీ లీగ్ ఫేస్‌బుక్ పేజీలో షేర్ చేశారు.అయితే, ఈ కీలక పరిణామాల మధ్య తాజాగా భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ డిసెంబర్ 9న ఢాకా పర్యటించారు. అక్కడ, యూనస్‌తో సమావేశమైన మిస్రీ? బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీల భద్రతపై ఆందోళనను తెలియజేశారు. “సాంస్కృతిక, మత, దౌత్యపరమైన ఆస్తులపై దాడులు చేయడం విచారకరమని” మిస్రీ, యూనస్‌కు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే, ఇటీవల, దేశ ద్రోహం కేసులో బంగ్లా పోలీసులు అరెస్ట్ చేసిన ఇస్కాన్ గురువు చిన్మోయ్ కృష్ణ దాస్ కేసును వాదించే న్యాయవాదిని కూడా కేసును వాదించకుండా నిరోధించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.దేశం చట్టపరమైన హక్కులను ఉల్లంఘిస్తుందని ఆరోపిస్తున్నారు. ఇక, బంగ్లాదేశ్‌లో ప్రస్తుతమున్న పరిస్థితిపై యూరోపియన్ యూనియన్ కూడా స్పందించింది. యూనస్ నేతృత్వంలో నడుస్తున్న ప్రభుత్వం చట్టపరమైన పాలనకు ప్రాధాన్యతనివ్వాలని, విధి విధానాలను గౌరవించాలని, దేశ పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడాలని కోరింది. బంగ్లాదేశ్‌లో మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలపై తీవ్రంగా స్పందించింది. ఏది ఏమైనప్పటికీ? భారతదేశానికి వ్యతిరేకిగా.. చైనాకు అనుకూలంగా ఉన్న బంగ్లా ఆర్మీ చీఫ్, జనరల్ వాకర్-ఉజ్-జమాన్ ఆదేశాలమేరకే మహ్మద్ యూనస్ ప్రభుత్వం నడుస్తుందనే వాదన గట్టిగా ఉంది. అందుకే, భారత్‌కు వ్యతిరేకంగా బంగ్లాదేశ్, పాకిస్తాన్‌కు దగ్గరౌతుందని నిపుణులు కూడా భావిస్తున్నారు.

# ఎయిర్ పోర్టులలో కాఫీ, సమోసా ఏటీఎంలు

ముంబై, డిసెంబర్ 13, (న్యూస్ పల్స్) విమాన ప్రయాణీకులకు మోడీ సర్కార్ భారీ కానుక ఇవ్వనుంది. ఎయిర్‌పోర్టులో విమాన ప్రయాణికులకు తక్కువ ధరకే ఆహారం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుంది. ప్రయాణికుల బడ్జెట్‌కు తగ్గట్టుగా స్నాక్స్, టీ, కాఫీ, నీరు విమానాశ్రయంలో అందుబాటులో ఉంటాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వర్గాల నుండి అందిన సమాచారం ప్రకారం.. విమానాశ్రయంలో ‘కియోస్క్’లను ప్రారంభించేందుకు మోదీ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పుడు ప్రయాణికులు దేశంలోని విమానాశ్రయాల్లో టీ, సమోసా, అల్పాహారం, ఇతర ఆహార పదార్థాలను తక్కువ ధరలకు పొందగలుగుతారు. విమానాశ్రయాలలో ఆహారం, పానీయాల ధరలు సాధారణంగా చాలా ఎక్కువగా ఉంటాయి.. అయితే ప్రభుత్వం ఇప్పుడు దానిని అందుబాటులోకి తీసుకురావడానికి కొత్త పథకాన్ని రూపొందించింది. ఈ పథకం కింద ప్రయాణీకులకు 60-70 శాతం తక్కువ ధరలకు ఆహారం, పానీయాలు లభిస్తాయి. దీని లక్ష్యం ప్రయాణీకులకు ఖరీదైన ఆహారం నుండి ఉపశమనం కలిగించడమని ప్రభుత్వ ప్రతినిధులు చెబుతున్నారు.ఎకానమీ జోన్ పరిధిలోని విమానాశ్రయాలలో తక్కువ రేట్లకు టీ, నీరు, అల్పాహారం, సమోసా, ఇతర ఆహార పదార్థాలను పొందుతారు. ఉదాహరణకు, ప్రస్తుతం విమానాశ్రయాల్లో టీ ధర రూ.125 నుంచి రూ.200 వరకు ఉండగా, ఎకానమీ జోన్‌లో అదే టీ రూ.50 నుంచి 60కి మాత్రమే అందుబాటులో ఉంటుంది. అదేవిధంగా సమోసాలు, బిస్కెట్లు, ఇతర చిరుతిళ్లు కూడా 60-70 శాతం తక్కువ ధరకే లభిస్తాయి.ఈ పథకం కింద విమానాశ్రయంలో కౌంటర్ సిస్టమ్ ఉంటుంది. ఇక్కడ ప్రయాణికులు తమకు ఇష్టమైన వస్తువులను స్వయంగా ఎంచుకోవచ్చు. అయితే, విమానాశ్రయంలో సీటింగ్ ఏర్పాటు ఉండదు, అంటే ప్రయాణీకులు ఇక్కడ నుండి కొనుగోలు చేసిన వస్తువులను ప్యాక్ చేసి “ఆన్ ది గో” తీసుకోవచ్చు.

దీనర్థం ప్రయాణీకులు త్వరగా ఆహారాన్ని పట్టుకుని, ఆపై వారి ప్రయాణాన్ని కొనసాగించవచ్చు. ఎయిర్‌పోర్ట్ క్యాటరింగ్ ఖరీదైన ఖర్చులను తగ్గించడం, ప్రయాణీకులకు డబ్బులను ఆదా చేయడం లక్ష్యంగా ఈ ఏర్పాటు చేయబడింది. విమానాశ్రయంలో ఆహారం చాలా ఖరీదైనదని.. ఇది తమ జేబులకు భారంగా ఉందని చాలా మంది ప్రయాణికులు వాపోతున్నారు.విమానాశ్రయాల్లో ఎకానమీ జోన్‌లను ముందుగా కొత్తగా నిర్మించే విమానాశ్రయాల్లో ప్రారంభించనున్నారు. ఈ ఎయిర్‌పోర్ట్‌లు ఈ రకమైన కౌంటర్ సిస్టమ్‌కు తగినంత స్థలం ఉండే విధంగా రూపొందించబడతాయి. దీని తరువాత, పాత విమానాశ్రయాలలో కూడా ఎకానమీ జోన్‌లకు అనువైన స్థలాలను గుర్తించి, దానిని అమలు చేస్తారు. ఈ పథకం ముందుగా అధిక సంఖ్యలో ప్రయాణికులు ఉన్న పెద్ద విమానాశ్రయాలలో అమలు చేయబడుతుంది. తరువాత, చిన్న మరియు మధ్యస్థ విమానాశ్రయాలలో కూడా ఎకానమీ జోన్లు ఏర్పాటు చేయబడతాయి. చిన్న విమానాశ్రయాలలో 6-8 దుకాణాలు, ప్రతి గంటకు కనీసం 200 మంది ప్రయాణీకులకు సేవలందించే సామర్థ్యం ఉండేలా ప్రణాళిక చేయబడింది.ప్రస్తుతం విమానాశ్రయాలలో చాలా ఆహార పదార్థాలు చాలా ఖరీదైనవి. ఉదాహరణకు, బయట రూ. 10కి లభించే సాధారణ సమోసా విమానాశ్రయంలో రూ. 100 వరకు ఉంటుంది. ఇతర స్నాక్స్, పానీయాల విషయంలో కూడా ఇదే పరిస్థితి. దీంతో ఎయిర్‌పోర్టులో సామాన్యులు భోజనాలు, పానీయాలు ఆస్వాదించలేకపోతున్నారు. కానీ ఎకానమీ జోన్‌ను ప్రవేశపెట్టడంతో ప్రయాణీకులు ఇప్పుడు ఈ వస్తువులను చాలా తక్కువ ధరలకు పొందుతారు.ప్రయాణీకుల అనుభవాన్ని మెరుగుపరచడం, వారికి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ చొరవ తీసుకోబడింది. విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు పలు దఫాలుగా సమావేశాల అనంతరం ఈ ప్రణాళికకు సంబంధించిన పనులను ప్రారంభించారు. దీని కింద, విమానాశ్రయాలలో ఆహారం ,పానీయాలు చౌకగా, అందుబాటులో ఉంటాయి, తద్వారా ఎక్కువ మంది ప్రజలు విమానాశ్రయంలో వారి ప్రయాణంలో హాయిగా తినవచ్చు త్రాగవచ్చు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (౦౦౨), ఫుడ్ అవుట్‌లెట్‌లు, విమానాశ్రయానికి సేవలందిస్తున్న కొత్త ఏజెన్సీల సహకారంతో ఈ పథకం అమలు చేయబడుతుంది. ఈ పథకం ప్రధాన లక్ష్యం ప్రయాణికులకు తక్కువ ధరలకు తాజా ఆహారాన్ని అందించడం, తద్వారా వారి ప్రయాణంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయడం.

ఈ పథకం అతి త్వరలో అమలులోకి రావచ్చు. ముందుగా కొత్త విమానాశ్రయాల్లో దీనిని పరీక్షించనున్నారు. దీని తరువాత, ఇతర పాత విమానాశ్రయాలలో కూడా ఎకానమీ జోన్ల కోసం స్థలం ఎంపిక చేయబడుతుంది. ఈ ప్రక్రియ తర్వాత, విమానాశ్రయంలో సరసమైన, సౌకర్యవంతమైన క్యాటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయబడుతుంది. ఎకానమీ జోన్‌ను ప్రవేశపెట్టడంతో, ప్రయాణీకులు ఇప్పుడు చౌకైన, నాణ్యమైన ఆహారం పొందుతారు. విమానాశ్రయాలలో ఖరీదైన ఆహార భారం నుండి బయటపడటం ద్వారా, ప్రయాణీకులు తమ ప్రయాణ అనుభవాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చుకోగలుగుతారు. ఈ పథకం ప్రయాణీకులకు ఉపశమనం కలిగించడమే కాకుండా విమానాశ్రయాల వ్యాపారంలో కొత్త మార్పును తీసుకురాగలదు.

# కాలం చెల్లిన వాహానాలపై దృష్టి

న్యూఢిల్లీ, డిసెంబర్ 13,వస్తువుకైనా.., వాహనానికైనా.., చివరికి మనిషికైనా ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది కదా.. సరే మనిషిని పక్కన పెడితే వాహనాల ఎక్స్‌పైరీ డేట్ ఎప్పుడో ఎందుకో తెలుసా.. ఆ తర్వాత కూడా వాడితే ఏమవుతుందో తెలిస్తే వెంటనే వాటిని విడిచిపెడతారు. అయితే గతంలో అయితే అలానే జరిగేది. కానీ ఇప్పుడు అలా కాదు. వీటిని తిరిగి ఇచ్చి మరో బైక్ పై రాయితీలను పొందవచ్చు. కాలం చెల్లిన వాహనాలపై ఆర్టీఏ స్పెషల్ ఫోకస్ పెట్టింది. షోరూం నుంచి బయటకు వచ్చిన తర్వాత 15 ఏండ్లు పూర్తయిన వాహనాలను కాలం చెల్లిన వాహనాలుగా పరిగణిస్తారు. వీటిని స్వచ్ఛందంగా స్క్రాపింగ్ చేసుకుంటే రాయితీలు వస్తాయి. ఈ విషయంపై ఇటీవల అధికారులు ఆర్టీఏ కార్యాలయాలతో పాటు ప్రధాన కూడళ్లలో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. కాలం చెల్లిన వాహనాలపై ఆర్టీఏ ప్రత్యేక దృష్టి పెట్టింది. 15 ఏండ్లు నిండిన వాటిని స్వచ్ఛందంగా స్క్రాపింగ్ చేసుకుంటే రాయితీలు పొందచ్చనని ఆర్టీఏ కార్యాలయాల్లో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్ లాంటి మహా నగరంలో ఎక్స్ పైరీ వెహికిల్స్ వేలాదిగా ఉన్నాయని గణాంకాలు చెప్తున్నారు. ఇవన్నీ రోడ్లపై చక్కర్లు కొడుతూ పొల్యూషన్ పెంచుతున్నాయి.కాలం చెల్లిన వాహనాలు రోడ్లపైకి రావడం వల్ల చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వీటితో ముఖ్యంగా పర్యావరణం కలుషితం అవుతుంది. కాలుష్యం పెరుగుతుంది. 15 ఏళ్ల వాహనం అంటే ఇంజిన్ మొత్తం మరమ్మతుకు గురవుతుంది. ఈ విధంగా ఇంజిన్ నుంచి పొగలు వచ్చి వాయు కాలుష్యం ఏర్పడుతుంది. ఇక అధిక శబ్దం చేస్తుంది కాబట్టి శబ్ద కాలుష్యం కూడా ఉంటుంది. ఆ తర్వాత బ్రేకులు పరిగా పడక తోటి వాహదారులు, బాటసారులను కూడా ఢీ కొనే ప్రమాదం ఉంటు?ంది. కాబట్టి కాలం చెల్లిన వాహనాన్ని స్క్రాప్ కు పంపించాలని అధికారులు ఆదేశిస్తూనే ఉన్నారు.కాలం చెల్లిన వాహనాల విషయంలో అధికారులు తనిఖీల్లో కొన్ని పట్టుబడుతున్నాయి. ఇందులో చాలా వరకు స్కూల్ బస్ లు, కార్లు, బైకులు ఉంటుంటున్నాయి. గడువు ముగిసినా ఇంకా ఇవి రోడ్లపై కనిపిస్తూనే ఉన్నాయి. అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీలు నిర్వహిస్తూ పట్టుకుంటూ ఫైన్లు వేస్తున్నారు. స్క్రాపింగ్ ఉపయోగాలను కూడా వివరిస్తున్నారు. ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించిన వాహనాలు 20 ఏండ్ల లోపు స్క్రాప్ చేస్తే.. ఏటా పన్నుపై 10 శాతం రాయితీ కలుగుతుంది. సొంత వాహనం 15 ఏండ్ల తర్వాత స్వచ్ఛందంగా స్క్రాప్ కు వస్తే సర్టిఫికెట్ ఆఫ్ డిపాజిట్ వర్తిస్తుంది. దీనిలో భాగంగా రెండేళ్లలోపు అదే విలువ గల వాహనం కొంటే మోటార్ వెహికిల్ (ఎంవీ) ట్యాక్స్‌లో మినహాయింపు వస్తుంది. ఈ అంశాలపై వాహనదారులకు విరివిగా అవగాహన కల్పిస్తున్నారు.

# భారీగా పెరుగుతున్న మస్క్ ఆదాయం



న్యూయార్క్, డిసెంబర్ 14, (న్యూస్ పల్స్) ఎలోన్ మస్క్ 400 బిలియన్ డాలర్ల మొత్తం సంపదను కలిగి ఉన్నటువంటి ప్రపంచంలోని మొదటి వ్యక్తిగా నిలిచాడు. ఇప్పటి వరకు ఎవరూ ఇలాంటి చరిత్ర సృష్టించలేదు. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. స్పేస్ ఎక్స్ వ్యాపార విక్రయాల కారణంగా.. ఎలాన్ మస్క్ నికర విలువలో 50 బిలియన్ డాలర్లు అనూహ్యంగా పెరిగాయి. తన కంపెనీ టెస్లా షేర్లలో భారీ పెరుగుదల తర్వాత మస్క్ సంపద ఊహించని విధంగా పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఎలోన్ మస్క్ నికర విలువ బుధవారం ఒక్క రోజే 62 బిలియన్ డాలర్లు పెరిగింది. మొత్తం నికర విలువ 447 బిలియన్ డాలర్లకు చేరుకుంది. విశేషమేమిటంటే, డొనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత ఎలోన్ మస్క్ నికర విలువలో 183 బిలియన్ డాలర్లు పెరిగాయి. మరోవైపు, టెస్లా షేర్లు కూడా మంచి పెరుగుదలను చవిచూశాయి. డిసెంబర్ 4 నుండి టెస్లా షేర్లు 72 శాతానికి పైగా పెరిగాయి. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం స్పేస్ ఎక్స్, దాని పెట్టుబడిదారులు కంపెనీ ఉద్యోగులు, ఇతర వ్యక్తుల నుండి 1.25 బిలియన్ డాలర్ల విలువైన షేర్లను కొనుగోలు చేసేందుకు అంగీరించారు. ఈ డీల్ తర్వాత స్పేస్ ఎక్స్ విలువ 350 బిలియన్ డాలర్లుగా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ స్టార్టప్‌గా అవతరించింది. ఈ ఒప్పందం కారణంగా ఎలాన్ మస్క్ నికర విలువలో 50 బిలియన్ డాలర్లు పెరిగాయి. మరోవైపు టెస్లా షేర్లు పెరగడం వల్ల ఎలాన్ మస్క్ సంపద కూడా పెరిగి 12 బిలియన్ డాలర్లు లాభపడింది. ఎలోన్ మస్క్ ఒక్క రోజులో 62 బిలియన్ డాలర్ల లాభం ఆర్జించాడు. ఆ తర్వాత అతని మొత్తం నికర విలువ 447 బిలియన్ డాలర్లకు పెరిగిందిఅధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచిన తర్వాత ఎలాన్ మస్క్ సంపద పెరుగుదల మరింత పెరిగింది. నవంబర్ 5న ఎలోన్ మస్క్ నికర విలువ 264 బిలియన్ డాలర్లు. ఇప్పుడు అతని నికర విలువ 447 బిలియన్ డాలర్లు దాటింది. అంటే ఎలోన్ మస్క్ సంపద అతి తక్కువ సమయంలో 183 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రస్తుత సంవత్సరంలో 200 బిలియన్ డాలర్లకు పైగా పెరుగుదల కనిపించింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, జూలై 1, 2023 నాటికి, ఎలోన్ మస్క్ నికర విలువ 126 బిలియన్ డాలర్లు. ఇందులో సుమారు ఒకటిన్నర సంవత్సరాలలో 3.55 రెట్లు అంటే 255 శాతం పెరుగుదల కనిపించింది.మరోవైపు టెస్లా షేర్లలో మంచి పెరుగుదల ఉంది. బుధవారం ట్రేడింగ్ సెషన్‌లో, టెస్లా షేర్లు సుమారు 6 శాతం పెరిగాయి. జీవితకాల గరిష్ట స్థాయి 424.88డాలర్లకి చేరుకుంది. టెస్లా షేర్లు నవంబర్ 4 నుండి మంచి పెరుగుదలను చూస్తున్నాయి. నవంబర్ 4న కంపెనీ షేర్ల విలువ 242.84 డాలర్లు. ఇందులో ఇప్పటి వరకు 75 శాతం వరకు పెరుగుదల కనిపించింది. అమెరికా స్టాక్ మార్కెట్ ముగిసిన తర్వాత, టెస్లా షేర్లు 5.93 శాతం లాభంతో 424.77డాలర్ల వద్ద ముగిసింది.ఎలోన్ మస్క్ ఈ సంవత్సరం ముగిసేలోపు 500 బిలియన్ డాలర్లపై దృష్టి పెట్టాడు. అక్కడికి చేరుకోవడానికి, ఎలోన్ మస్క్‌కి 15 రోజుల కంటే ఎక్కువ సమయం ఉంది. ఎలోన్ మస్క్‌కి 53 బిలియన్ డాలర్లు మాత్రమే అవసరం. అంటే 500 బిలియన్ డాలర్ల మార్కును చేరుకోవాలంటే, ఎలోన్ మస్క్ సంపద ప్రతిరోజూ సగటున 2.76 బిలియన్ డాలర్లు పెరగాలి. నవంబర్ 5 నుండి ప్రతిరోజూ ఎలోన్ మస్క్ సంపదలో సగటున 5 బిలియన్ డాలర్ల పెరుగుదల ఉంది. మస్క్ సంపద సంవత్సరం చివరి నాటికి 500 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం- వెలంపల్లి

రైతులకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరంలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడానికి శాంతియుతంగా వెళ్లేందుకు సిద్ధమైన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి డిప్యూటీ మేయర్లు అవుతూ శైలజ రెడ్డి బెల్లం దుర్గ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావును,అసిఫ్ ను విజయవాడ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానం ఏదైతే ఉందో రైతులకు 20 వేల రూపాయలు ఇస్తామని ఇచ్చిన మాటను తప్పినటువంటి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తలపెట్టిన అటువంటి శాంతియుత కార్యక్రమాన్ని అక్రమంగా అడ్డుకోవడం సబబు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా కలెక్టర్ వినతి తప్పా అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ సూపర్ సిక్స్ అని ప్రజలకు ఒక క్రికెట్ సిక్స్ ఇచ్చిన కుటమి ప్రభుత్వానికి ప్రజలు రానున్న రోజులు సరైన రీతిలో బుద్ధి చెప్తారు అని అన్నారు.

### అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

### – మేయర్ భాగ్యలక్ష్మి ,మాజీ ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

విజయవాడ రైతులకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరంలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడానికి శాంతియుతంగా వెళ్లేందుకు సిద్ధమైన విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ,మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావును,అసిఫ్ ను విజయవాడ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నం.

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానం ఏదైతే ఉందో రైతులకు 20 వేల రూపాయలు ఇస్తామని ఇచ్చిన మాటను తప్పినటువంటి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తలపెట్టిన అటువంటి శాంతియుత కార్యక్రమాన్ని అక్రమంగా అడ్డుకోవడం సబబు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా కలెక్టర్ వినతి ఇవ్వడం తప్పా అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ సూపర్ సిక్స్ అని ప్రజలకు ఒక క్రికెట్ సిక్స్ ఇచ్చిన కుటమి ప్రభుత్వానికి ప్రజలు రానున్న రోజులు సరైన రీతిలో బుద్ధి చెప్తారు అని అన్నారు.

### రైతులకు అన్యాయం చేసిన వైకాపా నేతలు

కాకినాడ వైసీపీ పాలనలో కాకినాడ సెజ్, సీపోర్టను గన్ పెట్టి బెదిరించి లాక్కున్నారని, వాటాలుగా విభజించి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన బినామీలకు ధారాదత్తం చేసి రైతులకు అన్యాయం చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఆరోపించారు.. కాకినాడలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెజ్ కోసం సేకరించిన 2వేల ఎకరాల డీనోటిఫికేషన్ భూమిలో 14 ఎకరాల భూమిని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా కొనుగోలు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం రైతులకు ఏవిధంగా న్యాయం చేయనుందో తెలియజేసేందుకు వైసీపీ నేతలు దాడిశెట్టి రాజా, వంగాగీత,కురసాల కన్నబాబులకు తాను చాలెంజ్ చేసినా స్వీకరించలేదన్నారు. సీఎం చంద్రబాబు ఎప్పుడు రైతుల పక్షాన ఉంటారని, పరిహారం చెల్లించేందుకు త్వరలోనే కమిటీచేసి దోషులను శిక్షించి రైతులకు న్యాయం చేస్తామన్నారు..ఈమీడియా సమావేశంలో ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, ఎస్సీ జెడ్ రైతులు పాల్గొన్నారు...

# దేవినేని అవినాష్ అరెస్టు



విజయవాడ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తున్న ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ని పోలీసులు అరెస్ట్ చేసారు. అవినాష్ పోలీసుల తీరును తప్పుబట్టారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి చర్యలు తగవని ఆగ్రహం వ్యక్తం చేసారు. రైతులకు అండగా నిలవడం తప్ప అంటూ పోలీసులను నిలదీసారు. అవినాష్ తో పాటు మరికొంతమంది వైసీపీ నేతలు అరెస్ట్ అయ్యారు. ఎక్కడకు తీసుకు వెళ్తున్నారో కూడా పోలీసులు సమాధానం చెప్పలేదు.

## ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న అధికారులు



శ్రీకాకుళం పట్టణం సమీపంలో ఇసుక అక్రమ రవాణాను పోలీసులు, రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు. ట్రాక్టర్లతో ఇసుకను ఇసుక మాఫియా నాగావళి నది నుండి తరలించి హైవే సమీపంలో డంప్ చేస్తోంది. సీఎం కార్యాలయంకు ఫిర్యాదు అందడంతో యంత్రాంగం కదిలింది. ఇసుక లోడుతో ఉన్న 14 ట్రాక్టర్ లను తమ్మినాయుడు పేట వద్ద పోలీస్, రెవిన్యూ సిబ్బంది అడ్డుకున్నారు. ట్రాక్టర్లతో ఇసుక తరలింపు చేసుకోవచ్చంటూ రెవిన్యూ, పోలీసులతో ఇసుక రవాణాదారులు వాగ్వాదానికి దిగారు.

# తీరు మార్చుకోని కీచక టీచర్

వికారాబాద్ ఒకసారి పోక్స్ ఆక్ట్ కింద పోలీస్ కేసు అయినా జైల్ కు పోయినా ఆ కీచక టీచర్ తీరు మారలేదు. వికారాబాద్ జిల్లా ధారుర్ మండలం లోని స్టేషన్ దారుర్ ప్రభుత్వ పాఠశాల లో ఘటన ఇది. స్కూల్ క్లాస్ రూమ్ లో టీచర్ కొంతమంది విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తించడం శారీరకంగా మానసికంగా వేధించడంతో మండల ఎం ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి కు విద్యార్థినుల తల్లిదండ్రులు పిర్యాదు చేసారు. వెంటనే టీచర్ కిష్టయ్య పై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కూడా నవాబుపేట్ పోలీస్ స్టేషన్ లో కిష్టయ్య టీచర్ పై పోక్స్ ఆక్ట్ కింద కేసు నమోదు అయినట్లు సమాచారం.



# సాఫ్ట్ వేరు ఉద్యోగిని ఆత్మహత్య



హైదరాబాద్ ఆన్ లైన్ లో ఆర్డర్ చేసుకున్న విషం తాగి ఒక సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఆత్మహత్య చేసుకరుంది. మియాపూర్ లో భర్త వేధింపులు తట్టుకోలేక నాగలక్ష్మి ఆత్మహత్యచేసుకున్నట్లు సమాచారం. ఆమెకు ఐదు నెలల క్రితమే కాంట్రాక్టర్ మనోజ్ తో వివాహం అయింది. గత కొన్ని రోజులుగా ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆన్ లైన్ లో ఆర్డర్ చేసుకున్న విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లితండ్రులు భర్త పై పోలీసులకు ఫిర్యాదు చేసారు.

## జహీరాబాద్ సమీపంలో ఢిల్లీ పోలీసుల తనిఖీలు

సంగారెడ్డి తెలంగాణ- కర్ణాటక రాష్ట్ర సరిహద్దుల్లో ఢిల్లీ నార్కొటిక్ పోలీసులు తనిఖీలు జరిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సమీపంలోని కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న రవాణా శాఖ చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీలు జరిగాయి. విశాఖపట్నం పోర్టు నుంచి ముంబైకి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని అనుమానంతో పలు వాహనాలను తనిఖీలు చేసారు. హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న ఒక వాహనాన్ని నిలిపివేసి డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు.

# కేరళ, తమిళనాడు పరస్పర సహకారం



వైకోమ్ : వ్యక్తుల ఆత్మగౌరవం కోసం పెరియార్ నిలబడితే, రాష్ట్రాలు.. వారి ఆత్మగౌరవం కోసం నిలబడాలని కాలం కోరుతోంది. కాలం కోరుకునే విధంగా కేరళ, తమిళనాడులు పరస్పర సహకారాన్ని ముందుకు తీసుకుపోతాయనడంలో సందేహం లేదు అని ఆయన అన్నారు. పెరియార్ స్మారక పునరుద్ధరణలో కూడా అదే స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనిపిస్తుందని, రానున్న కాలంలో రెండు రాష్ట్రాలు మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. పెరియార్ అలియాస్ ఈవి రామస్వామి నాయక్కర్ భారతదేశమంతటా సంఘ సంస్కర్తలలో ముందంజలో ఉన్నారు. శ్రీ నారాయణుడిని కేరళీయులందరూ గురువుగా పిలుచుకున్నట్టే, ఈవీఆర్‌ని తమిళులందరూ గౌరవంగా పెరియార్ అని పిలుస్తారు. వైకోమ్ మహాదేవ దేవాలయం చుట్టుపక్కల ఉన్న మార్గాల్లో నడవడానికి అవార్ల హక్కు కోసం జరిగిన సత్యాగ్రహంలో పెరియార్ కీలకపాత్ర పోషించారు. పెరియార్, ఇతర నాయకులు ఉద్యమ స్వేచ్ఛను నిరాకరించడాన్ని మలయాళీలకే కాదు, దేశ ప్రజల సమస్యగా భావించారు. ఏప్రిల్ 13, 1924న పెరియార్ వైకోమ్ సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. దాంతో వైకోంలో జనసముద్రం పోటెత్తింది. ట్రావెన్‌కోర్ పరిపాలన సూచనల మేరకు అతన్ని అరెస్టు చేసి ఆరుకుట్టి జైలులో ఉంచారు. విషయం తెలిసిన వెంటనే భార్య నాగమ్మ వైకోంకు వచ్చింది. మహిళల భాగస్వామ్యంతో సత్యాగ్రహం ప్రాముఖ్యతపై పెద్దఎత్తున ప్రచారం చేశారు. స్త్రీల వివాహ వయస్సును పెంచడం, భర్తను ఎంపిక చేసుకునేందుకు, విడాకులు తీసుకోవడానికి అనుమతించడం వంటివి పెరియార్ జోక్యంతో సాధించిన చారిత్రాత్మక విజయాలు. పెరియార్ యొక్క అన్ని నిశ్చితార్థాలలో నాగమ్మ సమానంగా పాల్గొనేవారు. ఆరుకుట్టి జైలు నుంచి విడుదలైన పెరియార్ మళ్లీ సత్యాగ్రహంలో చురుకుగా పాల్గొనడంతో ప్రభుత్వం ఆయనను బహిష్కరించింది. పెరియార్ ట్రావెన్‌కోర్ పాలకుల ఆజ్ఞను ఉల్లంఘించడంతో ఆయనను మళ్లీ జైలులో పెట్టారు. ఆ తర్వాత రాజు వర్ధంతి సందర్భంగా పెరియార్ ఇతర సత్యాగ్రహులు విడుదలయ్యారు. ఈ విధంగా వైకోమ్ సత్యాగ్రహానికి పెరియార్ నిస్వార్థ నాయకత్వాన్ని అందించారని విజయన్ వివరించారు.

# సినిమా



## ఇది నా విక్టరీ కాదు..



ఇది నా విక్టరీ కాదు.. ఇండియా విక్టరీ: అల్లు అర్జున్'నాపై ఇంత ప్రేమ చూపిస్తున్న భారతీయులందరికీ నా కృతజ్ఞతలు. గ్లోబల్‌గా ఉన్న సినీ ప్రేమికులందరూ ఇండియా సినిమాను ఇంతగా ఆదరిస్తున్నందుకు వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఇది నా విక్టరీ కాదు. ఇండియా విక్టరీ' అని అల్లు అర్జున్ అన్నారు. అల్లుఅర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందిన 'పుష్ప2 : ది రూల్' చిత్రం ఈనెల 5వ తేదీ విడుదలైంది. కేవలం 6 రోజుల్లోనే వెయ్యి కోట్ల రూపాయలకు పైగా కలెక్ట్ చేసి, దేశ సినిమా చరిత్రలోనే సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ నేపథ్యంలో గురువారం 'థ్యాంక్యూ ఇండియా'ని ఢిల్లీలో మేకర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లుఅర్జున్ మాట్లాడుతూ, 'ఈ సినిమాను మరింత ప్రేమతో, అత్యధిక వసూళ్లతో ఆదరిస్తున్న హిందీ సినీ ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. ఈ సినిమా సక్సెస్‌కు ప్రధాన కారణం.. ఇండియన్ బాక్సాఫీస్‌ను రూల్ చేస్తున్న దర్శకుడు బండ్రెడ్డి సుకుమార్‌దే. ఆయన విజన్, ఆయన కష్టానికి ప్రతిఫలం ఈ చిత్రం. ఈ చిత్రం రూ.1000 కోట్లు కలెక్ట్ చేయడం, భవిష్యత్‌లో మరింత వసూళ్లు సాధించడం ఒక ఎత్తయితే, నెంబర్స్ అనేవి వాళ్ల ప్రేమకు నిదర్శనం. అయితే ఈ నెంబర్స్ టెంపరరీ. ఎందుకంటే భవిష్యత్‌లో మరో సూపర్‌హిట్ సినిమా ఈ నెంబర్స్‌ను క్రాస్ చేస్తుంది. కానీ ఆడియన్స్ ఇచ్చే లవ్ మాత్రం శాశ్వతం. వాళ్లు నా పై చూపిస్తున్న వైల్డ్ ప్రేమకు జీవితాంతం ఋణపడి ఉంటాను' అన్నారు.

## సినిమా మాది- టైటిల్ మీది

సహాయనటి సురేఖ వాణి కూతురు సుప్రీత హీరోయిన్‌గా ఓ సినిమా రాబోతోంది. ఈ సినిమాలో బిగ్ బాస్ ఫేమ్ అమర్దీప్ హీరోగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ క్రమంలోనే "సినిమా మాది– టైటిల్ మీది' అనే కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది చిత్రబృందం. ఈ సినిమాను 'ఎం3' మీడియా బ్యానర్ పై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మాతగా, మాల్యాద్రి రెడ్డి డైరెక్టర్‌గా రూపొందిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ప్రేక్షకులతోనే సినిమా టైటిల్ ఫిక్స్ చేయాలని నిర్ణయించారు మేకర్స్. అందుకే సినిమా టీం ఒక ప్రమోషనల్ వీడియో విడుదల చేస్తూ, తమ సినిమాకి సూట్ అయ్యే టైటిల్‌ను ఆడియన్స్ నిర్ణయించాలని కోరారు. ప్రేక్షకులు అనుకున్న టైటిల్‌ని 91 8985713959 నంబర్‌కి వాట్సాప్ ద్వారా పంపించాలని చెప్పారు. సెలెక్ట్ ఐన టైటిల్‌ని సినిమా టీం స్వయంగా ప్రేక్షకుల ఇంటి వద్దకి వచ్చి వారితోనే టైటిల్ రివీల్ చేస్తున్నట్లు వెల్లడించింది.



## మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు



జర్నలిస్టుపై దాడి చేసిన కేసులో సినీనటుడు మోహన్‌బాబుపై పహాడీషరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. జల్‌పల్లిలోని మోహన్‌బాబు ఇంటి వద్ద జరిగిన గొడవను కవర్ చేసేందుకు మంగళవారం వెళ్లిన జర్నలిస్టులపై మోహన్‌బాబు, అతడి అనుచరులు దాడికి దిగారు. ఈ సంఘటనలో ఓ రిపోర్టర్ తలకు గాయాలుకాగా, వీడియోజర్నలిస్టు కిందపడడంతో గాయపడ్డాడు. గాయపడిన వారు పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముందుగా మోహన్‌బాబు, అతడి బౌన్సర్లపై పోలీసులు ముందుగా 118(1) బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేశారు. తర్వాత పోలీసులు న్యాయ సలహా తీసుకుని 109బిఎన్ఎస్ సెక్షన్ కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు. కాగా గత రెండు రోజుల నుంచి గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స పొందిన మోహన్‌బాబు గురువారం డిశ్చార్జ్ అయ్యారు. మంగళవారం రాత్రి జల్పల్లిలోని తన నివాసం వద్ద జరిగిన ఘర్షణ అనంతరం మోహన్‌బాబు ఆస్పత్రిలో చేరారు. ఒళ్ళు నొప్పులు, ఆందోళన వంటి కారణాలతో ఆయన ఆసుపత్రిలో చేరారని, వైద్య పరీక్షల అనంతరం కంటి దిగువభాగంలో గాయమైనట్లు గుర్తించామని వైద్యులు తెలిపారు. బీపీ ఎక్కువగా ఉందని, గుండె కొట్టుకోవడంలో హెచ్చుతగ్గులు ఉన్నాయని వెల్లడించారు. తన నివాసం వద్ద జరిగిన ఘర్షణకు సంబంధించి విచారణకు హాజరు కావాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు నోటీసులు జారీ చేశారు. దీనిపై మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఈనెల 24 వరకు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే.

## హీరోయిన్ అసిన్ భర్త బ్యాగ్రౌండ్



దక్షిణాది చిత్రపరిశ్రమలో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది అసిన్. తెలుగు, తమిళం, హిందీ భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. ప్రస్తుతం ఫ్యామిలీతో లైఫ్ ఎంజాయ్ చేస్తుంది అసిన్. ఇంతకీ ఈ హీరోయిన్ భర్త బ్యాగ్రౌండ్ ఏంటో తెలుసా..? హీరోయిన్ అసిన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటించిన గజిని సినిమా ద్వారా సౌత్ ఇండస్ట్రీలో ఫుల్ క్రేజ్ సంపాదించుకుంది. తెలుగులో అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి, అన్నవరం, చక్రం వంటి చిత్రాలతో మరింత పాపులర్ అయ్యింది. ఇక తెలుగుతోపాటు, హిందీ, తమిళంలో వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్ గా దూసుకుపోయింది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే మైక్రోమ్యాక్స్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో అయిన బిజినెస్ మ్యాన్ రాహుల్ శర్మను ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరిద్దరి వివాహం 2016లో ఘనంగా జరిగింది. వీరికి ఒక పాప ఉంది. ప్రస్తుతం ఫ్యామిలీతో ఎంజాయ్ చేస్తుంది అసిన్. అలాగే నిత్యం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే అసిన్.. నిత్యం తన ఫ్యామిలీకి సంబంధించిన ఫోటోస్ నెట్టింట పోస్ట్ చేస్తుంటుంది. తాజాగా అసిన్ భర్త గురించి ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతుంది. అసిన్ భర్త రాహుల్ శర్మ మైక్రోమ్యాక్స్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో. భారతదేశ మొబైల్ ఫోన్ మార్కెట్‌లో ఫేమస్ పర్సన్. ఫోర్బ్స్, ఐబీూ, వివిధ ఆన్‌లైన్ మూలాల ప్రకారం, శర్మ 2000లో తన స్నేహితులైన రాజేష్ అగర్వాల్, వికాస్ జైన్, సుమీత్ అరోరాతో కలిసి మైక్రోమ్యాక్స్ ఇన్ఫర్మేటిక్స్‌ను స్థాపించినప్పుడు తన వ్యవస్థాపక ప్రయాణాన్ని ప్రారంభించాడు. వెంచర్‌ను ప్రారంభించేందుకు నివేదికల ప్రకారం శర్మ తన తండ్రి నుండి రూ.3 లక్షల రుణం తీసుకున్నాడు. ఐ సాఫ్ట్‌వేర్ కంపెనీగా మొదలైన మైక్రోమ్యాక్స్ 2008లో మొబైల్ వ్యాపారంలోకి ప్రవేశించింది. 2010 నాటికి సరసమైన ఫోన్‌ల తయారీలో భారతదేశపు అగ్రగామిగా మారింది. ముఖ్యంగా, హాలీవుడ్ నటుడు హ్యూ జాక్ ఈ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా మారడంతో ప్రపంచం మొత్తం ఈ సంస్థ పేరు మారుమోగింది.

## ఫ్యాన్స్‌కి బర్త్‌డే సర్‌ప్రైజ్

వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. ఇది వారి సక్సెస్ ఫుల్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మకంగా దీన్ని నిర్మిస్తున్నారు. నేడు (శుక్రవారం) వెంకటేష్ బర్త్ డే సందర్భంగా ఆయనకు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ మేకర్స్ మూవీ నుంచి స్పెషల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. వెంకటేష్ డైనమిక్, స్టైలిష్ అవతార్‌లో కనిపించిన ఈ బ్రాండ్ న్యూ పోస్టర్ అదిరిపోయిందంటూ ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని చిత్రయూనిట్ తెలిపింది.వెంకటేష్ బర్త్ డే సందర్భంగా 'సంక్రాంతికి వస్తున్నాం' సెకండ్ సింగిల్ ప్రోమోని అభిమానులకు కానుకగా చిత్ర బృందం ఇవ్వనుంది. ఈ చిత్రం ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇటీవలే రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ 'గోదారి గట్టు..' సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ ట్రైయాంగిల్ క్రైమ్ కథలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. జనవరి 14న సంక్రాంతి కానుకగా ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా విడుదల కానుంది. ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, వీటీ గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఏ.ఎస్.ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, కో రైటర్స్: ఎస్ కృష్ణ, జి. ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి.వెంకట్.

## ఇది తమిళ చిత్రం కాదు..



విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్లో వస్తోన్న 'విడుదల -2' చిత్రం డిసెంబరు 20న విడుదల కానుంది.. శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో నిర్మాత చిత్ర విశేషాలను తెలియజేశారు. 'పాలకుల అహంకారానికి అణచివేయబడిన సామాన్యుల నుంచి ఉద్భవించిన ఒక అసామాన్యుడి వీర విప్లవ గాథే ఈ చిత్రం. ఇది తమిళ చిత్రం కాదు. తెలుగు రాష్ట్రాల్లోని సమస్యలు, ఇక్కడ జరిగిన సంఘటనలు ఆధారంగా తీసిన చిత్రమిది. ఈ చిత్రంలో పెరుమాళ్ పాత్రకు సేతుపతి నూటికి నూరు శాతం సరిపోయారు. నక్సెలైట్ పాత్రలో ఆయన నటన, పాత్రలో ఆయన పండించిన ఎమోషన్ అద్భుతం. వెట్రీమారన్ దర్శకత్వ ప్రతిభ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ చిత్రానికి మ్యాస్ట్రో ఇళయరాజా ప్రళయం లాంటి సంగీతాన్ని అందించారు. ఈ చిత్రంలో పీటర్ హెయిన్స్ ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్‌పై చూడని పోరాటాలు సమాకూర్చాడు. మంజు వారియర్ సహజ నటన ఈ చిత్రానికి ప్లస్ అవుతుంది. విజయ్, మంజు వారియర్ మధ్య ఎమోషన్స్ సీన్స్ అద్భుతంగా ఉంటాయి. ఆ సన్నివేశాలు అందర్ని కంటతడిపెట్టిస్తాయి. డిసెంబర్ 20న తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానున్న ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధిస్తుంది' అన్నారు.

# కొత్త వ్యాజ్యాలు స్వీకరించొద్దు

# సర్వేలు, మధ్యంతర ఆదేశాలు వద్దు



న్యూఢిల్లీ : ప్రార్థనా స్థలాల యాజమాన్యం, హక్కులను సవాలు చేస్తూ దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించవద్దని సుప్రీంకోర్టు గురువారం దేశంలోని న్యాయస్థానాలన్నింటినీ ఆదేశించింది. 'తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకూ కొత్తగా వ్యాజ్యాలు నమోదు చేయవద్దు. ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దు. ఇప్పటికే పెండింగులో ఉన్న పిటిషన్లకు సంబంధించి మధ్యంతర ఉత్తర్వులు లేదా తుది ఆదేశాలు ఇవ్వకూడదు. సర్వేలు జరపాల్సిందిగా ఆదేశించకూడదు' అని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు వారణాసిలోని జ్ఞానవాపి వివాదం, మథురలోని కృష్ణ జన్మభూమి వివాదం సహా పలు ప్రార్థనా స్థలాలకు కూడా వర్తిస్తాయి. ప్రార్థనా స్థలాల చట్టాన్ని సవాలు చేస్తూ దేశంలోని కనీసం పది కోర్టుల్లో వ్యాజ్యాలు పెండింగులో ఉన్నాయని కోర్టు దృష్టికి వచ్చింది. 1991వ సంవత్సరపు ప్రార్థనా స్థలాల చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పలు రిట్ పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలో జస్టిస్ సంజరు కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన త్రిసభ్య బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 'ఈ వ్యవహారాన్ని పరిశీలించాల్సి ఉంది. చట్టంలోని సెక్షన్ 3, సెక్షన్ 4ను పరిశీలించాలని మేము అంటుంటే ఇతర కోర్టులు ఎలా జోక్యం చేసుకుంటాయి? ఈ కేసు మా ఎదుట పెండింగులో ఉండగా, దానిని మేము పరిశీలిస్తున్న సమయంలో ఏ ఇతర కోర్టు అయినా దానిని చేపట్టడం సమంజసం, న్యాయసమ్మతం అవుతుందా?' అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. చట్టం పరిధిని తాము పరిశీలిస్తున్నామని, ఈ దశలో సర్వే నిర్వహించడం సహా ఎలాంటి తుది ఆదేశాలు జారీ చేయరాదని ఆయన స్పష్టం చేశారు. తదుపరి విచారణ తేదీ వరకూ మధ్యంతర లేదా తుది ఆదేశాలు జారీ చేయవద్దని నిర్దేశించారు. కొన్ని సూత్రాలను నిర్దేశిస్తూ ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు అమలులో ఉన్నప్పుడు సివిల్ కోర్టులు సుప్రీంకోర్టుతో పోటీ పడకూడదని విచారణ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాధన్ వ్యాఖ్యానించారు. కాగా వివిధ కోర్టుల్లో పెండింగులో ఉన్న 18 కేసుల విచారణ సుప్రీంకోర్టు ఆదేశాలతో నిలిచిపోతుంది.

## పర్భనిలో కొనసాగుతున్న ఉద్రిక్తత

ముంబయి: మహారాష్ట్రలోని పర్భని వద్ద రాజ్యాంగం ప్రతిమను ధ్వంసం చేసిన నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతూనేవున్నాయి. గురువారం కూడా పలుచోట్ల నిరసన ప్రదర్శనలు జరిగాయి. రాజ్యాంగ ప్రతిమను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం చేపట్టిన బంధ్ సందర్భంగా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. శాంతియుత ప్రదర్శనలు నిర్వహిస్తున్న నిరసనకారులపై పోలీసులు లాఠీలతో విరుచుకుపడటంతో కొందరు వాహనాలను ధ్వంసం చేశారు. దీనిని సాకుగా చూపి బిజెపి ప్రభుత్వం 40 మంది పైగా అరెస్టు చేసింది. ఈ అరెస్టులను ఖండిస్తూ పలువురు అంబేద్కరిస్టులు మళ్లీ ఆందోళనలకు పిలుపునిచ్చారు. దీంతో పర్భనిలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమపై ప్రభుత్వం కావాలనే కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని వంచిత్ బహుజన్ ఆఘాడి (విబిఎ) అధ్యక్షులు ప్రకాశ్ అంబేద్కర్ విమర్శించారు. ఇప్పటికైనా రాజ్యాంగ ప్రతిమను ధ్వంసం చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని ప్రకాశ్ అంబేద్కర్ కోరారు.

# సంబంధాల బలోపేతంపై భారత్ దృష్టి



సరిహద్దు దేశాలతో సంబంధాల బలోపేతంపై భారత్ దృష్టి పెట్టిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. గురువారం తనను కలిసిన నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్‌తో ఈ విషయాన్ని వెల్లడించారు. 'సరిహద్దు దేశాలకే మొదటి ప్రాధాన్యత' అనే విధానాన్ని భారత్ అవలంభిస్తుందని చెప్పారు. నేపాల్ ఆర్మీ సామర్థ్యాన్ని పెంచడానికి శిక్షణ, విన్యాసాలు, రక్షణ పరికరాల సరఫరా వంటి సహాయాన్ని అందిస్తామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. రెండు దేశాల మధ్య ఉన్న ధృడమైన ద్వైపాక్షిక సంబంధాలపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ముందుగా గత 70 నుంచి వస్తున్న సంప్రదాయానికి అనుగుణంగా జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్‌ను భారత ఆర్మీ జనరల్‌గా రాజ్‌నాథ్ సింగ్ గౌరవించారు.

# ప్రాణాలు తోడేస్తున్న వాయు కాలుష్యం



న్యూఢిల్లీ : వాయు కాలుష్యం ప్రజానీకాన్ని ఊపిరాడకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏటా లక్షలాది మంది ప్రాణాలను హరిస్తోంది. మరెంతమందినో ఆస్పత్రుల పాలు చేస్తోంది. 2009-2019 మధ్యకాలంలో ఏటా పదిహేను లక్షల మందిని వాయు కాలుష్యం కాటేసిందని లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ జర్నల్ జరిపిన అధ్యయనం తెలిపింది. హర్యానాలోని అశోకా యూనివర్సిటీ, న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్ పరిశోధకులు ఈ అధ్యయనంలో భాగస్వాములయ్యారు. దేశంలోని మొత్తం 140 కోట్ల జనాభా అత్యంత ప్రమాదకరమైన పీఎం2.5 కాలుష్య స్థాయి కలిగిన ప్రాంతాలలోనే నివసిస్తున్నారని వారు స్పష్టం చేశారు. ఈ స్థాయిలో ఉన్న గాలిని పీలిస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. గుండె జబ్బులు, ఆస్థమా, తక్కువ బరువుతో జన్మించడం వంటి ఇబ్బందులు కలుగుతాయి. కంటిచూపు కూడా దెబ్బతినవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన కాలుష్య స్థాయి కంటే ఇది అధికం. దేశ జనాభాలో సుమారు 82 శాతం మంది వార్షిక సగటు పీఎం2.5 స్థాయిలు కలిగిన ప్రాంతాలలోనే నివసిస్తున్నారని, ఇది ఇండియన్ నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ (క్యూబిక్ మీటరుకు 40 మైక్రాన్లు) చేసిన సిఫార్సు కంటే ఎక్కువని పరిశోధక బృందం తెలిపింది. క్యూబిక్ మీటరుకు పది మైక్రాన్ల పీఎం2.5 కాలుష్యంలో వార్షిక పెరుగుదల ఉన్నట్లయితే ఏటా మృత్యువాత పడే వారి సంఖ్య 8.6 శాతం పెరగుతుందని కూడా పరిశోధకులు చెప్పారు. వాయు కాలుష్యం కారణంగా దీర్ఘకాల ఇబ్బందులు తప్పవని, దేశంలో సంభవిస్తున్న మరణాలు భయాందోళనలు కలిగిస్తున్నాయని పరిశోధక బృందం తెలిపింది. దేశంలోని అనేక ప్రాంతాలలో ప్రజలు పీఎం2.5 కాలుష్యానికి గురవుతున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో అత్యల్ప వార్షిక స్థాయి (2019లో క్యూబిక్ మీటరుకు 11.2 మైక్రాన్లు), అత్యధిక వార్షిక స్థాయి (2016లో ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోనూ, రాజధాని న్యూఢిల్లీలోనూ క్యూబిక్ మీటరుకు 119 మైక్రాన్లు) నమోదైందని పరిశోధకులు వివరించారు.

# జర్నలిస్టుల మరణాల పలు నివేదికలు




పారిస్: ప్రపంచవ్యాప్తంగా 54 మంది జర్నలిస్టులు తమ విధులను నిర్వహిస్తున్నప్పుడు లేదా వారి వృత్తి కారణంగా 2024లో చంపబడ్డారు. వారిలో మూడవ వంతు ఇజ్రాయిల్ సైన్యం చేత చంపబడ్డారని గురువారం రిపోర్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ (ఆరెస్ఎఫ్) ప్రచురించిన వార్షిక నివేదిక పేర్కొంది. పత్రికా స్వేచ్ఛ ఎన్.జీ.వో ప్రకారం ఈ సంవత్సరంలో 18 మంది జర్నలిస్టుల మరణాలకు ఇజ్రాయెల్ సాయుధ దళాలు కారణమయ్యాయని తెలిపింది. గాజాలో 16 మంది, లెబనాన్‌లో ఇద్దరు మృతి చెందినట్లు పేర్కొంది. పాలస్తీనా జర్నలిస్టులకు అత్యంత ప్రమాదకరమైన దేశంగా, గత ఐదేళ్లలో(డిసెంబర్ 1 వరకు) ఇతర దేశాల కంటే ఎక్కువ మరణాల సంఖ్య నమోదైందని ఆరెస్ఎఫ్ తన వార్షిక నివేదికలో పేర్కొంది. "జర్నలిస్టులపై ఇజ్రాయెల్ సైన్యం చేసిన యుద్ధ నేరాల"పై ఆ సంస్థ అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ (ఐసిసి)లో నాలుగు ఫిర్యాదులను దాఖలు చేసింది. అక్టోబరు 2023లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి గాజాలో మొత్తం 145 మందికి పైగా జర్నలిస్టులు మరణించారని, వారిలో 35 మంది విధుల నిర్వహణలో మరణించారని ఆర్ఎస్ఎఫ్ తెలిపింది. 2024లో ప్రపంచవ్యాప్తంగా 104 మంది జర్నలిస్టులు మరణించారని, వారిలో సగానికి పైగా గాజాలో ఉన్నారని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఐ.ఎఫ్.జె) మంగళవారం ప్రచురించిన ప్రత్యేక నివేదికలో పేర్కొంది. మృతుల లెక్కించడంలో ఉపయోగించే రెండు వేర్వేరు పద్ధతుల కారణంగా ఐ.ఎఫ్.జె, ఆరెస్ఎఫ్ మధ్య గణాంకాలు విభిన్నంగా ఉంటాయి. ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగా జర్నలిస్టులకు హాని చేస్తుందనే నివేదికను ఖండించింది. అయితే సైనిక వైమానిక దాడుల్లో కొందరు మరణించారని అంగీకరించింది. ఆరెస్ఎఫ్ గణాంకాల ప్రకారం, డిసెంబర్ 1 నాటికి ప్రపంచవ్యాప్తంగా 550 మంది జర్నలిస్టులు అరెస్టు చేశారు. గత ఏడాది 513 మందిని అరెస్టు చేశారు.

# సిరియాలోకి చొచ్చుకెళ్తున్న ఇజ్రాయిల్



డమాస్కస్ : అసద్ పతనం తర్వాత అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ ఇష్టానుసారంగా చెలరేగిపోతోంది. సిరియాకు చెందిన గొలాన్ హైట్స్ బఫర్ జోన్‌ను ఇప్పటికే ఆక్రమించుకున్న ఇజ్రాయిల్ సైన్యం ఇప్పుడు డమాస్కస్ దిశగా చొచ్చుకెళ్తోంది. ఇజ్రాయిలీ దళాలు వైమానిక, భూతల దాడులతో సిరియాలో పెద్దయెత్తున విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. గొలాన్ హైట్స్ బఫర్ జోన్‌ను ఆక్రమించుకున్న ఇజ్రాయిల్ చర్యను అరబ్ ప్రపంచం తీవ్రంగా ఖండించింది. 1973 సిరియా, ఇజ్రాయిల్ యుద్ధం (దీనినే అక్టోబర్ యుద్ధం అని కూడా పిలుస్తారు) తర్వాత కుదుర్చుకున్న ఒప్పందంలో ఉభయ దేశాల సరిహద్దుల్లోని గొలాన్‌హైట్స్ ప్రాం తాన్ని బఫర్‌జోన్‌గా ప్రకటించారు. అక్కడ సైనిక సంచారం లేకుండా చూసే బాధ్యతను యుఎన్ డిజెంగేజ్‌మెంట్ అబ్జర్వ్ ఫోర్స్ (యుఎన్‌డిఒఎఫ్) కు అప్పగించారు. యాభై ఏళ్ల క్రితం నాటి ఈ ఒప్పం దానికి ఇజ్రాయిల్ నిలువునా తూట్లు పొడుస్తూ, బఫర్‌జోన్‌ను ఆక్రమించుకుంది. సిరియాలోని ఇతర ప్రాంతాలను కూడా ఆక్రమించేందుకు అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ దాడులను ఉధృతం చేసింది. సిరియా భూభాగం లోకి ఇజ్రాయిల్ బలగాలు చొచ్చుకొస్తున్నాయని సిరియా ప్రతిపక్ష యుద్ధ పర్యవేక్షక సంస్థ తెలిపింది. సిరియా నావికాదళాన్ని మొత్తంగా నాశనం చేశామని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ప్రకటించారు. దక్షిణ సిరియాలో నిస్సైనికీకరణ మండలాన్ని ఏర్పాటు చేస్తామని రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ పేర్కొన్నారు. సిరియాలో తీవ్రవాదం వేళ్లూనుకోకుండా నివారించేందుకే ఈ చర్యలని చెప్పారు. అసద్ పంథాను ఎవరు అనుసరించినా వారికి అసద్‌కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. గత 48గంటల్లో 350కి పైగా వైమానిక దాడులకు ఇజ్రాయిల్ పాల్పడింది. సిరియాలోని వ్యూహాత్మక ఆయుధ నిల్వల కేంద్రాలను చాలావరకు ధ్వంసం చేసేశామని తెలిపింది. తీవ్రవాదుల చేతుల్లోకి ఆ ఆయుధాలు వెళ్ళకూడదనే ఉద్దేశంతోనే ఈ దాడులు జరిపామంటూ సమర్థించుకుంది. సిరియా నావికాదళానికి చెందిన రెండు నౌకాశ్రయాలపై ఒకేసారి క్షిపణి నౌకలతో దాడి చేశామని మిలటరీ తెలిపింది. సిరియాలో అసద్‌ను పదవీచ్యుతుణ్ణి చేసిన తర్వాత ఏర్పాటు చేసే 'సాల్వేషన్ గవర్నమెంట్'కు మహ్మద్ అల్ బషీర్ సారథ్యం వహిస్తారని హెచ్‌టిఎస్ నేత అబూ మహ్మద్ జొలాని ప్రకటించారు.

# ఇమ్రాన్ దంపతులపై కొత్త తోషఖానా కేసు



ఇస్లామాబాద్: కొత్త తోషాఖానా కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీపై కోర్టు అభియోగాలను మోపింది. ఇమ్రాన్ ఖాన్ పై కత్తిగట్టిన పాక్ ప్రభుత్వం ఆయనను శాశ్వతంగా జైలులో ఉంచేందుకు ఒక కేసు తరువాత మరో కేసు బనాయిస్తున్నది. ఇమ్రాన్ దంపతులపై దాఖలైన తోషఖానా కేసుల పరంపరలో ఇది మూడవది. మొత్తంగా బనాయించిన కేసుల్లో ఏడవది. గత సంవత్సరం మే9న నిరసనల సందర్భంగా ఆర్మీ జనరల్ హెడ్ క్వార్టర్స్‌పై దాడికి సంబంధించి పిటిఐ వ్యవస్థాపకుడు, ఇతర పార్టీ నాయకులపై అభియోగాలు మోపిన వారం రోజులకే ఈ కొత్త తోషఖానా కేసును తెరపైకి తెచ్చారు. గత ఏడాది ఆగస్టు5న ఇమ్రాన్‌ను అరెస్టు చేసినప్పటి నుండి ఆయనను జైలు నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు రానీయరాదన్న దాంతో వరుస కేసులు పెట్టారు. ఆర్మీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో ఇస్లామాబాద్ హైకోర్టు బెయిలు మంజూరు చేసినప్పటికీ ఇతర కేసుల్లో శిక్ష పడి అడియాలా జైలులోనే ఆయన ఉండాల్సి వచ్చింది. ఖరీదైన ఆభరణాలను అతి తక్కువ రేటుకు కొనుగోలు చేయడం ద్వారా అవినీతికి పాల్పడ్డారని ఇమ్రాన్‌పై మోపిన తాజా అభియోగం. ఈ కేసులో విచారణను ఇమ్రాన్ ఉంటున్న అడియాల జైలులోనే ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారూఖ్ అర్జుమండ్ గురువారం నిర్వహించారు. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు ప్రస్తుతం బెయిలుపై ఉన్న ఇమ్రాన్ భార్య బుష్రా బీబీ తన న్యాయవాదితో కలసి హాజరయ్యారు. ప్రభుత్వం మోపిన తాజా అభియోగాలను ఇమ్రాన్, బుష్రా ఇరువురూ తోసిపుచ్చారు. దీనిపై వాంగ్మూలాలను నమోదు చేసేందుకు ఈ నెల 18న కోర్టుకు రావాల్సిందిగా సాక్షులకు కోర్టు సమన్లు జారీ చేసింది. ఇంతకుముందు 2023 మే10న మొదటి తోషఖానా కేసు ఆయనపై నమోదయింది. రెండవ తోషఖానా కేసు జనవరిలో నమోదయింది. ఫిబ్రవరిలో 19 కోట్ల పౌండ్ల అవినీతికి సంబంధించి మరో కేసు నమోదయింది. ఇటీవల సైనిక హెడ్ క్వార్టర్‌పై దాడి కేసు బనాయించారు. ఇమ్రాన్‌పై ఇంతకుముందు నమోదయిన రెండు తోషఖానా కేసులూ సస్పెండయ్యాయి.

# జిల్లాలో గ్రూప్-2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 13 :** మంచిర్యాల జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరుగనున్న గ్రూప్-2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో డి.సి.పి. భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, అదనపు డి.సి.పి. రాజు ఆటో కలిసి ముఖ్య పర్యవేక్షకులు,పరిశీలకులు,రూట్ అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,14 వేల 951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు నోడల్ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, పోలీస్ నోడల్ అధికారిగా బెల్లంపల్లి ఎ.ఆర్.ఎ.సి.పి. సుందర్, రీజియన్ కో-ఆర్డినేటర్గా బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్ రెడ్డిలను నియమించడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు,శాఖ అధికారులు, ఐడెంటిటీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్,రూట్, జాయింట్ రూట్ అధికారులు,ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని,త్రాగునీరు,మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం 1.30 గంటల నుండి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటలకు,మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు,పాస్ పోర్టు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు), నలుపు,నీలం బాల్ పెన్నులు తెచ్చుకోవాలని తెలిపారు.హాల్ టిక్కెట్పై గత 3 నెలల లోపు దిగిన ఫొటో అతికించాలని, హాల్ టిక్కెట్ ఎ4 కాగితంపై ప్రింట్ తీసుకోవాలని, హాల్ టిక్కెట్ సరిగా లేనట్లయితే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకొని గెజిటెడ్ అధికారి ద్వారా అటెస్ట్ చేయించుకొని వెబ్సైట్లో ఉన్న నమూనాలో సంతకం చేసి ఇన్విజిలేటర్కు ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు.అభ్యర్థులు ఒక రోజు ముందుగానే వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలను నిర్ధారించుకోవాలని, పరీక్షా సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు,పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్, ఎనలాగ్/డిజిటల్ గడియారాలు, బ్లూటూత్లు లోపలికి అనుమతించబడవని తెలిపారు.హాల్టికెట్, వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్ష ఓ.ఎం.ఆర్.విధానం ద్వారా జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలని తెలిపారు.ఈ నెల 15న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ -1,మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2,16వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-3, మధ్యాహ్నం 3 గంటల వరకు సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ -4 పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం గదిలోనే ఉండాలని,పరీక్ష రాసిన అనంతరం ఓ.ఎం.ఆర్.షీట్లను ఆయా,ఇన్విజిలేటర్లకు అందించి పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చని తెలిపారు.అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని,ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.

డి సి పి మాట్లాడుతూ... పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ పరీక్షా కేంద్రం సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు.స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రశ్నాపత్రాలు తరలించే సమయంలో ప్రతి వాహనానికి ఇద్దరు ఆర్మేడ్ పోలీస్ అధికారులను కేటాయించడం జరుగుతుందని,ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక ఎస్ ఐ,ఒక మహిళా పోలీస్ అధికారిని నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచలేశ్వరుని సన్నిధిలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మువ్వావిజయబాబు తుళ్లూరిబ్రహ్మయ్య మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 13(ప్రజాబలం)** ప్రతి సంవత్సరం ఇదే భరణి కృతికా నక్షత్రం రోజు న అరుణాచలంలో మహా దీపోత్సవం (మహాజ్యోతి సందర్శన )కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ రాష్ట్ర నీటిపారుదల సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్య, చంద్రశేఖర్ అరుణగిరి ప్రదక్షిణం చేసి, మహాజ్యోతి ని సందర్శించి అరుణాచలేశ్వరుని దర్శించుకున్నారు ఈ సందర్భంగా వేలాదిమంది భక్తలకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహా దీపోత్సవము రోజున అన్నదానం నిర్వహించడం, మహా జ్యోతి దర్శనం , స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషం గా ఉందని, అదృష్టం గా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు . ఈ రోజు తెలంగాణ నుండి మరియు ఇతర రాష్ట్రాలనుండి ఈ దివ్య జోతి సందర్శనం కొరకు లక్షలాది భక్తులు తరలిరావడం గొప్ప విశేషం . ఈ రోజు న పవిత్రమైన అరుణాచలంలో గిరి పై మహా జోతి ప్రారంభమైనాక, అరుణాచలం లో దీపాలు వెలిగిస్తారు. పవిత్రమైన ఈ రోజు న గిరి ప్రదక్షిణ చేస్తే 1000సార్లు ప్రదక్షిణ చేసినట్లుగా ఫలితం ఉంటుందని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమం లో కటకం శ్రీనివాసరావు,చంద్రశేఖర్, మహేష్ స్వామి, వేణు, బ్రహ్మారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

## 12 మంది మావోయిస్టుల కాల్చివేత

చర్ల : ఛత్తీస్గఢ్ అబుజ్మడ్ అడవులు మరోసారి రక్తసిక్తమయ్యాయి. అటు దంతేవాడ జిల్లా ఇటు బీజాపూర్ జిల్లా సరిహద్దులోని అబుజ్మడ్ దండకారణ్యం రేఖ వాయ గ్రామ సమీపంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు దంతేవాడ ఎస్పీ గౌరవరై తెలిపారు. ఈ నెల 15న కేంద్రహొం శాఖమంత్రి అమిత్షా బస్తర్ పర్యటనకు ముందే ఈ కాల్పులు జరగటం చర్చనీయాంశంగా మారింది. ఎస్పి గురువారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున నారాయణపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులోని దక్షిణ అంబూజ్మడ్ అడవుల్లో ఇంద్రావతి ఏరియా కమిటీకి చెందిన 40 నుంచి 50 మంది పెద్ద క్యాడర్ మావోయిస్టుల ఉనికి ఉన్నట్టు సమాచారం అందింది. దీంతో దంతెవాడ, నారాయణ పూర్, కొండగావ్, బస్తర్ జిల్లాలకు చెందిన సైనికులు, డీఆర్జీ, ఎస్టీఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలు అడవిని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరంగా ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 12మంది మావోయిస్టులు మృతి చెందినట్టు ఎస్పీ ధ్రువీకరించారు. కాంగ్రెస్ హయాంలో మరణించిన మావోయిస్టుల సంఖ్య కంటే, బిజెపి ప్రభుత్వ హయాంలో కేవలం ఒక ఏడాదిలోనే 220 మంది మావోయిస్టులు హతమయ్యారు

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 : జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల 22, 24 వార్డులలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం నీడ కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాసంఘం ఆర్పీలను అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలింపు






**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ప్రతినిధి డిసెంబర్ 13** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల మహిళా సంఘం మున్సిపల్ ఆర్పి లను శుక్రవారం ఉదయం 6 గంటలకు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన జమ్మికుంట పోలీసులు, వివరాల్లోకి వెళితే శుక్రవారం రోజున ఆర్పీల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మానుకోట సునీత, ఆదేశాల మేరకు శుక్రవారం రోజున హైదరాబాదులోని అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు, మహిళా సంఘాల ఆర్ పి లు సభ్యులు 30 మందితో కలిసి ముట్టడికి బయలుదేరు సమయంలో జమ్మికుంట పోలీసులు వీరిని అడ్డుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు, అనంతరం పోలీసులు సొంత పూచికత్తుపై మధ్యాహ్నం 12 గంటలకు వదిలిపెట్టారు ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆర్పీలు ఎండి ఆబేధా భాను, మాట్లాడుతూ గత కొద్ది కాలంగా చాలీచాలని 6000 రూపాయల జీతంతో ఉదయం 8 గంటలకు మొదలుకొని రాత్రి 8 గంటల వరకు కష్టపడుతున్నామని మా కష్టాన్ని ఎవరు గుర్తించడం లేదని గత ఏడు నెలలుగా మాకు జీతాలు రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇట్టి విషయాన్ని గ్రహించి మాకు 20,000 జీతంతో పాటు ఉద్యోగ భద్రతపై ఇన్సూరెన్స్, డ్రెస్ కోడ్ ఐడి కార్డులు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు, లేని క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ఆర్పీలమంతా ఏకమై నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ఆర్పీలు టీ.దేవేంద్ర,పి రజిత,కే రజిత, అభేదాభాను,కే విజయలక్ష్మి,కే లత,ఎండి అసియా అంజుమ్,కే శారద,పి ఉమాదేవిలతో 30 మంది మహిళా ఆర్టీలు పాల్గొన్నారు...

# మహిళల అభివృద్దే సమాజ అభివృద్ధి సీతక్క





**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు శుక్రవారం నిర్మల్ కలెక్టరేట్ ప్రాంగణంలో అంబులెన్సులు, ఇందిరా మహిళా శక్తి, విజయ డైరీ క్యాంటీన్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్,ఎమ్మెల్సీ దండే విటల్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం సమావేశం మందిరంలో అధికారులతో జిల్లా అభివృద్ధిపై మంత్రి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అమలు చేస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం జిల్లాలో 1లక్ష 93 వేల దరఖాస్తులు వచ్చాయని, సమర్థవంతంగా సర్వే పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.57 సంక్షేమ వసతి గృహాలలో బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని 30వేల విద్యార్థులకు పౌష్టికారం, వైద్య చికిత్సలతో పాటు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళలు అభివృద్ధి చెందినపుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పావలా వడ్డీకే కోటి మంది మహిళలకు రుణాలను అందిస్తామని అన్నారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేలా 17 రకాల వ్యాపారాలను గుర్తించామని అన్నారు. అభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలని కోరారు. బ్యాంకు రుణాలు తీసుకోవడం, తిరిగి చెల్లించడంలో జాతీయ స్థాయిలో అవార్డులు తీసుకున్నటువంటి జిల్లా మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళల కోసం ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. యువతకు ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. అభివృద్ధికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. అనంతరం ఇందిరా క్రాంతి పథకం మహిళా సంఘాలకు 400 కోట్ల బ్యాంకి లింకేజీ చెక్కును,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అమ్మ రక్షిత కార్యక్రమ పోస్టర్లను మంత్రి అధికారులతో కలిసి ఆవిష్కరించారుఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, అధికారులు మహిళాలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టి కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య

**బాలకార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరీ నిర్మూలన,కార్మికుల పిల్లలకు తప్పనిసరిగా విద్య పోలీస్ ప్రధాన ధ్యేయం పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఐజీ ఎం.శ్రీనివాస్**








ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 : ఇటుక బట్టిల్లో పని చేసే వలస కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య అందించడమే లక్ష్యంగా వర్క్ సైట్ స్కూల్ పేరుతో పాఠశాలలు ప్రారంభించినట్లు రామగుండము పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఐజీ ఎం.శ్రీనివాస్, పేర్కొన్నారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామగుండము పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఐజీ ఎం.శ్రీనివాస్, ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరీ నిర్మూలన,కార్మికుల పిల్లలకు తప్పనిసరిగా విద్య పోలీస్ ప్రధాన ధ్యేయంగా ఇటుక బట్టీలలో పలక బలపం పట్టవల్సిన చీట్టి చేతులు ఇటుక బట్టీలలో తల్లితండ్రులతో కలిసి ఇటుకలను చేస్తూ, మోస్తున్న కార్మికుల పిల్లల పరిస్థితి తెలిసి ఇటుక బట్టి యజమానులతో మాట్లాడి కార్మికుల బాగోవులు చూడడంతో పాటు వారి పిల్లలను కార్మికులుగా మార్చవద్దని ఖచ్చితంగా వారికి విద్యాభ్యాసం కల్పించాల్సిందేనని ముఖ్య ఉద్దేశ్యం తో ఏర్పాటు చేసిన వర్క్ సైట్ స్కూల్ క్లాస్ రూములను పోలీస్ కమీషనర్ పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు.

అనంతరం సిపి మాట్లాడుతూ... వలస కార్మికులు బతుకు దెరువు కోసం స్వరాష్ట్రం వదిలి వేలాది కిలోమీటర్ల దూరం వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్నారు.వారి పిల్లలు సైతం వారి చెంతనే ఉంటూ భవిష్యత్తు కార్మికులుగా మారుతున్నారు. వలస కార్మికులు పొట్ట కోటి కోసం స్వరాష్ట్రం వదిలి ఇటుక బట్టీ లలో పని చేసేందుకు వచ్చారని, కార్మికులతో పాటు వారి పిల్లలు విద్యాభ్యాసం మాని బట్టిల్లో పని చేయడం సరికాదన్నారు. వారికి బంగారు భవిష్యత్తు ఉండాలని యజమానులతో మాట్లాడి కార్పొరేట్ స్థాయి విద్య అందించాలని పాఠశాలలు ప్రారంభించామన్నారు.పిల్లల భవిష్యత్తు కోసం పోలీస్ శాఖ నుండి తమ వంతు సహకారం అందిస్తామని చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాలని సదుద్దేశంతో ప్రైవేటు పాఠశాలల మాదిరిగా ఏర్పాటు చేసినట్లు సిపి తెలిపారు. ఇక్కడ 70 మంది పిల్లలు ఉన్నారు వాళ్లకి ఫస్ట్ క్లాస్ నుండి ఫిఫ్త్ క్లాస్ వరకు ఒరిస్సా భాషలో నేర్పించడానికి ఒరిస్సా నుంచి టీచర్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని ఇటుక బట్టిలలో త్వరలో వర్క్ సైట్ స్కూల్ ఏర్పాటు చేసేలా చూస్తాం అని సిపి గారు తెలిపారు. విద్యార్థులకు స్వయంగా పుస్తకాలు ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. పిల్లలందరూ మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు చేయాలని పెద్దయ్యాక ఏమవుతారు అని పిల్లలు అడగగా పోలీస్ అని చెప్పారు వాళ్ళ యొక్క ఆకాంక్షలు నెరవేరాలని పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు చేయాలని కోరుకుంటున్నాను అని సీపీ అన్నారు.

# ఎవరైతే చట్టాన్ని గౌరవిస్తారో,పాటిస్తారో వారికి మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్ లు

## రామగుండం పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఐజీ ఎం శ్రీనివాస్







ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 : ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘిస్తారో,పాటించారో,బాధ్యతరహిత్యంగా ప్రవర్తిస్తారో వారిపై చట్టపరమైన పోలీసింగ్ ఉంటుంది.మీరు(రౌడీ షీటర్స్),మీ పిల్లల భవిష్యత్తు మంచిగా ఉండటానికి నేరా ప్రవృత్తి వీడి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారండి.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. పెద్దపల్లి జిల్లాలోని రౌడీ షీటర్స్ కు రామగుండం సీపీ కౌన్సెలింగ్ పెద్దపల్లి లోని స్వరూప గార్డెన్స్ లో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లాలో రౌడీ షీటర్స్ లలో మార్పులో భాగంగా మానవీయ కోణంతో మంచి జీవితంతో నినాదం తో రౌడీ షీటర్స్ లో మార్పు కోసం కౌన్సిలింగ్ నిర్వహించి ఒక అవకాశం ఇస్తున్నామని రామగుండం పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఐజీ ఎం.శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఈ రోజు నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారు ఎలాంటి కేసులోనైనా,గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్బలంతో, ప్రలోబలతోనైనా నేరాలలో పాలుపంచుకోకూడదు ఈరోజు కౌన్సిలింగ్ హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టంలో ఉన్న ఆక్ట్ ల ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు.నేర జీవితం వీడి ప్రస్తుత సమాజంతో మంచి జీవితం గడుపుతూ హుందాగా జీవించాలి అని,నేరస్తులు తొందర పాటులో నేరాలు చేసిన, ఎలాంటి తప్పు చేయని వారి కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతుందని తెలిపారు.రౌడీ షీటర్స్ తన పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని మార్పు తెచ్చుకోవాలని,రౌడీ షీటర్ అనే ఓ పదం తమ బిడ్డల భవిష్యత్ కూడా నాశనం చేస్తుందని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన లక్ష్యంగా స్పష్టమైన ఆదేశాలు జారి చేయడం జరిగింది. దానికి అనుగుణంగా గంజాయి నిర్మూలనపై పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా గంజాయి అమ్మిన, కొని సరఫరా చేసిన, అక్రమ రవాణా చేసిన,తాగిన,నిల్వ ఉంచిన,ప్రలోభాలకు గురై భూ కబ్జాలు, ప్రజలను భయపెట్టడం,ఆస్తుల ధ్వంసం చేయడం, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని పిడి యాక్ట్ అమలు హెచ్చరించారు.ప్రతి ఒక్కరి కదలికలు, చర్యలు మాకు తెలిసిపోతాయాన్నారు.భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తంతో ఉండాలని,నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని,ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు.గత పది సంవత్సరాల నుండి రౌడి షీట్ ఓపెన్ తరువాత నుండి ఎప్పటి వరకు మీ యొక్క ప్రవర్తన కదలికలు తెలుసుకొని రికార్డ్స్ పరిశిలించి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని సీపీ అన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్ పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని,పెద్దపల్లి సబ్ డివిజన్ సీఐ లు, ఎస్ఐలు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ లపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**మోహన్ బాబు పై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఏడిజెఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ తిగల శ్రీనివాస్ రావు**



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 13 : హైదరాబాద్ లోని జిల్ పల్లిలో విధినిర్వహణ లో భాగంగా వార్త సేకరణకు వెళ్లిన జర్నలిస్ట్ లపై దుర్భాశలాడుతూ,విశాక్షణ రహితంగా భౌతిక దాడి చేసి టివి9 ప్రతినిధి సీనియర్ జర్నలిస్ట్ రంజిత్ పై జైగోమాటిక్ బోన్ ఫ్రాక్చర్ అయ్యే విదంగా లోగో తో దాడి చేసిన మంచు మోహన్ బాబుపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఆల్ డెమోక్రాటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు ప్రభుత్వాన్ని చేరవేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్ట్ లపై దాడులు అధికమౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్ట్ లపైన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం జర్నలిస్ట్ లపై దాడులు జరుగకుండా కఠిన చట్టాలను అమలు చేయాలని కోరారు.

సమాజానికి నిజాయితీతో సమాచారాన్ని అందించేందుకు కృషి చేసే జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించవలసిన అవసరం ఉందని అల్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ రావు అన్నారు.ఇటీవలి కాలంలో ప్రముఖ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై దాడి చేయడం అత్యంత దౌర్జన్యమైన చర్యగా మేము భావిస్తున్నాం అని అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాల్గవ స్థంభంగా ఉంది.జర్నలిస్టులు తమ విధులను నిర్వహించే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను, ముప్పులను తట్టుకుని,ప్రజలకు వాస్తవాలను వెల్లడించడానికి ప్రయత్నిస్తారు. ఇటువంటి సందర్భంలో వారిపై దాడులు జరగడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు అని అన్నారు. మోహన్ బాబు వంటి ప్రముఖులు తమ స్థాయిని ఉపయోగించి సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలి గాని, ఇలాంటి దాడుల ద్వారా ద్వేషాన్ని ప్రేరేపించటం సరికాదన్నారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి మోహన్ బాబు తో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని కోరారు.ఏ జర్నలిస్ట్ కి కష్టం వచ్చినా ఏ డి జె ఎఫ్ అండగా నిలుస్తుందన్నారు ఇలాంటి దాడుల పునరావృతాన్ని నివారించేందుకు, జర్నలిస్టుల రక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని తీగల శ్రీనివాస్ రావు కోరారు.

# వినియోగదారుల సౌకర్యార్థం ఇసుక తరలింపుకు ప్రత్యేక చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 13 : మంచిర్యాల జిల్లాలోని గృహ అవసరాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో అవసరమైన ఇసుక తరలింపుకు వినియోగదారులతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ తో కలిసి రెవెన్యూ, పంచాయతీ,రోడ్లు భవనాలు,భూగర్భ జల,సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం జిల్లా అభివృద్ధి, ప్రజల సౌకర్యం కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ల నుండి మరింత ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హాజీపూర్ మండలం వేంపల్లి,జైపూర్ మండలం వేలాల ఇసుక రిచ్ లకు పర్యావరణ అనుమతి తీసుకోవాలని,గ్రౌండ్ లెవెల్,ఫిజికల్ వెరిఫికేషన్, రీచ్ నిర్వహణకు ఇసుక నిల్వల భౌతిక అంచనా నివేదికల రూపకల్పన పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక అవసరాన్ని అంచనా నివేదిక రూపొందించాలని, ఇసుక రీచ్ లలో సిరిటేషన్ చేయాలని తెలిపారు.నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేయడంలో ఇసుక సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, భవన నిర్మాణానికి దాదాపు 25 వేల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం ఉంటుందని, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, రోడ్డు భవనాల శాఖ, భూగర్భ జల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భానుచందర్ పుట్టిన రోజు వేడుకలు



గండీపేట మండలం ప్రజా బలం ప్రతినిధి 13 డిసెంబర్ 2024 మణికొండ భారత రాష్ట్ర సమితి యువ నాయకుడు భానుచందర్ పుట్టిన రోజు వేడుకలు పైప్ లైన్ రోడ్డుల గల ప్రేరణ హాస్పిటల్ ప్రక్కన గల కారం దోశ కాఫీ సెంటర్ లో ఘనంగా సత్కరించి జరుపుకోవడం జరిగినది ఈ సందర్భముగా కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్, రూపా రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, నర్సింగ్ రావు, అందె లక్ష్మణ్ రావు, ఉపేందర్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, సంఘం శ్రీకాంత్, బుద్ధోలు బాబు, నాయుడు, షేక్ ఆరిఫ్, బొడ్డు శ్రీదర్, ఆరిఫ్ ఖాన్, యాలల కిరణ్, ప్రవీణ్, సుమ, మంజూ, శ్రీనివాస్ చారి, కృపాకర్ మంజు, ప్రసాద్ తది తరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవన ఏర్పాటుకు స్థల పరిశీలన

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల పట్టణ రిపోర్టర్ డిసెంబర్ 13 : ప్రభుత్వ ప్రకారం జిల్లా కేంద్రంలో మహిళ సమాఖ్య భవనం ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలోగల పాత మంచిర్యాల ప్రాంతంలో మహిళ సమాఖ్య భవన ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





**నకిరేకల్ నియోజకవర్గం ప్రజా బలం ప్రతినిధి:**-తేది 13-12-2024 శుక్రవారం నాడు కట్టంగూర్ మండలం ఎరసానిగూడెం గ్రామంలో MTRDS ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించి, అనంతరం బ్యాటింగ్ చేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల



**నకిరేకల్ ప్రజా బలం ప్రతినిధి:**-నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 08వ వార్డులో పులివర్తి నారాయణ గారు నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ నారాయణ స్వామి డెయిరీ ఫాం" ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

# కన్వేయన్స్ డ్రైవర్ ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

## -సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 13**:మంచిర్యాల జిల్లా మందమర్రి డివిజన్ పరిధిలోని ఏరియా వర్క్ షాప్ లో డివైస్ సి వెహికల్ పై కన్వియన్స్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నా సంతోష్ అనే కాంటాక్ట్ కన్వేయన్స్ డ్రైవర్ ని అకారణంగా, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా టెండర్ మారిందనే నేపంతో విధుల నుండి తీసివేయడం.తగదని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ తీవ్రంగా అరోపించారు. గత ఆరు సంవత్సరాలుగా ఎంతో నమ్మకంతో, నిబద్ధతతో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్ని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎలా తొలగిస్తారని అధికారులను ప్రశ్నించారు. అధికారి వెహికల్ టెండర్ గడువు గత నెల 30తో ముగిసిందనీ కొత్త టెండర్ డిసెంబరు ఒకటి నుండి ప్రారంభం కాగా, నేనే ఈ వెహికిల్ ఓనర్ ని కాబట్టి నేనే నడుపుకుంటానంటూ ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్న సంతోష్ అనే డ్రైవర్ని నిర్ధాక్షణంగా విధులనుండి తొలగించడం జరిగింది. అధికారులు స్పందించి తొలగించిన కన్వియన్స్ డ్రైవర్ ని తిరిగి వీధుల్లోకి తీసుకోవాలని, లేని పక్షంలో మందమర్రి డివిజన్ వ్యాప్తంగా కార్మికునికి మద్దతుగా నిరసన, ఆందోళన పోరాటాలు సైతం చేస్తామని హెచ్చరించారు.

# మెదక్ చర్చిమహాదేవాల యం అభివృద్ధికి రూ 29 కోట్ల 18 లక్షల 50 వేలు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజొద్దిన్ మోల్ సాబ్



మెదక్ పట్టణంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చి 25 డిసెంబర్ 2024 నాటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకొంటుందని ఈ మహాదేవాలయ%శీ%ను అభివృద్ధి పరుచుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 29 కోట్ల 18లక్షల 50 వేల రూ.మంజూరు చేసింది,మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర పర్యాటక మంత్రి వర్యులు జూపల్లి కృష్ణ రావు కు,నిధులు మంజూరికి కృషి చేసిన మన మెదక్ యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కు,నిధులు రావడానికి సహకరించిన జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ కు,జిల్లా మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ కు మెదక్ ప్రజల తరపున ధన్యవాదములు తెలుపుతు న్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజొద్దీన్ మోల్ సాబ్ అన్నారు.అలాగే మెదక్ నియోజకవర్గంలోని కో%శీ%టూర్ చెరువు,కో%శీ%టూరు గ్రామంలో గల జామ మస్జీద్ కు ఏడుపాయల దేవస్థానంకు పోచారం వన్యప్రాణుల అభయారణ్యం అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపారు.త్వరలోనే వీటన్నింటినీ అభివృద్ధి పథంలో ముందంజ వేస్తున్నామని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.గత పది సంవత్స రాలనుండి మెదక్ అభివృద్ధి ని తెరాస ప్రభుత్వం పట్టించు కోలేదు,కానీ రాబోయే నాలుగు సంవత్సరాలు ఎమ్మెల్యే రోహిత్ రావు ఆధ్వర్యంలో మెదక్ ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల రవి,మంగ మోహన్ గౌడ్, అశోక్ రెడ్డి,కిషన్ గౌడ్,సలీం, ముజీబ్,జహంగీర్,సూఫీ, నాగిరెడ్డి,సంజీవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలి

## -సేఫ్టీ కమిటీ కన్వీనర్ ఆర్. నారాయణ రావు



**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ డిసెంబర్ 13** :ఈరోజు 55 వ రక్షణ పక్షోత్సవాల లో భాగం గా సేఫ్టీ కమిటీ కన్వీనర్ ఆర్.నారాయణ రావు, జీఎం, (అర్ అండ్ డి ), మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.రవీందర్, మందమర్రి లోని కే.కే ఓ.సి గనిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని రక్షణ కమిటీ కన్వీనర్ ఆర్.నారాయణ రావు అన్నారు.

అనంతరం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ మాట్లాడుతు రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని,రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు.



అనంతరం కమ్యూనికేషన్ సెల్ మందమర్రి ఏరియ వారిచే రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తూ ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శించిన లఘు నాటిక అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, రఘు కుమార్ జి.ఎం సేఫ్టీ బెల్లంపల్లి రీజియన్, ఏ. ఎల్.ఎస్.వి సునీల్ వర్మ (డీ.జీ.ఎం ఆర్ అండ్ డి), వి.రామకృష్ణ,(డి.జి.ఎం ఈఅండ్ఎం సెంట్రల్ స్టోర్స్ కార్పొరేట్), జి.లక్ష్మి రాజు(ఎస్.ఎస్.ఓ జి.ఎం ఆర్ జి 1), ఏ. భాస్కరరావు (అడిషనల్ మేనేజర్ ఎన్విరాన్మెంట్ కార్పొరేట్), డాక్టర్ పి.లోకనాథ్ రెడ్డి (డి.వై మెడికల్ సూపర్ంటెండెంట్ ఆర్కే8 డిస్పెన్సరీ శ్రీరాంపూర్), శ్రీరామ్ ( సీనియర్ ఎమ్మెస్ అర్.అర్.టి, మందమర్రి ఏరియా ), టి. కిషన్ రెడ్డి (ఎలక్ట్రికల్ ఫోర్ మెన్), శ్రావణ్ కుమార్ ( మెకానికల్ ఫోర్ మెన్ ), కే.కే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, గని మేనేజర్ రామరాజు, సంక్షేమాధికారి సందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పిండి గిర్నిల ధరలను పెంచుతున్నాం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 13**:మందమర్రి మండల వ్యాప్తంగా వ్యాప్తంగా పిండిని పట్టే రేట్లు పెంచుతున్నామని పిండి గిర్నిల ఓనర్లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజుకు నిత్యవసర వస్తువులు రేట్లు పెరుగుతూ ఉండడంతో ఇబ్బందులు పడుతూ జీవిస్తున్నామని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రేట్లు పెంచలేదని, రేట్ల పెంపు విషయంలో మళ్లీ ఐదేళ్ల వరకు రేట్లు పెంచబోమని వారన్నారు. మండల, పట్టణ ప్రజలు మంచి మనసుతో మమ్ములను ఆదరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సెల్వాద్రి శేషగిరిరావు, భోగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన పురుషోత్తం నాయక్



**ప్రజాబలం బెల్లంపల్లి నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 13 :** మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిగా జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ శుక్రవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సుమర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com